# అవ్యక్త సంవత్సరం జరుపుకోవటం అంటే సుపుత్రులుగా అయ్యే రుజువు ఇవ్వటం .... 9-1-93

బ్రహ్మాబాబా సమానంగా అవ్యక్త ఫరిస్తాగా అయ్యే ఉత్సాహ, ఉల్లాసాలలో ఉండే పిల్లలతో అవ్యక్త బాప్‌దాదా మాట్లాడుతున్నారు -

ఈరోజు అవ్యక్తతండ్రి తన యొక్క అవ్యక్తమూర్తి పిల్లలను కలుసుకుంటున్నారు. అవ్యక్తం అంటే వ్యక్త భావానికి అతీతం మరియు అవ్యక్తబాబా సమానంగా ప్రియం. పిల్లలందరు విశేషంగా ఈ సంవత్సరం ఇలా బాబా సమానంగా అయ్యే లక్ష్యం పెట్టుకుని శక్తిననుసరించి చాలామంచి పురుషార్థం చేస్తున్నారు. లక్ష్యంతో పాటు లక్షణాలు కూడా ధారణ చేసి నడుస్తున్నారు. బాప్‌దాదా పిల్లలందరి పురుషార్థం చూసి హర్షిస్తున్నారు. ఇలా సమానంగా అవ్వటమే స్నేహానికి రుజువు అని ప్రతి ఒక్కరు భావిస్తున్నారు. అందువలన అటువంటి రుజువు చూపించే పిల్లలనే సుపుత్రులు అంటారు. సుపుత్రులైన పిల్లలను చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు కూడా మరియు విశేషంగా ఎగ్స్ట్రా సహాయం కూడా ఇస్తున్నారు.

ఎంత ధైర్యవంతులుగా అవుతారో అంత కోటానుకోట్ల రెట్లు బాబా యొక్క సహాయానికి స్వతహాగానే పాత్రులుగా అవుతారు. ఆవిధంగా పాత్రులుగా ఉండే పిల్లల గుర్తులు ఏవి? ఎలా అయితే బాబా యొక్క మహిమ ఉంది కదా, బాబా యొక్క భండారా ఎప్పుడు నిండుగా ఉంటుంది అని, అదేవిధంగా సుపుత్రులు సదా సర్వుల మనస్సు యొక్క స్నేహం యొక్క ఆశీర్వాదాలతో, సర్వుల సహయోగం యొక్క అనుభూతులతో, సర్వఖజానాల భండారాతో నిండుగా ఉంటారు. ఏ ఖజానాతో తమనితాము ఖాళీగా అనుభవం చేసుకోరు. సదా వారి మనస్సు నుండి ఈ పాట స్వతహాగానే వస్తుంది - పిల్లలైన మా యొక్క బండారాలో అప్రాప్తి వస్తువనేది ఏదీ లేదు అని. వారు దృష్టి ద్వారా, వృత్తిద్వారా, తరంగాల ద్వారా, ముఖం ద్వారా, సంపర్కం ద్వారా సదా నిండుగా ఉన్న ఆత్మలుగా అనుభవం అవుతారు. అటువంటి పిల్లలు బాబాకి తోడు కూడా మరియు సాతీ కూడా! ఈ డబల్ అనుభవం ఉంటుంది. స్వయం యొక్క సంలగ్నతలో సదా బాబా వెంట ఉన్నట్లు అనుభవం చేసుకుంటారు మరియు సేవలో సదా సాతీస్థితిని అనుభవం చేసుకుంటారు. సదా తోడుగా ఉన్నట్లు మరియు వెంట ఉన్నట్లు ఈ రెండు అనుభవాలు స్వతహాగానే బాబా సమానంగా సాక్షిగా అంటే అతీతంగా మరియు ప్రియంగా తయారుచేస్తాయి. బ్రహ్మాబాబాని చూసారు కదా - బాబా మరియు నేను అనే కంబైండ్‌రూపంలో సదా అనుభవం చేసుకున్నారు మరియు చేయించారు. కంబైండ్ రూపాన్ని ఎవరూ వేరు చేయలేరు. అలాగే సుపుత్రులైన పిల్లలు సదా స్వయాన్ని కంబైండ్ రూపంగా అనుభవం చేసుకుంటారు. ఎవరికీ వారిని వేరు చేసే శక్తి ఉండదు. సత్యయుగంలో దేవతలకు ప్రకృతి దాసీగా ఉంటుంది అంటే సదా సమయప్రమాణంగా సహయోగిగా ఉంటుంది అదేవిధంగా సుపుత్రుల యొక్క శ్రేష్ఠస్థితి కారణంగా సర్వశక్తులు మరియు సర్వగుణాలు సమయప్రమాణంగా సదా సహయోగిగా ఉంటాయి అంటే సర్వశక్తులు, గుణాలకు రాజ్యాధికారిగా ఉంటారు. వెనువెంట ఆవిధమైన సుపుత్రుల యొక్క విశేష సేవ ఏమిటి? ఎలా అయితే అందరు వాణీ ద్వారా లేదా మనస్సు ద్వారా సేవ చేస్తారో అలాంటి సేవ వారు కూడా ఈ

Created by Universal Document Converter

చేస్తారు కానీ వారి యొక్క విశేషమైన సేవ ఏమిటంటే - బాబా ద్వారా లభించిన గుణాలను, శక్తులను ఇతరాత్మలకు దానం కాదు కానీ సహయోగాన్ని ఇస్తారు. అజ్ఞానులకు దానం ఇస్తారు మరియు బ్రాహ్మణాత్మలకు సహయోగం లేదా ప్రాప్తిని ఇస్తారు. ఎందుకంటే అన్నింటికంటే ఉన్నతమైన దానం - గుణదానం లేదా శక్తుల దానం.

నిర్బలులను శక్తివంతులుగా చేయటమే శ్రేష్ఠదానం లేదా సహయోగం. ఈవిధమైన సహయోగం ఇవ్వటం వస్తుందా? లేదా ఇప్పుడింకా తీసుకోవాలని అనుకుంటున్నారా? ఇప్పటి వరకు తీసుకునేవారా లేదా దాత పిల్లలుగా అయ్యి ఇచ్చేవారిగా అయ్యారా? లేదా అప్పుడప్పుడు తీసుకోవటం, అప్పుడప్పుడు ఇచ్చేవారిగా అయ్యారా? ఇవ్వటంలో నిమగ్నమైపోతే తీసుకోవటం స్వతహాగానే సంపన్నం అయిపోతారు. ఎందుకంటే బాబా అందరికీ అన్నీ ఇచ్చేశారు. తన దగ్గర కొంచెం కూడా ఉంచుకోలేదు, అన్నీ ఇచ్చేసారు. కానీ తీసుకునేవారికి సంభాళించుకోవటం మరియు కార్యంలో ఉపయోగించటం రావటం లేదు అంతే. కనుక ఎంతగా ఇస్తూ వెళ్తారో అంతగా సంపన్నతను అనుభవం చేసుకుంటారు. ఇటువంటి సుపుత్రులే కదా! సుపుత్రుల వరుసలో ఉన్నారా లేదా సుపుత్రులుగా అయ్యే వారి వరుసలో ఉన్నారా? ఎలా అయితే లౌకికంలో కూడా తల్లితండ్రులు తమ పిల్లలను చేతులతో ఎగరేస్తూ ఆడిస్తూ ఉంటారు, అంటే సదా సంతోషంగా, ఉత్సాహ ఉల్లాసాలలో ఉంచుతారు. అలాగే సుపుత్రులైన పిల్లలు సర్వులను సదా ఉత్సాహ, ఉల్లాసాలతో నాట్యం చేయిస్తారు, ఎగిరేకళలో ఎగరింపచేస్తారు. ఈ సంవత్సరాన్ని అవ్యక్త సంవత్సరంగా జరుపుకుంటున్నారు కదా! అవ్యక్త సంవత్సరం జరుపుకోవటం అంటే బాబాకి సుపుత్రులుగా అయ్యి రుజువు చూపించేవారిగా అవ్వాలి. ఈవిధంగా రుజువు చూపించడమే జరుపుకోవటం. అవ్యక్తం అంటే వ్యక్తభావం మరియు వ్యక్తభావనకి అతీతం.

జీవితంలో ఎగిరేకళ మరియు పడిపోయే కళకు ఆధారం రెండు విషయాలు -1. భావన మరియు 2. భావం. ఒకవేళ ఏ కార్యంలోనైనా కానీ ఆ కార్యం పట్ల లేదా కార్యం చేసే వ్యక్తి పట్ల భావన శ్రేష్ఠంగా ఉంటే ఆ భావన యొక్క ఫలం కూడా స్వతహాగానే శ్రేష్ఠంగా ఉంటుంది. 1. సర్వుల పట్ల కళ్యాణ భావన 2. ఎవరు, ఎలా ఉన్నా కానీ సదా స్నేహం మరియు సహయోగాన్నిచ్చే భావన 3. సదా ధైర్యం-ఉల్లాసాన్ని పెంచే భావన 4. ఎవరు ఎలా ఉన్నా కానీ సదా నావారు అనే భావన మరియు 5. వీటన్నింటికీ పునాది - ఆత్మిక స్వరూపం యొక్క భావన. వీటినే సద్భావనలు లేదా శుభభావనలు అంటారు. కనుక అవ్యక్తంగా అవ్వటం అంటే ఈ సద్భావనలు పెట్టుకోవటం. ఒకవేళ ఈ సద్భావనలకు వ్యతిరేకంగా ఉన్నప్పుడే వ్యక్తభావం తనవైపు ఆకర్షించుకుంటుంది. వ్యక్తభావం అంటే ఈ 5 విషయాలకు వ్యతిరేక స్థితిలో ఉండటం. దీని గురించి మీకే తెలుసు, వర్ణన చేయవలసిన అవసరం లేదు. ఎప్పుడైతే భావన వ్యతిరేకంగా ఉంటే అవ్యక్తస్థితిలో స్థితులు కాలేరు.మాయ రావడానికి విశేష ద్వారాలు ఇవే. ఏ విఘ్నాన్నైనా పరిశీలన చేసుకోండి - దానికి కారణం ప్రీతికి బదులు విపరీత భావనలే అవుతాయి. భావన మొదట సంకల్పరూపంలో ఉంటుంది, తర్వాత మాటలోకి వస్తుంది మరియు దాని తర్వాత కర్మలోకి వస్తుంది. భావన ఏవిధంగా ఉంటుందో ఆ భావంతోనే వ్యక్తుల యొక్క ప్రతి నడవడికను, మాటను చూస్తారు, వింటారు లేదా సంబంధంలోకి వస్తారు. భావన ద్వారా భావం కూడా మారిపోతుంది. ఒకవేళ ఏ ఆత్మ పట్ల అయినా ఏ సమయంలో అయినా ఈర్ష్య భావన అంటే నా వారు అనే భావన లేకపోతే ఆ వ్యక్తి యొక్క ప్రతి నడవడిక,

Created by Universal Document Converter

మాటను అపార్థంగా తీసుకుంటారు. వారు మంచిగా చేసినా కానీ మీ భావన మంచిగా లేని కారణంగా వారి ప్రతి నడవడిక మరియు మాట ద్వారా మీకు చెడుభావం కనిపిస్తుంది. కనుక 'భావన' అనేది భావాన్ని మార్చేస్తుంది. కనుక పరిశీలన చేసుకోండి - ప్రతి ఆత్మ పట్ల శుభభావన, శుభభావం ఉంటుందా? భావాన్ని అర్థం చేసుకోవటంలో తేడా వస్తున్న కారణంగానే అపార్థం అనేది మాయకు ద్వారం అవుతుంది. అవ్యక్తస్థితిని తయారుచేసుకునేటందుకు విశేషంగా మీ భావన మరియు భావం పరిశీలించుకుంటే సహజంగానే అవ్యక్తస్థితిలో విశేష అనుభవం చేసుకుంటూ ఉంటారు.

కొంతమంది పిల్లలు అశుద్ధ భావన మరియు అశుద్ధ భావంతో వేరుగా కూడా ఉంటున్నారు కానీ 1. శుభభావం మరియు భావన, 2. వ్యర్థ భావం మరియు భావన 3. సాధారణ భావం మరియు భావన. ఎందుకంటే బ్రాహ్మణులు అంటే సేవాభావం. సాధారణ భావన లేదా సాధారణ భావం నష్టం చేయదు కానీ బ్రాహ్మణ జీవితం యొక్క కర్తవ్యం - శుభభావనతో సేవాభావం ఉండాలి అది ఉండటం లేదు. అందువలన బ్రాహ్మణజీవితంలో ఏదైతే సేవాఫలం జమ అయ్యే విశేష వరదానం ఉందో దాని అనుభవం చేసుకోలేరు. కనుక సాధారణ భావన మరియు భావాన్ని కూడా శ్రేష్టభావన మరియు శ్రేష్ట భావంలోకి పరివర్తన చేసుకోండి, పరిశీలించుకుంటే పరివర్తన అవుతారు మరియు సహజంగా బాబా సమానంగా అవ్యక్త ఫరిస్తాగా అవ్వగలరు. కనుక అవ్యక్త సంవత్సరం ఎలా జరుపుకోవాలో! అర్థమైందా?

శుభభావన అనేది మనసాసేవకు చాలా శ్రేష్ట సాధనం మరియు శ్రేష్ట భావం అనేది సంబంధ,సంపర్కాలలో సర్వులకు ప్రియంగా అయ్యే సహజసాధనం. ఎవరైతే సదా ప్రతి ఒక్కరి పట్ల శ్రేష్టభావన ధారణ చేస్తారో వారే మాలలో సమీపమణిగా అవుతారు. ఎందుకంటే మాల అనేది సంబంధ-సంపర్కంలో సమీపతకు మరియు శ్రేష్టతకు గుర్తు. ఎవరు ఏ భావంతో మాట్లాడినా లేదా నడిచినా కానీ మీరు సదా ప్రతి ఒక్కరి పట్ల శుభభావం మరియు శ్రేష్టభావం ధారణ చేయండి. ఎవరైతే దీనిలో విజయీగా అవుతారో వారే మాలలో గ్రుచ్చబడే అధికారులు. సేవాక్షేత్రంలో ఉపన్యాసం చెప్పలేకపోయినా, ప్లాన్స్ తయారుచేయలేకపోయినా కానీ సంబంధ సంపర్కాలలో ప్రతి ఒక్కరి పట్ల శుభభావం పెట్టుకుంటే ఆ 'శుభభావం' సూక్ష్మసేవలో జమ అయిపోతుంది. ఈవిధమైన శుభభావం కలిగిన వారు సదా అందరికీ సుఖం ఇస్తారు మరియు సుఖం తీసుకుంటారు. ఇది కూడా సేవ మరియు ఈ సేవాభావం ముందు నెంబర్ తీసుకునే అధికారిగా చేస్తుంది. అందువలనే మాలలో మణులుగా అయిపోతారు. అర్థమైందా? ఎప్పుడు ఇలా ఆలోచించకండి- మాకు ఉపన్యాసం చెప్పే అవకాశం లభించడంలేదు, పెద్దపెద్ద సేవలలో అవకాశం లభించడంలేదు అని. కానీ ఈ 'సేవా-భావం' యొక్క స్వర్ణిమ అవకాశం తీసుకునే వారు అవకాశదారుల వరసలోకి వచ్చేస్తారు అంటే విశేషాత్మగా అయిపోతారు. అందువలన ఈ సంవత్సరంలో విశేషంగా ఈ 'శుభభావన' మరియు 'శ్రేష్టభావం' ధారణ చేసే విశేషధ్యాస పెట్టుకోవాలి.

అశుభభావం మరియు అశుభభావనను కూడా మీ శుభభావం మరియు శుభభావనతో పరివర్తన చేసుకోగలరు. చెప్పాను కదా- గులాబీపుష్పం చెడువాసనతో ఉన్న ఎరువు ద్వారా కూడా సువాసన ధారణ చేసి సువాసన కలిగిన గులాబిపుష్పంగా అవుతుంది. శ్రేష్టాత్మలైన మీరు అశుభ, వ్యర్థ, సాధారణ భావన మరియు భావాన్ని శ్రేష్టతలోకి మార్చుకోలేరా! లేదా ఏం చేయము,

Created by Universal Document Converter

వారికి ఉన్నదే అశుభ భావన, వీరి భావమే నా పట్ల చాలా చెడుగా ఉంది, నేను ఏం చేయను? అని అనరు కదా! మీ టైటిల్ - విశ్వపరివర్తకులు అని. ప్రకృతిని కూడా తమోప్రధానం నుండి సత్వప్రధానంగా చేయగలుగుతున్నప్పుడు ఆత్మల యొక్క భావం మరియు భావనను పరివర్తన చేయలేరా? ఈ లక్ష్యమే బాబా సమానంగా అవ్యక్తఫరిస్తాగా అయ్యే లక్షణాలను సహజంగా మరియు స్వతహాగా తీసుకువస్తుంది. అవ్యక్త సంవత్సరం ఎలా జరుపుకోవాలో అర్థమైందా? జరుపుకోవటం అంటే తయారవ్వటం - ఇది బ్రాహ్మణుల భాష యొక్క సిద్ధాంతం. తయారవ్వాలి కదా! లేక కేవలం జరుపుకోవడమేనా? బ్రాహ్మణులకు వర్తమాన సమయంలో ఈ పురుషార్థం విశేషంగా అవసరం మరియు ఇదే సేవ మాల యొక్క మణులను సమీపంగా తీసుకువచ్చి మాలను ప్రసిద్ధం చేస్తుంది. మాల యొక్క మణులు వేరువేరుగా తయారవుతున్నాయి. కానీ మాల అంటే పూస-పూసకి సమీపత ఉండాలి. ఈ రెండు విషయాలు పూస-పూసకి సమీపతకు సాధనం. వీరినే సుపుత్రులు అంటే రుజువు చూపించేవారు అని అంటారు. మంచిది.

**నలువైపుల ఉన్న స్నేహం యొక్క రుజువు ఇచ్చే సుపుత్రులందరికీ, సదా బాబా సమానంగా ఫరిస్తాగా అవ్వాలనే ఉత్సాహ, ఉల్లాసాలలో ఉండే ఆత్మలకు, సదా సర్వుల పట్ల శ్రేష్ఠభావన మరియు శ్రేష్ఠభావం ఉంచుకునే విజయీ ఆత్మలకు, సదా ప్రతి ఆత్మను శ్రేష్ఠభావన ద్వారా పరివర్తన చేసే విశ్వపరివర్తక ఆత్మలకు, సదా విజయీ అయ్యి విజయీమాలలో సమీపంగా వచ్చే విజయీరత్నాలకు బాప్‌దాదా యొక్క అవ్యక్తసంవత్సరం యొక్క శుభాకాంక్షలతో పాటు ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## ప్రత్యక్షతకు ఆధారం - దృఢప్రతిజ్ఞ .... 18-1-93

పరమాత్మ కంఠహారంగా అయ్యే విజయీరత్నాలతో సదా
సమర్థుడైన బాప్‌దాదా మాట్లాడుతున్నారు -

ఈరోజు సమర్థ తండ్రి తన యొక్క సమర్థ పిల్లలను కలుసుకుంటున్నారు. సమర్థ తండ్రి ప్రతి ఒక బిడ్డకి సర్వ సమర్థతల ఖజానా అంటే సర్వశక్తుల ఖజానా బ్రాహ్మణజన్మతోనే జన్మసిద్ధ అధికారరూపంలో ఇచ్చేశారు మరియు ప్రతి ఒక బ్రాహ్మణాత్మ తన యొక్క ఈ అధికారాన్ని పొంది స్వయం సంపన్నంగా అయ్యి ఇతరులను కూడా సంపన్నంగా చేస్తుంది. ఈ సర్వసమర్థతల ఖజానా బాప్‌దాదా ప్రతి ఒక బిడ్డకు చాలా సహజంగా మరియు సెకనులో ఇచ్చారు. ఎలా ఇచ్చారు? సెకనులో స్మృతి ఇప్పించారు. ఆ స్మృతియే సర్వ సమర్థతలకు తాళంచెవి. నా బాబా అనే స్మృతి వచ్చింది మరియు బాబా అన్నారు - నా పిల్లలు అని. ఆత్మికస్మృతి అనే ఈ సర్వఖజానాల తాళంచెవి సెకనులో ఇచ్చారు. నా బాబా అన్నారు మరియు సర్వ జన్మసిద్ధ అధికారాలు ప్రాప్తించాయి కదా! సహజంగా లభించాయి కదా! ఇప్పుడు ప్రతి ఒక బ్రాహ్మణాత్మ నిశ్చయము మరియు నషాతో

Created by Universal Document Converter

వారికి ఉన్నదే అశుభ భావన, వీరి భావమే నా పట్ల చాలా చెడుగా ఉంది, నేను ఏం చేయను? అని అనరు కదా! మీ టైటిల్ - విశ్వపరివర్తకులు అని. ప్రకృతిని కూడా తమోప్రధానం నుండి సత్వప్రధానంగా చేయగలుగుతున్నప్పుడు ఆత్మల యొక్క భావం మరియు భావనను పరివర్తన చేయలేరా? ఈ లక్ష్యమే బాబా సమానంగా అవ్యక్తఫరిస్తాగా అయ్యే లక్షణాలను సహజంగా మరియు స్వతహాగా తీసుకువస్తుంది. అవ్యక్త సంవత్సరం ఎలా జరుపుకోవాలో అర్ధమైందా? జరుపుకోవటం అంటే తయారవ్వటం - ఇది బ్రాహ్మణుల భాష యొక్క సిద్ధాంతం. తయారవ్వాలి కదా! లేక కేవలం జరుపుకోవడమేనా? బ్రాహ్మణులకు వర్తమాన సమయంలో ఈ పురుషార్ధం విశేషంగా అవసరం మరియు ఇదే సేవ మాల యొక్క మణులను సమీపంగా తీసుకువచ్చి మాలను ప్రసిద్ధం చేస్తుంది. మాల యొక్క మణులు వేరువేరుగా తయారవుతున్నాయి. కానీ మాల అంటే పూస-పూసకి సమీపత ఉండాలి. ఈ రెండు విషయాలు పూస-పూసకి సమీపతకు సాధనం. వీరినే సుపుత్రులు అంటే రుజువు చూపించేవారు అని అంటారు. మంచిది.

**నలువైపుల ఉన్న స్నేహం యొక్క రుజువు ఇచ్చే సుపుత్రులందరికీ, సదా బాబా సమానంగా ఫరిస్తాగా అవ్వాలనే ఉత్సాహ, ఉల్లాసాలలో ఉండే ఆత్మలకు, సదా సర్వుల పట్ల శ్రేష్టభావన మరియు శ్రేష్టభావం ఉంచుకునే విజయీ ఆత్మలకు, సదా ప్రతి ఆత్మను శ్రేష్టభావన ద్వారా పరివర్తన చేసే విశ్వపరివర్తక ఆత్మలకు, సదా విజయీ అయ్యి విజయీమాలలో సమీపంగా వచ్చే విజయీరత్నాలకు బాప్‌దాదా యొక్క అవ్యక్తసంవత్సరం యొక్క శుభాకాంక్షలతో పాటు ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## ప్రత్యక్షతకు ఆధారం - దృఢప్రతిజ్ఞ .... 18-1-93

పరమాత్మ కంఠహారంగా అయ్యే విజయీరత్నాలతో సదా
సమర్థుడైన బాప్‌దాదా మాట్లాడుతున్నారు -

ఈరోజు సమర్థ తండ్రి తన యొక్క సమర్థ పిల్లలను కలుసుకుంటున్నారు. సమర్థ తండ్రి ప్రతి ఒక బిడ్డకి సర్వ సమర్థతల ఖజానా అంటే సర్వశక్తుల ఖజానా బ్రాహ్మణజన్మతోనే జన్మసిద్ధ అధికారరూపంలో ఇచ్చేశారు మరియు ప్రతి ఒక బ్రాహ్మణాత్మ తన యొక్క ఈ అధికారాన్ని పొంది స్వయం సంపన్నంగా అయ్యి ఇతరులను కూడా సంపన్నంగా చేస్తుంది. ఈ సర్వసమర్థతల ఖజానా బాప్‌దాదా ప్రతి ఒక బిడ్డకు చాలా సహజంగా మరియు సెకనులో ఇచ్చారు. ఎలా ఇచ్చారు? సెకనులో స్మృతి ఇప్పించారు. ఆ స్మృతియే సర్వ సమర్థతలకు తాళంచెవి. నా బాబా అనే స్మృతి వచ్చింది మరియు బాబా అన్నారు - నా పిల్లలు అని. ఆత్మికస్మృతి అనే ఈ సర్వఖజానాల తాళంచెవి సెకనులో ఇచ్చారు. నా బాబా అన్నారు మరియు సర్వ జన్మసిద్ధ అధికారాలు ప్రాప్తించాయి కదా! సహజంగా లభించాయి కదా! ఇప్పుడు ప్రతి ఒక బ్రాహ్మణాత్మ నిశ్చయం మరియు నషాతో

Created by Universal Document Converter

చెప్తుంది - బాబా ఖజానా అంటే నా ఖజానా అని. బాబా ఖజానాను మీదిగా చేసుకున్నారు. ఈరోజుని విశేషంగా స్మృతిదినోత్సవం అంటారు. ఈ స్మృతిదినోత్సవం పిల్లలకు సర్వసమర్థతలు ఇచ్చే రోజు. బ్రాహ్మణజన్మ యొక్క ప్రతి రోజు సమర్థతలు పొందే రోజే కానీ ఈనాటి స్మృతిదినోత్సవానికి విశేష గొప్పతనం ఉంది. ఆ గొప్పతనం ఏమిటి? ఈ స్మృతిదినోత్సవ రోజున విశేషంగా బ్రహ్మాబాబా తనను తాను అవ్యక్తంగా చేసకుని, వ్యక్తంగా సాకార రూపంలో విశేష పిల్లలను విశ్వం ముందు ప్రత్యక్షం చేయడానికి విశేషంగా విల్‌పవర్ ఇచ్చారు. ఎలా అయితే ఆదిలో స్వయాన్ని, సర్వసంబంధాలను మరియు సంపత్తిని సేవార్థం శక్తుల ముందు అర్పణ చేసారో అదేవిధంగా ఈ స్మృతిదినోత్సవమున బ్రహ్మాబాబా సాకారప్రపంచంలో సాకారరూపం ద్వారా విశ్వసేవకు శక్తిసేనను నిమిత్తం చేసి తన సాకారరూపం యొక్క పాత్రను అభినయించడానికి ఆత్మికశక్తులన్నింటినీ పిల్లలకు అర్పణ చేసారు. స్వయం అవ్యక్త గుప్త రూపధారిగా అయ్యారు మరియు వ్యక్తరూపంలో పిల్లలను విశ్వకల్యాణానికి నిమిత్తం చేసారు అంటే సాకారరూపంలో సేవ యొక్క ఆత్మికశక్తులను అర్పణ చేసారు. అందువలనే ఈరోజుని స్మృతిదినోత్సవం లేదా సమర్థదినోత్సవం అని అంటారు.

బాప్‌దాదా చూస్తున్నారు - ఆ స్మృతి ఆధారంగానే దేశవిదేశాలలో నలువైపుల ఉన్న పిల్లలు నిమిత్తంగా అయ్యి సేవలో సదా ముందుకు వెళ్తూ ఉన్నారు మరియు వెళ్తూనే ఉంటారు; ఎందుకంటే విశేషంగా త్రిమూర్తి వరదానం పిల్లల వెంట ఉంది. శివబాబా యొక్క వరదానం అయితే ఉండనే ఉంది కానీ వెనువెంట భాగ్యవిధాత బ్రహ్మాబాబా యొక్క వరదానం కూడా ఉంది, మరియు జగదాంబ సరస్వతి మాత యొక్క మధురవాణి వరదానం కూడా ఉంది. అందువలన త్రిమూర్తి వరదానాలతో సహజ సఫలతకు అధికారిగా అనుభవం చేసుకుంటున్నారు. ముమ్ముందు ఇంకా సహజసాధనాలు మరియు శ్రేష్ఠ సఫలత యొక్క అనుభవం అవ్వనున్నదే. బాప్‌దాదాని ప్రత్యక్షం చేసే ఉత్సాహఉల్లాసాలు నలువైపుల ఉన్నాయి, త్వరత్వరగా ప్రత్యక్షం అయిపోవాలి అని. అందరు ఇదే కోరుకుంటున్నారు కదా? ఎప్పుడవుతుంది? రేపు అయిపోతుందా, ఇక్కడ కూర్చునే ప్రత్యక్షతా నగాధా వింటారా? జరిగే ఉంది. ఇక ఏమి చేయాలి? చేస్తున్నారు కూడా మరియు చేయాలి కూడా! సంపూర్ణ ప్రత్యక్షతా నగాధాను మ్రోగించడానికి కేవలం ఒక విషయం చేయాలి. ప్రత్యక్షతకు ఆధారం - పిల్లలైన మీరే మరియు పిల్లలు విశేషంగా ఒక విషయంపై అండర్‌లైన్ చేసుకోవాలి. ప్రత్యక్షత మరియు ప్రతిజ్ఞ - రెండింటి సమానత సర్వాత్మలకు బాప్‌దాదా నుండి ఆశీర్వాదాలు పొందడానికి ఆధారం. ప్రతిజ్ఞ అయితే రోజూ చేస్తున్నారు కానీ ప్రత్యక్షత ఆలశ్యం ఎందుకు అవుతుంది? ఇప్పుడిప్పుడే అయిపోవాలి కదా!

బాప్‌దాదా చూసారు-మనస్సుతో, ప్రేమతో ప్రతిజ్ఞ కూడా చేస్తున్నారు కానీ 1. ప్రతిజ్ఞ 2. ధృఢప్రతిజ్ఞ. ధృఢప్రతిజ్ఞకు గుర్తు ఏమిటి? ప్రాణం పోయినా ప్రతిజ్ఞ వదలకూడదు. ఎప్పుడైతే ప్రాణం అనే షరతు పెట్టారో ఇక వచ్చే చిన్నచిన్న సమస్యలు లేదా సమయానుసారం ఎంత విరాటరూపం యొక్క పరిస్థితులు అయినా కానీ ప్రాణం ముందు అవన్నీ ఎంతటివి! ఎటువంటి పరిస్థితి అయినా కానీ పర-స్థితి స్వస్థితిని చలింపచేయకూడదు; దీనినే ధృఢప్రతిజ్ఞ అంటారు. ఎప్పుడూ ఏ పరిస్థితిలోను ఓడిపోరు కానీ కంఠహారంగా అవుతారు, విజయీ రత్నాలుగా అవుతారు, పరమాత్మ కంఠానికి శృంగారంగా అవుతారు. దీనినే ధృఢసంకల్పం అంటే ధృఢప్రతిజ్ఞ అంటారు.

Created by Universal Document Converter

కనుక ‘ధృఢత’ అనే మాటను అండర్‌లైన్ చేసుకోవాలి. ప్రతిజ్ఞ చేయటం అంటే ప్రత్యక్ష రుజువు ఇవ్వటం. కానీ అప్పుడప్పుడు కొంతమంది పిల్లలు ప్రతిజ్ఞ కూడా చేస్తున్నారు కానీ వెనువెంట ఒక ఆట కూడా చాలా బాగా ఆడుతున్నారు. ఏదైనా సమస్య లేదా పరిస్థితులు ప్రతిజ్ఞను బలహీనం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాయో ఆ కారణాలను నివారణ చేయడానికి బదులు సాకులు చెప్పే ఆట బాగా ఆడుతున్నారు. దీనిలో చాలా తెలివిగా ఉన్నారు.

సాకులు చెప్పేవారి గుర్తులు ఏవి? అంటారు – ఇలా కాదు, అలా, ఇలా జరగకపోతే అలా జరిగి ఉండేది కాదు, వీరు ఇలా చేసారు, పరిస్థితులే అలా ఉన్నాయి, విషయమే అలాంటిది. ‘ఇలా’ మరియు ‘అలా’ – ఇదే సాకులు చెప్పేవారి భాష. ధృఢప్రతిజ్ఞ చేసేవారి భాష – ‘అలా’ ఉన్నా ‘ఇలా’ ఉన్నా కానీ నేను ‘బాబా వలె’ అవ్వాలి, నేనే అవ్వాలి అనుకుంటారు. ఇతరులు నన్ను తయారుచేయటం కాదు, నేనే తయారవ్వాలి అనుకుంటారు. ఇతరులు అలా చేస్తే నేను బాగా ఉంటాను, ఇతరులు సహయోగం చేస్తే నేను సంపన్నంగా లేదా సంపూర్ణంగా అవుతాను అనకూడదు. ఇలా తీసుకోవడానికి బదులు మాస్టర్ దాతలై సహయోగం, స్నేహం, సహాయానుభూతి ఇవ్వటమే తీసుకోవటం. స్మృతి ఉంచుకోండి – బ్రాహ్మణజీవితం అంటేనే ఇవ్వటమే తీసుకోవటం, ఇవ్వటంలోనే తీసుకోవటం ఉంది, అందువలన ధృఢప్రతిజ్ఞకు ఆధారం – స్వయాన్ని చూసుకోవాలి, స్వయాన్ని మార్చుకోవాలి మరియు స్వమానంలో ఉండాలి. స్వమానం ఏమిటంటే మాస్టర్‌దాతస్థితి. ఈ అవ్యక్త సంవత్సరంలో ఏమి చేస్తారు? మధువనంలో ప్రతిజ్ఞ చేసి వెళ్ళి మరలా అక్కడికి వెళ్ళి సాకులు చెప్పే ఆట ఆడతారా!

ప్రతిజ్ఞ ధృఢంగా ఉండడానికి బదులు బలహీనం అవ్వడానికి లేదా ప్రతిజ్ఞ వదులు అవ్వడానికి ముఖ్య కారణం ఒకటే. ఎంత పెద్ద కర్మాగారం అయినా కానీ ఒక చిన్న స్క్రూ లూజ్ అయితే కర్మాగారం అంతటినీ పాడుచేస్తుంది. అదేవిధంగా ప్రతిజ్ఞను పూర్తి చేయడానికి చాలా మంచి మంచి పద్ధతులు తయారుచేస్తున్నారు, పురుషార్థం కూడా చాలా చేస్తున్నారు కానీ పురుషార్థం లేదా పద్ధతులను బలహీనం చేసే స్క్రూ ఒకటే అది – ‘సోమరితనం’. ఇది రకరకాల రూపాలలో వస్తుంది మరియు సదా క్రొత్త క్రొత్త రూపాలలో వస్తుంది, పాతరూపంలో రాదు. ఈ ‘సోమరితనం’ అనే లూజ్ స్క్రూని టైట్ చేయండి. ఇదైతే జరుగుతూనే ఉంటుంది అనకూడదు, అవ్వవలసిందే అనాలి. నడుస్తూనే ఉంటుంది, అవుతూనే ఉంటుంది – ఇదే సోమరితనం. అయిపోతుంది, చూస్తూ ఉండండి – విశ్వాసం పెట్టుకోండి, దాదీ, దీదీ నన్ను నమ్మండి, అయిపోతుంది అని అనకండి. బాబా సమానంగా అవ్వవలసిందే. ఇప్పుడిప్పుడే అవ్వాలి.

మూడవ విషయం – ప్రతిజ్ఞను ధృఢం నుండి బలహీనం చేయడానికి ఆధారం ఇంతకు ముందు కూడా నవ్వు వచ్చే విషయం ఒకటి చెప్పాను – కొంతమంది పిల్లలకు దగ్గరదృష్టి బలహీనంగా ఉంది మరియు దూరదృష్టి చాలా చాలా వేగంగా ఉంది. దగ్గరదృష్టి అంటే – స్వయాన్ని చూసుకోవటం, స్వయాన్ని మార్చుకోవటం. దూరదృష్టి అంటే – ఇతరులను చూడటం, దానిలో కూడా బలహీనతలను చూడటం, విశేషతలను కాదు. అందువలన ఉత్సాహ, ఉల్లాసాలలో తేడా వచ్చేస్తుంది. పెద్దపెద్దవారే అలా చేస్తున్నారు, మేము అయితే చిన్నవాళ్ళం అనుకుంటున్నారు. ఇతరులలో బలహీనతలను చూసే దూరదృష్టి మోసం చేస్తుంది. ఈ కారణంగానే ప్రతిజ్ఞను ప్రత్యక్షంలోకి తీసుకురాలేకపోతున్నారు. కారణం ఏమిటో అర్థమైందా? కనుక ఇప్పుడు స్క్రూ

Created by Universal Document Converter

టైట్ చేసుకోవటం వస్తుందా? లేదా? 'తెలివి' అనే స్క్రూ డ్రైవర్ ఉంది కదా! యంత్రం అయితే ఉంది కదా! ఈ సంవత్సరం అర్థంచేసుకోవటం, కోరుకోవటం మరియు చేయటం - మూడింటిని సమానంగా చేసుకోండి. మూడింటిని సమానంగా చేసుకోవటం అంటే బాబా సమానంగా అవ్వటం. అందరూ వ్రాసి ఇవ్వండి అని బాప్‌దాదా అంటే సెకనులో వ్రాసి ఇచ్చేస్తారు, చీటిపై వ్రాయటం గొప్ప విషయం కాదు. మస్తకంపై ధృఢసంకల్పం అనే సిరాతో వ్రాసుకోండి. వ్రాయటం వస్తుంది కదా! మస్తకంపై వ్రాసుకోవటం వస్తుందా లేదా కేవలం చీటీపై వ్రాయటం వస్తుందా? అందరూ వ్రాసారా? పక్కాయేనా? రెండు రోజుల్లో చెరిగిపోయేలా వ్రాయలేదు కదా? చేయాల్సిందే, ప్రాణం పోయినా కానీ ప్రతిజ్ఞ వదలకూడదు - ఈవిధమైన ధృఢసంకల్పమే 'బాబా సమానంగా' సహజంగా తయారు చేస్తుంది. లేకపోతే అప్పుడప్పుడు శ్రమ, అప్పుడప్పుడు ప్రేమ - ఈ ఆటలో నడుస్తూ ఉంటారు. ఈరోజు దేశవిదేశాలలోని పిల్లలందరు తనువుతో అక్కడ ఉన్నారు కానీ మనస్సుతో మధువనంలో ఉన్నారు. అందువలన పిల్లలందరూ స్మృతిదినోత్సవం యొక్క అలౌకిక అనుభవంలో ఉన్నట్లుగా బాప్‌దాదా చూసారు - మంచి మంచి అనుభవాలు చేసుకున్నారు, సేవ కూడా చేసారు. అలౌకిక అనుభవాలకు మరియు చేసే సేవకు ప్రతి ఒక బిడ్డకు శుభాకాంక్షలు ఇస్తున్నారు. అందరి శుద్ధసంకల్పం, మధురాతి మధురమైన ఆత్మికసంభాషణ మరియు ప్రేమ ముత్యాల మాలలు బాప్‌దాదా దగ్గరికి చేరుకున్నాయి వాటికి బదులుగా బాప్‌దాదా కూడా స్నేహం యొక్క మాల పిల్లలందరి మెడలో వేస్తున్నారు. ప్రతి ఒక బిడ్డ తమ తమ పేరు మీద విశేష ప్రియస్మృతులు స్వీకరించండి. బాప్‌దాదా దగ్గర ఉన్న ఆత్మిక వైర్‌లెస్ సెట్ ఎంత శక్తిశాలి అంటే ఒకే సమయంలో అనేకమంది పిల్లల మనస్సు యొక్క ధ్వని చేరిపోతుంది. కేవలం ధ్వనే కాదు కానీ అందరి స్నేహమూర్తి కూడా ప్రత్యక్షం అయిపోతుంది. అందువలన అందరిని సన్ముఖంగా చూస్తూ విశేష ప్రియస్మృతులు ఇస్తున్నారు. మంచిది.

సర్వ సమర్థ ఆత్మలకు, ధృఢప్రతిజ్ఞ మరియు ప్రత్యక్షత యొక్క సమానత ఉంచుకునే శ్రేష్టాత్మలకు, సదా అర్థంచేసుకోవటం, కోరుకోవటం మరియు చేయటం - మూడింటిని సమానంగా చేసుకునే బాబా సమానమైన పిల్లలకు, సదా సమస్యలను ఓడించేవారికి, పరమాత్మ కంఠహారంగా అయ్యే విజయీరత్నాలకు సమర్థ బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# బ్రాహ్మణ జీవితానికి శ్వాస – ఉత్సాహ ఉల్లాసాలు .... 18-2-93

### పిల్లలందరికీ శివజయంతి యొక్క శుభాకాంక్షలు ఇస్తూ
### అవ్యక్త బాప్‌దాదా మాట్లాడుతున్నారు -

ఈరోజు త్రిమూర్తి శివతండ్రి పిల్లలందరినీ మూడు సంబంధాలతో చూస్తున్నారు. అన్నింటికంటే మొదటి ప్రియమైన సంబంధం – సర్వప్రాప్తుల యజమానికి వారసులు, వారసులతో పాటు ఈశ్వరీయవిద్యార్థులు మరియు ప్రతి అడుగులో అనుసరించే సద్గురువుకి ప్రియమైనవారు. త్రిమూర్తి శివతండ్రి పిల్లలలో కూడా విశేషంగా ఈ మూడు సంబంధాలను చూస్తున్నారు. సర్వసంబంధాలు నిలుపుకునే అనుభవీ ఆత్మలే కానీ ఈరోజు విశేషంగా మూడు సంబంధాలను చూస్తున్నారు. ఈ మూడు సంబంధాలు అందరికీ ప్రియమైనవి. ఈరోజు విశేషంగా 'త్రిమూర్తి శివజయంతి' జరుపుకునే ఉత్సాహంతో అందరూ పరుగుపెట్టుకుంటూ వచ్చారు. బాబాకి శుభాకాంక్షలు ఇచ్చేటందుకు వచ్చారా లేదా బాబా నుండి శుభాకాంక్షలు తీసుకునేటందుకు వచ్చారా? రెండు పనులూ చేయడానికి వచ్చారు. పేరే శివజయంతి లేదా శివరాత్రి, అయితే మరి త్రిమూర్తి అనేది దేనిని రుజువు చేస్తుంది? ప్రజాపిత బ్రహ్మ ద్వారా ఏమి చేస్తారు? బ్రాహ్మణులైన మీ రచనను రచిస్తారు కదా! తిరిగి వారిని పాలన చేయాలి. కనుక త్రిమూర్తి అనే మాట దేనిని రుజువు చేస్తుందంటే – బాబాతో పాటు బ్రాహ్మణపిల్లలైన మీరు కూడా వెంట ఉన్నారు. ఒంటరిగా బాబా ఏం చేస్తారు? అందువలన బాబా యొక్క జయంతితో పాటు బ్రాహ్మణపిల్లలైన మీ జయంతి కూడా! బాబా పిల్లలకు ఈ అలౌకిక దివ్యజన్మ యొక్క లేదా ఈ వజ్రతుల్యజయంతి యొక్క కోటానుకోట్ల శుభాకాంక్షలు ఇస్తున్నారు. మీ అందరి శుభాకాంక్షల కార్డులు, ఉత్తరాలు బాబా దగ్గరకి చేరాయి మరియు ఇప్పుడు కూడా కొంతమంది పిల్లలు మనస్సుతో శుభాకాంక్షల యొక్క పాటలు పాడుతున్నారు. దూరంగా ఉన్నా, సమీపంగా ఉన్నా. దూరంగా ఉన్నవారి శుభాకాంక్షల పాట కూడా చెవులకు వినిపిస్తుంది. బదులుగా బాప్‌దాదా కూడా దేశవిదేశాలలోని పిల్లలందరికీ కోటానుకోట్ల అభినందనలు ఇస్తున్నారు.

బ్రాహ్మణజీవితంలో ఏదైనా ఉత్సవం జరుపుకోవటం అంటే సదా ఉత్సాహ, ఉల్లాసాలతో నిండిన జీవితాన్ని తయారుచేసుకోవటం అని అయితే అందరికీ తెలుసు. బ్రాహ్మణుల అలౌకిక డిక్షనరీలో జరుపుకోవటం అంటే తయారవ్వటం అని అర్థం. కేవలం ఈరోజే ఉత్సవం జరుపుకుంటారా లేదా ఉత్సాహంతో నిండిన జీవితాన్ని తయారు చేసుకుంటారా? ఎలా అయితే స్థూల శరీరంలో కూడా శ్వాస ఉంటేనే జీవితం ఉంటుంది, శ్వాస ఆగిపోతే జీవితం సమాప్తి అయిపోతుంది. అలాగే బ్రాహ్మణజీవితం యొక్క శ్వాస – ఉత్సాహ ఉల్లాసాలు. బ్రాహ్మణజీవితంలో ప్రతి సెకను ఉత్సాహ, ఉల్లాసాలు లేకపోతే అది బ్రాహ్మణ జీవితమే కాదు. శ్వాస యొక్క వేగం కూడా సామాన్యంగా ఉండాలి. శ్వాస యొక్క వేగం బాగా ఎక్కువగా ఉన్నా లేదా తక్కువ ఉన్నా కానీ ఆరోగ్యకరజీవితం కాదు. హైప్రెషర్ లేదా లోప్రెషర్ అయిపోతుంటే దానిని సాధారణ జీవితం అని అనరు. కనుక నా బ్రాహ్మణ జీవితం యొక్క ఉత్సాహ ఉల్లాసాల వేగం సాధారణంగా ఉందా లేదా అప్పుడప్పుడు చాలా వేగంగా, అప్పుడప్పుడు చాలా నెమ్మదిగా అయిపోతుందా? అని

Created by Universal Document Converter

పరిశీలించుకోండి. ఏకీరసంగా ఉంటుందా? ఏకీరసంగా ఉండాలి కదా! అప్పుడప్పుడు ఎక్కువగా, అప్పుడప్పుడు తక్కువగా ఉంటే మంచిది కాదు కదా! అందువలన సంగమయుగంలో ప్రతి ఘడియ ఉత్సవమే. ఇదైతే విశేషంగా మనోరంజనం కోసం జరుపుకుంటున్నారు ఎందుకంటే బ్రాహ్మణజీవితంలో ఇంకెక్కడికి వెళ్ళి మనోరంజనం చేసుకోరు కదా! ఇక్కడే చేసుకుంటారు కదా! సముద్రం ఒడ్డుకి లేదా తోటలకు లేదా క్లబ్‌లకు వెళ్ళరు కదా! ఇదే సముద్రపు ఒడ్డు, తోట మరియు క్లబ్. ఈ 'బ్రాహ్మణక్లబ్ ' బావుంది కదా! కనుక బ్రాహ్మణజీవితం యొక్క శ్వాస - ఉత్సాహ, ఉల్లాసాలు. శ్వాస యొక్క వేగం కూడా బావుంది కదా! అప్పుడప్పుడు పైకి, క్రిందికి అవుతుందా? బాప్‌దాదా ప్రతి ఒక పిల్లవాడిని పరిశీలన చేస్తూ ఉంటారు. సెతస్కోప్ వలె చెవులలో పెట్టుకుని విననక్కర్లేదు. ఈరోజుల్లో విజ్ఞానం కూడా అన్నీ ఆటోమేటిక్ వస్తువులు తయారుచేస్తున్నారు.

అయితే శివజయంతి లేదా శివరాత్రి రెండింటి రహస్యం బాగా తెలుసుకున్నారు కదా! రెండింటి రహస్యం స్వయం కూడా తెలుసుకున్నారు మరియు ఇతరులకు కూడా చెప్పగలరు. ఎందుకంటే బాబా యొక్క జయంతితో పాటు మీ జయంతి కూడా! మీ జన్మదిన రహస్యాన్ని అయితే చెప్పగలరు కదా! స్మృతిచిహ్నాన్ని అయితే భక్తులు కూడా చాలా భావనతో జరుపుకుంటారు. కానీ తేడా ఏమిటంటే - వారు శివరాత్రికి ప్రతి సంవత్సరం వ్రతం పెట్టుకుంటారు కానీ మీరైతే పిక్నిక్ చేసుకుంటున్నారు. ఎందుకంటే మీరందరు జన్మతోనే సదాకాలికంగా అంటే సంపూర్ణ బ్రాహ్మణ జీవితం అంతటికీ ఒకేసారి వ్రతం తీసేసుకున్నారు అందువలన ఇక మాటిమాటికి చేయవలసిన అవసరం లేదు. వారు అయితే ప్రతి సంవత్సరం వ్రతం పెట్టుకోవలసి ఉంటుంది. బ్రాహ్మణాత్మలైన మీరందరు జన్మతోనే ఈ వ్రతం తీసుకున్నారు - మేము సదా బాబా సమానంగా సంపన్నంగా మరియు సంపూర్ణంగా అవుతాము అని. ఈ వ్రతాన్ని పక్కాగా తీసుకున్నారా లేదా కొద్దిగా పచ్చిగా... చేశారా? ఆత్మ మరియు పరమాత్మల సంబంధం అవినాశి అయినప్పుడు వ్రతం కూడా అవినాశి కదా! ప్రపంచంవారు కేవలం ఆహారపానీయాల వ్రతమే పెట్టుకుంటారు. దీని ద్వారా కూడా ఏమి రుజువు అవుతుంది? మీరు బ్రాహ్మణజీవితంలో సదాకాలికంగా ఆహారపానీయాల వ్రతాన్ని తీసుకున్నారు కదా! లేదా ఏది కావాలంటే అది తినండి అని ఆహారపానీయాల విషయంలో తేలికతనం (ఫ్రీ) ఉందా? వ్రతం పక్కాగా ఉందా లేక అప్పుడప్పుడు అలసిపోయినప్పుడు వ్రతాన్ని త్రెంచేస్తున్నారా? సమయం లేకపోతే ఏం తయారుచేసుకుంటాలే అనుకుని ఎవరినైనా అడిగి తినేద్దాం అనుకుంటున్నారా? నియమాన్ని కొద్దికొద్దిగా ఢీలా చేస్తున్నారా? మీ భక్తులు వ్రతాన్ని పెట్టుకుంటున్నారు, సంవత్సరానికి ఒకసారే చేసినా కానీ మర్యాదను పాటిస్తున్నారు కదా! మరి మీ భక్తులు వ్రతంలో అంత పక్కా అయితే మీరెంత పక్కా? పక్కాయేనా? అప్పుడప్పుడు కొద్దిగా ఢీలా చేస్తున్నారా? భోగ్ ఈరోజు వద్దు, రేపు పెడదాంలే అనుకుంటున్నారా? బ్రాహ్మణ జీవితంలో మీరు తీసుకున్న బేహద్ వ్రతానికి స్మృతిచిహ్నాలు అవి.

విశేషంగా ఈరోజు పవిత్రత యొక్క వ్రతం కూడా పెట్టుకుంటారు. 1. పవిత్రత యొక్క వ్రతం పెట్టుకుంటారు 2. ఆహార పానీయాల వ్రతం పెట్టుకుంటారు 3. రోజంతా కూడా ఎవరికీ ఏ రకంగానూ దుఃఖం ఇవ్వకూడదు అనే వ్రతాన్ని కూడా పెట్టుకుంటారు. కానీ మీ ఈ బ్రాహ్మణ జీవితం యొక్క వ్రతం అనంతమైనది, వారిది అయితే ఒక్కరోజే. పవిత్రత యొక్క వ్రతాన్ని అయితే బ్రాహ్మణ జన్మతోనే తీసుకున్నారు కదా! కేవలం బ్రహ్మచర్యమే కాదు, పంచవికారాలపై

Created by Universal Document Converter

కూడా విజయం పొందాలి, దీనినే పవిత్రతత యొక్క వ్రతం అని అంటారు. అయితే ఆలోచించండి – పవిత్రతా వ్రతంలో ఎంత వరకు సఫలం అయ్యారు? ఎలా అయితే బ్రహ్మాచర్యం గురించి అనగా కామం మహాశత్రువుని జయించడానికి విశేష ధ్యాస పెట్టుకుంటారో అదేవిధంగా కామం అనే మహాశత్రువు యొక్క మిగిలిన నలుగురి సహయోగులపై కూడా అంత ధ్యాస ఉంటుందా! వాటి కోసం అనుమతినిచ్చారా! కొద్దికొద్దిగా క్రోధం ఉంచుకోండి పర్వాలేదు అని అనుమతించారా? అనుమతి లేదు కానీ మీకు మీరే అనుమతిని ఇచ్చుకుంటున్నారు. క్రోధం యొక్క సంతానానికి అయితే వీడ్కోలు ఇచ్చేశారు, క్రోధం అనే మహాభూతాన్ని పారద్రోలారు. కానీ సంతానంపై అయితే ఇప్పటికీ కొద్దిగా ప్రీతి ఉంచుకుంటున్నారు. చిన్న పిల్లలు ఇష్టమనిపిస్తారు కదా! అదేవిధంగా క్రోధం యొక్క చిన్న పిల్లలు అప్పుడప్పుడు ప్రియం అనిపిస్తున్నారు. వ్రతం అంటే సంపూర్ణ పవిత్రతత యొక్క వ్రతం. కొంతమంది పిల్లలు చాలా మంచి మంచి విషయాలు చెప్తున్నారు – క్రోధం రాలేదు కానీ క్రోదాన్ని తెప్పించారు, ఏం చేయము అంటున్నారు, నాకు అయితే రాలేదు కానీ వారు తెప్పిస్తున్నారు అని చాలా మజా విషయాలు చెప్తారు. ఆ సమయంలో నువ్వు ఉండి ఉంటే నీకు కూడా వస్తుంది అంటున్నారు. అప్పుడు బాప్‌దాదా ఏమంటారు? బాప్‌దాదా కూడా అప్పుడు అంటారు – సరే మంచిదే, మిమ్మల్ని క్షమించాను కానీ ఇక ముందు చేయకండి అని.

శివరాత్రిని అంటే అంధకారాన్ని తొలగించి ప్రకాశాన్ని తీసుకువచ్చే రాత్రి అని అర్థం. మాస్టర్ జ్ఞానసూర్యులు ప్రత్యక్షం అవ్వటమే శివరాత్రి. మీరు కూడా మాస్టర్ జ్ఞానసూర్యులై విశ్వంలో ఉన్న అంధకారాన్ని తొలగించి ప్రకాశాన్ని ఇచ్చేవారు. విశ్వానికి వెలుగునిచ్చేవారు ఎలా ఉంటారు? స్వయం అంధకారంలో ఉండరు కదా! దీపం వలె కాదు కదా అంటే దీపం క్రింద అంధకారం ఉంటుంది, పైన వెలుగు ఉంటుంది. మీరు మాస్టర్ జ్ఞాన సూర్యులు. మాస్టర్ జ్ఞాన సూర్యులు స్వయం కూడా ప్రకాశ మరియు శక్తి స్వరూపులు మరియు ఇతరులకు కూడా ప్రకాశాన్ని మరియు శక్తినిచ్చేవారు. ఎక్కడ సదా వెలుగు ఉంటుందో అక్కడ అంధకారం అనే ప్రశ్నే ఉండదు, అంధకారం ఉండనే ఉండదు. సంపూర్ణ పవిత్రతత అనగా వెలుగు. అంధకారం తొలగించే ఆత్మలకు అంధకారం ఉండదు. అంధకారం ఉండగలదా, రాగలదా? ఉండదు సరే, పోనీ వచ్చి వెళ్ళిపోతుందా? ఒకవేళ ఏ వికారం యొక్క అంశం అయినా ఉంది అంటే దానిని అంధకారం అని అంటారా లేక వెలుగు అని అంటారా? అంధకారం సమాప్తి అయిపోయింది కదా! శివరాత్రి యొక్క చిత్రం చూపిస్తారు కదా – ఆ చిత్రంలో ఏమి చూపిస్తారు? అంధకారం తొలగిపోతున్నట్లు చూపిస్తారు లేదా కొద్దికొద్దిగా ఉంటుందా? ఈ శివరాత్రికి ఏమి చేస్తారు? ఏదైనా చేస్తారా లేక కేవలం జెండా ఎగరవేస్తారు అంతేనా! ఇది చేయము, అది చేయము అని ప్రతిజ్ఞ చేస్తారు కానీ మరలా అలాగే చేస్తుంటారు... అలా లేరు కదా! ఇంతకు ముందు కూడా చెప్పాను – ప్రతిజ్ఞ అంటే ప్రాణం పోయినా కానీ ప్రతిజ్ఞను వదలకూడదు. దేనిని త్యాగం చేయవలసి వచ్చినా, ఏది వినవలసి వచ్చినా కానీ ప్రతిజ్ఞను వదలకూడదు. సమస్య ఏదీ లేనప్పుడు ప్రతిజ్ఞను బాగా ఉంచుకోవటం, ఏదైనా సమస్య వస్తే ఆ సమస్య శక్తిశాలి అయిపోయి ప్రతిజ్ఞ బలహీనం అయిపోకూడదు. దీనిని ప్రతిజ్ఞ అని అనరు. మాట అంటే మాటే. ఇలా మనస్సుతో ప్రతిజ్ఞ చేయాలి, నోటి ద్వారా కాదు. నోటితో చెప్పేవారు ఆ సమయంలో శక్తిశాలి సంకల్పం చేస్తారు, వారిలో శక్తి ఉంటుంది కానీ సర్వశక్తులు ఉండవు. మనస్సుతో ప్రతిజ్ఞ అయితే ఎవరితో చేశారు? బాబాతో చేశారు. బాబాతో మనస్సుతో ప్రతిజ్ఞ

Created by Universal Document Converter

చేయటం అంటే మనస్సుని మన్మనాభవ! గా చేసుకోవటం మరియు మన్మనాభవ! అనే మంత్రం ఏ పరిస్థితిలోనైనా యంత్రంగా అయిపోతుంది. కానీ మనస్సుతో చేయటం ద్వారానే ఇలా జరుగుతుంది. నేను ఇది చేయకూడదు అని మనస్సులో రావాలి. అంతే కానీ ప్రయత్నిస్తాను, చేయాలి కదా, తయారవ్వాలి కదా, ఇలా చేయకపోతే ఏమవుతుంది, ఏం చేస్తాం, చేయాల్సిందే... ఇలా అనేవారు కొద్దికొద్దిగా శ్రమ పడుతున్నట్లు. మనస్సుతో చేసిన వారు అయితే చేయాల్సిందే కదా అని కష్టంగా అనరు. బాబా చెప్పారంటే అంటే అది జరిగి తీరుతుంది అని అనుకుంటారు. నిశ్చయం మరియు సఫలతలో నిశ్చితంగా ఉంటారు. ఇది మొదటి నెంబరు వారి ప్రతిజ్ఞ. రెండవ నెంబరు వారి ప్రతిజ్ఞ ఎలా ఉంటుందంటే తయారవ్వాలి కదా, చేయాలి కదా, ఎప్పటికి అవుతామో తెలియదు... ఇలా అనే చిలుకలుగా అయిపోతున్నారు. ప్రతి ఒక్కరు ఎన్నిసార్లు ప్రతిజ్ఞ చేశారో ఆ ఫైల్ అంతా ఉంది. ఫైల్స్ ఎక్కువ అయిపోయాయి. ఇప్పుడిక ఫైల్స్ పెట్టకండి, ఫైనల్ చేయండి. ప్రతిజ్ఞను చీటిపై వ్రాయండి అంటే బాప్‌దాదా ఎదురుగా చాలా ఫైల్స్ వచ్చేస్తాయి. ఇప్పుడు కూడా ఇలా చేస్తారా? ఫైల్‌లో మరో కాగితాన్ని కలుపుతారా లేక ఫైల్‌ని పూర్తి చేసేస్తారా?

ప్రతిజ్ఞ బలహీనం అవ్వడానికి ఒకే ఒక్క కారణాన్ని బాప్‌దాదా చూశారు. ఆ ఒక్క మాటయే రకరకాల సూక్ష్మ రూపాల్లో వస్తుంది మరియు బలహీనం చేస్తుంది. ఆ ఒక్క మాట - దేహాభిమానపు నేను అనే మాట. నేను అనే మాటే మోసగిస్తుంది. నేను ఇలా అనుకుంటున్నాను, నేనే ఇది చేయగలను, నేను చెప్పిందే సరైనది, నేను ఆలోచించినదే సరైనది... ఇలా రకరకాల నేను అనే సూక్ష్మ రూపం ప్రతిజ్ఞను బలహీనం చేస్తుంది. చివరికి బలహీనం అయిపోయి ఏమనుకుంటున్నారంటే - నేను ఇంతగా సహించలేను, నన్ను నేను ఒక్కసారిగా ఇంత నిర్మానంగా చేసుకోలేను, ఇన్ని సమస్యలను దాటలేను, కష్టం అని అంటున్నారు. నేను అనే మాట బలహీనం చేస్తుంది. నేను అనే మాటకి చాలా మంచి సూక్ష్మ రూపాలు ఉన్నాయి. మీ జీవితంలో చూస్కోండి - ఈ నేను అనేదే సంస్కారం రూపంలో, స్వభావం రూపంలో, భావం మరియు భావన రూపంలో, మాట రూపంలో, సంబంధ సంపర్కాల రూపంలో మరియు ఇంకా మధుర రూపాలలో వస్తుందా? శివరాత్రికి ఈ నేను, నేను అనే దానిని బలి చేయాలి. అమాయక భక్తులు మే, మే అనే మేకను బలి ఇస్తారు కానీ మై,మై (నేను, నేను) అనే దానిని బలి ఇవ్వాలి. మీ స్మృతిచిహ్నాన్నే వారు మరో రూపంలో జరుపుకుంటున్నారు. బలి చేసేశారా లేక ఇప్పుడు ఇంకా కొద్దిగా బలి ఇవ్వాల్సి ఉందా? ఫలితం ఏమిటి? ప్రతిజ్ఞ చేయాలంటే సంపూర్ణ ప్రతిజ్ఞ చేయండి. బాబాతో ప్రేమ ఉంది, ప్రేమలో అయితే అందరూ పాస్ అయిపోయారు. ఎవరైనా కానీ నాకు బాబాపై 75% ప్రేమ ఉంది లేదా 50% ప్రేమ ఉంది అని అంటారా? ప్రేమ అయితే అందరూ 100% కంటే కూడా ఎక్కువ ఉంది అని అంటారు. అందరూ ప్రేమించేవారే, దీనిలో అందరూ పాస్ అయిపోయారు అని బాబా కూడా అంటున్నారు. ప్రేమలో త్యాగం గొప్పగా అనిపిస్తుందా? ప్రతిజ్ఞను మనస్సుతో చేయండి మరియు దృఢంగా చేయండి. ప్రతిజ్ఞ శక్తివంతంగా ఉందా లేక పరిస్థితి శక్తివంతంగా ఉందా? అని మాటిమాటికీ పరిశీలించుకోండి. ఏదొక పరీక్ష ప్రతిజ్ఞను బలహీనం చేసేస్తుంది.

డబల్ విదేశీయులు ప్రతిజ్ఞ చేయటంలో తెలివైనవారు కదా! ప్రతిజ్ఞను త్రెంచటంలో కాదు, చేయటంలో తెలివైనవారు. బాప్‌దాదా విదేశీ పిల్లలందరి భాగ్యాన్ని చూసి హర్షిస్తున్నారు. బాబాని అయితే గుర్తించారు - ఇదే అన్నింటికంటే గొప్ప అద్భుతం. వెరైటీ వృక్షం యొక్క కొమ్మలు

Created by Universal Document Converter

అయి ఉండి కూడా ఒకే బాబా యొక్క చందన వృక్షానికి కొమ్మలుగా అయ్యారు ఇది రెండవ అద్భుతం. ఇప్పుడు అందరూ ఒకే వృక్షం యొక్క కొమ్మలు. భిన్నతలో ఏకత తీసుకువచ్చారు. దేశం వేరు, భాష వేరు, సంస్కృతి వేరు కానీ మీరు భిన్నతను ఏకతలోకి తీసుకువచ్చారు. ఇప్పుడు మీ అందరి సంస్కృతి ఏది? బ్రాహ్మణ సంస్కృతి. మా విదేశీ సంస్కృతి ఇలా ఉంటుంది అని ఎప్పుడు అనకూడదు. అలాగే భారతవాసీయులు కూడా మా సంస్కృతి ఇలా ఉంటుంది అని అనకూడదు. భారతీయ లేదా విదేశీయ సంస్కృతి కాదు - బ్రాహ్మణ సంస్కృతి. భిన్నతలో ఏకత అంటే అద్భుతమే కదా! ఇంకా ఏ అద్భుతం చేశారు? బాబా వారిగా అయిన తర్వాత అన్ని రకాలైన వేర్వేరు పద్ధతులను, దినచర్య అంతటినీ కలిపి ఒకటిగా చేసేశారు. అమెరికాలో ఉన్నా, లండన్‌లో ఉన్నా ఎక్కడ ఉన్నా కానీ బ్రాహ్మణులందరి దినచర్య ఒక్కటే. లేక వేరా? విదేశీ దినచర్య వేరుగా, భారతదేశం యొక్క దినచర్య వేరుగా లేదు కదా! అందరిదీ ఒక్కటే. అంటే భిన్నత యొక్క త్యాగం కూడా అద్భుతమే కదా! ఏమేమి అద్భుతాలు చేశారో అర్థమైందా! బాబా నీవు అద్భుతం చేశావు అని బాబా గురించి పాట పాడతారు కదా! పిల్లలూ! మీరు అద్భుతం చేశారు అని బాప్‌దాదా పాడుతున్నారు. ఇది చూసి బాప్‌దాదా హర్షిస్తున్నారు. బాబా హర్షిస్తున్నారు మరియు పిల్లలు సంతోషంలో నాట్యం చేస్తున్నారు. దేశ విదేశాలలో నలువైపుల సేవ గురించి వింటూ ఉంటారు. ఇద్దరూ సేవలో పోటీ పడుతున్నారు. ఉన్నతి బాగా జరిగింది మరియు ఇక ముందు కూడా జరుగుతుంది. దృఢ సంకల్పాన్ని చేశారు అంటే సఫలం చేసుకున్నారు. ఎంతగా దృఢసంకల్పాన్ని సఫలం చేసుకుంటూ ఉంటారో అంతగా సహజ సఫలతను అనుభవం చేసుకుంటూ ఉంటారు. ఇది ఎలా అవుతుంది అని ఎప్పుడూ అనుకోకండి. ఎలా అనే దానికి బదులు ఇలా అవుతుంది అని అనుకోండి. సంగమయుగం యొక్క విశేష వరదానం - అసంభవాన్ని సంభవం చేయటం. ఎలా అనే మాట రాకూడదు. ఇది జరగటం కష్టం అనకూడదు. ఇది జరిగే ఉంది, కేవలం దానిని ప్రత్యక్షంలోకి తీసుకురావాలి అంతే అని నిశ్చయం పెట్టుకుని నడవండి. కేవలం పునరావృత్తం అవ్వాలి అంతే. తయారై ఉంది, తయారైన దానిని తయారుచేయటం అంటే పునరావృత్తం చేయటం. సహజ సఫలతకు ఆధారం - దృఢ సంకల్ప ఖజానాను సఫలం చేసుకోండి. అర్థమైందా! ఏమవుతుందో, ఎలాఅవుతుందో అని అనకూడదు, జరుగుతుంది మరియు సహజంగా జరుగుతుంది. సంకల్పంలో అలజడి ఉంటే అది సఫలతను అలజడిలోకి తీసుకువస్తుంది. మంచిది.

నలువైపుల ఉన్న సదా ఉత్సవాన్ని జరుపుకునేవారందరికీ, సదా ఉత్సాహ ఉల్లాసాలతో ఎగిరేవారికి, సదా సంపూర్ణ ప్రతిజ్ఞ యొక్క పాత్రకు అధికారి అయిన ఆత్మలకు, సదా అసంభవాన్ని సహజంగా సంభవం చేసేవారికి, సదా ప్రతి పరిస్థితిని బలహీనం చేసి ప్రతిజ్ఞను శక్తివంతంగా తయారుచేసుకునేవారికి, సదా బాబాపై ప్రేమలో దేనినైనా త్యాగం చేయగల ధైర్యవంతులకు త్రిమూర్తి శివతండ్రి యొక్క జన్మతోడులకు, బ్రాహ్మణాత్మలకు అలౌకిక జన్మదినం యొక్క ప్రియస్మృతులు మరియు శుభాకాంక్షలు. విశేష శ్రేష్ఠాత్మలకు బాప్‌దాదా యొక్క నమస్తే.

Created by Universal Document Converter

# హోలీ జరుపుకోవటం అంటే ఉన్నతంగా మరియు పవిత్రంగా అవ్వటం ....7-3-93

## సృష్టిచక్రంలో అందరికంటే ఉన్నతమైన పాత్ర అభినయించే ఉన్నత ఆత్మలతో బాప్‌దాదా అన్నారు -

ఈరోజు బాప్‌దాదా తన యొక్క ఉన్నతమైన మరియు పవిత్రమైన పిల్లలను చూస్తున్నారు. పిల్లలందరు ఈ బేహద్‌డ్రామా యొక్క సృష్టచక్రంలో అందరికంటే ఉన్నతులు మరియు అందరికంటే పవిత్రులు కూడా! ఆది నుండి ఇప్పటి సంగమయుగం వరకు చూడండి - మీ కంటే ఉన్నతంగా శ్రేష్ఠంగా ఎవరైనా అయ్యారా? మీరు పొందినంత శ్రేష్ఠస్థితిని, శ్రేష్ఠపదవిని మరెవరైనా పొందారా? ధర్మపితలైనా, మహానాత్మలైనా కానీ అంత శ్రేష్ఠమైనవారు కాదు ఎందుకంటే స్వయంగా ఉన్నతోన్నతమైన భగవంతుని ద్వారా పాలన, చదువు మరియు శ్రేష్ఠజీవితం యొక్క శ్రీమతాన్ని పొందిన ఆత్మలు. మీ గురించి మీకు తెలుసు కదా? మీ అనాదికాలాన్ని చూడండి - అనాదికాలము అనగా పరంధామంలో బాబాకి సమీపంగా ఉండేవారు, మీ స్థానం గుర్తు ఉంది కదా? అనాదికాలంలో కూడా ఉన్నతులు, సమీపంగా ఉండేవారు మరియు వెంట ఉండేవారు మరియు ఆదికాలంలో కూడా సృష్టిచక్రం యొక్క సత్యయుగ కాలంలో దేవతాపదవిని పొందే ఆత్మలు. ఆదికాలం అయిన దేవాత్మల సమయంలో కూడా సర్వశ్రేష్టులు మరియు సాకార మనుష్యజీవితంలో కూడా సర్వప్రాప్తి సంపన్నులు మరియు శ్రేష్టులు. సృష్టిచక్రంలో దైవీపదవి అనగా దేవతాజీవితం ఎలాంటిది అంటే తనువు, మనస్సు, ధనము, జనము నాలుగు రకాలుగా సర్వప్రాప్తులు ఉంటాయి. మీ దైవీజీవితం మీకు గుర్తు ఉంది కదా? లేదా మర్చిపోయారా? అనాదికాలం కూడా గుర్తు వచ్చింది మరియు ఆదికాలం కూడా గుర్తు వచ్చింది, బాగా గుర్తు పెట్టుకోండి. రెండు సమయాలలో కూడా ఉన్నతులు కదా! దాని తర్వాత మధ్యకాలంలోకి రండి. ద్వాపరయుగంలో ఆత్మలైన మీకు జడచిత్రాలు తయారవుతాయి అంటే మీరు పూజ్యాత్మలు అవుతారు. అంటే పూజ్యులుగా అవ్వటంలో కూడా చూడండి, అందరికంటే విధిపూర్వక పూజ దేవాత్మలకే జరుగుతుంది, మీ అందరికీ మందిరాలు తయారయ్యాయి. డబల్‌విదేశీయులకు మందిరాలు తయారయ్యాయా? కేవలం భారతవాసీయులకే తయారయ్యాయా? తయారయ్యాయి కదా? దేవాత్మలకి జరిగినంత పూజ ఏ ఆత్మలకి జరుగదు. మహాత్ములు మొదలైన వారిని మందిరాలలో కూర్చోపెడతారు కానీ అంత భావన మరియు విధిపూర్వకంగా ప్రతి కర్మకి పూజ జరుగదు అంటే మధ్యకాలంలో కూడా పూజ్యుల రూపంలో కూడా శ్రేష్టులు మరియు ఉన్నతులు. ఇప్పుడు అంతిమానికి రండి - ఇప్పటి ఈ సంగమయుగంలో కూడా ఉన్నతోన్నత బ్రాహ్మణాత్మలు. బ్రాహ్మణుల నుండి ఫరిస్తా అవుతున్నారు అంటే అనాది, ఆది, మధ్య మరియు అంతిమంలో ఉన్నతులు అయ్యారు కదా! అయితే అంత నషా ఉందా? ఆత్మికనషా ఉంది కదా? అభిమానం కాదు, స్వమానం. స్వమానం యొక్క నషా ఉందా? స్వ అంటే ఆత్మ యొక్క శ్రేష్ఠాత్మ యొక్క ఆత్మికనషా. మొత్తంచక్రంలో ఉన్నతులు మరియు పవిత్రులు కూడా! ఇతరాత్మలు కూడా పవిత్రంగా అవుతారు కానీ వర్తమాన సమయంలో మీ యొక్క పవిత్రత మరియు దేవతాజీవితం యొక్క పవిత్రత అన్నింటికంటే శ్రేష్ఠమైనది మరియు అతీతమైనది. ఈ

Created by Universal Document Converter

సమయంలోనే సంపూర్ణపవిత్రంగా అంటే హోలీగా అవుతున్నారు. సంపూర్ణపవిత్రత యొక్క పరిభాష శ్రేష్టమైనది మరియు సహజమైనది కూడా! సంపూర్ణపవిత్రత అంటే స్వప్నంలో కూడా అపవిత్రత అనేది మనస్సు, బుద్ధిలో టచ్ అవ్వకూడదు. ఇటువంటి వారినే సత్యమైన వైష్ణవులు అని అంటారు.ఇప్పుడు నెంబర్‌వారీ పురుషార్థులుగా ఉన్నప్పటికీ పురుషార్థం యొక్క లక్ష్యం సంపూర్ణపవిత్రత మరియు మీరు సహజంగా పవిత్రతను ధారణ చేసే ఆత్మలు. ఎందుకు సహజమనిపిస్తుంది? ఎందుకంటే ధైర్యవంతులైన పిల్లలకు సర్వశక్తివంతుడైన బాబా యొక్క సహాయం ఉంటుంది. అందువలనే కష్టం మరియు అసంభవం కూడా సంభవం అయిపోయింది మరియు నెంబర్‌వార్‌గా అవుతున్నారు.హోలీ అంటే బ్రాహ్మణాత్మలైన మీకు పవిత్రత యొక్క శ్రేష్టస్థితి అనుభవం ఉంది, సహజంగా అనిపిస్తుందా లేదా కష్టంగా అనిపిస్తుందా? సంపూర్ణపవిత్రత అనేది కష్టమా లేదా సహజమా? అప్పుడప్పుడు సహజంగా, అప్పుడప్పుడు కష్టంగా అనిపిస్తుందా? సంపూర్ణంగా అవ్వవలసిందే - ఈ లక్ష్యం ఉంది కదా! లక్ష్యం అయితే ఉన్నతమైనదే కదా! ఏమీ పర్వాలేదు అన్నీ జరుగుతాయి అని లక్ష్యమే బలహీనంగా ఉందా? కొద్దిగా ఏవోకటి జరుగుతూనే ఉంటాయి అని ఆలోచించడం లేదు కదా? కొద్దిగా అలా జరుగుతూనే ఉంటాయి, పర్వాలేదు, ఎవరికి తెలుసు, ఎవరు మనస్సుని అయితే చూడలేరు కదా, కర్మలోకి రావటంలేదు కదా ఇలా ఆలోచించడంలేదు కదా? కానీ మనస్సు యొక్క తరంగాలు కూడా దాయలేరు.

మొత్తం సృష్టిచక్రంలో చూడండి - కేవలం దేవాత్మలకే శరీరం కూడా పవిత్రంగా మరియు ఆత్మ కూడా పవిత్రంగా ఉంటుంది. ఇక ఎవరు క్రిందికి వచ్చినా ఆత్మ పవిత్రంగా ఉంటుంది కానీ శరీరం పవిత్రంగా ఉండదు. బ్రాహ్మణజీవితంలో మీరు ఎంత పవిత్రంగా అవుతున్నారంటే - శరీరాన్ని, ప్రకృతిని కూడా పవిత్రంగా చేస్తున్నారు. అందువలనే శరీరం కూడా పవిత్రమైనది మరియు ఆత్మ కూడా పవిత్రమైనది. ఆత్మ మరియు శరీరం రెండింటితో పవిత్రంగా ఉండే ఆత్మలు ఎవరు? వారిని చూసారా? ఆ ఆత్మలు ఎక్కడ ఉన్నారు? ఆ ఆత్మలు మీరే కదా! మీరందరూనా లేదా కొద్దిమందేనా? మేమే అలా ఉండేవారము, మేమే తయారవుతున్నాము అని ఫక్కాగా ఉంది కదా! కనుక ఉన్నతమైనవారు కూడా మరియు పవిత్రమైనవారు కూడా! రెండు ఉన్నాయి కదా! అలా ఎలా తయారయ్యారు? చాలా అలౌకికమైన ఆత్మికహోలీ జరుపుకోవటం ద్వారా హోలీగా అయ్యారు. ఏ హోలీ ఆడారు దాని ద్వారా ఉన్నతంగా కూడా అయ్యారు మరియు పవిత్రంగా కూడా అయ్యారు. అన్నింటికంటే మంచి రంగు ఏమిటి? అన్నింటికంటే మంచి రంగు - బాబా సాంగత్యమనే రంగు. ఎటువంటి సాంగత్యమో అటువంటి రంగు అంటారు కదా! మీకు ఎవరి రంగు అంటుకుంది? బాబా యొక్క రంగు అంటుకుంది కదా! బాబా సాంగత్యమనే రంగు ఎంత గట్టిగా అంటుకుంటే అంత హోలీగా అవుతున్నారు, సంపూర్ణపవిత్రంగా అవుతున్నారు. సాంగత్యమనే రంగు అంటించుకోవటం సహజమే కదా! సాంగత్యంలో ఉంటే రంగు దానంతట అదే అంటుకుంటుంది.శ్రమ చేయవలసిన అవసరం ఉండదు. సాంగత్యంలో ఉండటం వస్తుందా? డబల్ విదేశీయులకు ఒంటరిగా ఉండటం, ఒంటరిగా అనుభవం చేసుకోవటం తొందరగా వస్తుందా? అప్పుడప్పుడు ఫిర్యాదు చేస్తున్నారు కదా, నేను ఒంటరిగా అనుభవం చేసుకుంటున్నాను అని. ఒంటరిగా ఎందుకు ఉంటున్నారు? ఒంటరితనం ఎందుకు అనుభవం చేసుకుంటున్నారు? అలవాటు అయిపోయిందా? బ్రాహ్మణాత్మలు ఒక సెకను కూడా ఒంటరిగా ఉండరు. ఉండగలరా?

Created by Universal Document Converter

(ఉండలేరు) ఒంటరిగా అవ్వకూడదు కానీ ఒంటరిగా అయిపోతున్నారు. స్వయం బాప్‌దాదా తన తోడుగా చేసుకున్నారు ఇక ఒంటరిగా ఎలా అవుతున్నారు? కొంతమంది పిల్లలు బాబాని తోడుగా చేసుకున్నాము కానీ సదా తోడు ఉండటంలేదు అంటున్నారు. ఎందుకు? తోడుగా చేసుకున్నారు దీనిలో మంచిగానే ఉన్నారు. అందరినీ మీ తోడు ఎవరు? అని అడిగితే బాబాయే అని చెప్తారు కదా!

బాప్‌దాదా చూసారు - కేవలం తోడుగా చేసుకోవటం ద్వారా కూడా పని అవ్వదు. అప్పుడప్పుడు మరలా ఒంటరిగా అయిపోతున్నారా! దీని కొరకు ఇప్పుడు ఏ యుక్తి మీదిగా చేసుకోవాలి? తోడుగా చేసుకున్నారు కానీ కంబైండ్‌గా అవ్వలేదు. తోడు ఉన్నా కానీ అప్పుడప్పుడు స్నేహంగా అయినా ఏదైనా గొడవ జరుగుతుంటే వేరు అయిపోతున్నారు. అప్పుడప్పుడు ఇలాంటి విషయాలు కూడా జరుగుతాయి కదా అప్పుడు బాబా నుండి వేరయిపోయి ఒంటరిగా అయిపోతున్నారు. తోడుగా అయితే చేసుకున్నారు కానీ తోడుని కంబైండ్‌రూపంలో అనుభవం చేసుకోండి, వేరు కాలేరు. కంబైండ్‌రూపంతో వేరు చేసే ధైర్యం ఎవరికీ లేదు అనే ఈ అనుభవాన్ని మాటిమాటికి స్మృతిలోకి తీసుకువస్తూ స్మృతిస్వరూపంగా అయిపోండి. మాటిమాటికి పరిశీలన చేసుకోండి - కంబైండ్‌గా ఉన్నానా, వేరు చేసేయలేదు కదా? ఎంతగా కంబైండ్‌రూపాన్ని అనుభవాన్ని పెంచుకుంటూ ఉంటారో చాలా ప్రియంగా, మనోరంజన జీవితంగా అనుభవం అవుతుంది. ఇటువంటి హోలీ జరుపుకునేటందుకు వచ్చారు కదా! కేవలం రంగుల హోలీ జరుపుకుని హోలీ అయిపోయింది అని అంటారా? సదా గుర్తు పెట్టుకోండి - సాంగత్యం యొక్క రంగు హోలీ ద్వారా పవిత్రంగా మరియు ఉన్నతంగా సహజంగా అవ్వాలి. కష్టంగా కాదు, సహజంగా. పరమాత్మ సాంగత్యం ఎప్పుడూ కష్టాన్ని అనుభవం చేయించదు. పిల్లలు శ్రమను లేదా కష్టాన్ని అనుభవం చేసుకోవటం బాప్‌దాదాకి కూడా ఇష్టమనిపించదు. మాస్టర్ సర్వశక్తివాన్ లేదా సర్వశక్తివంతునితో కంబైండ్ రూపం అయిన మీకు కష్టం అని ఎలా అనిపిస్తుంది. సోమరితనం, నిర్లక్ష్యం లేదా వెనుకటి పాత సంస్కారాలు వస్తున్నాయి అందుకే కష్టమనిపిస్తుంది. మరజీవ అయిపోయారు కనుక పాతసంస్కారాలు కూడా చనిపోయినవి కనుక ఇక పాత సంస్కారాలు రాలేవు, పూర్తిగా మర్చిపోండి. ఇవి పాత జన్మ యొక్క సంస్కారాలు, బ్రాహ్మణజన్మవి కాదు. పాత జన్మ సమాప్తి అయ్యి కొత్త జన్మను తీసుకున్నారు అంటే కొత్త జన్మ కొత్త సంస్కారాలు.

ఒకవేళ మాయ పాత సంస్కారాలను తీసుకువచ్చినా కానీ ఇతరుల వస్తువుని ఎవరైనా తీసుకువచ్చి మీకు ఇస్తే ఏమి చేస్తారు? ఉంచుకుంటారా, స్వీకరిస్తారా, ఇది మాది కాదు, వారిది కనుక నేనెలా తీసుకుంటాను అని అనుకుంటారు కదా! అదేవిధంగా మాయ పాత సంస్కారాలను తీసుకువచ్చే రూపంలో వస్తే అవి మీ వస్తువులు కాదు కనుక ఇవి నావి కాదు, పరాయివి అనుకోండి. పరాయి వస్తువులను సంకల్పంలో కూడా మీవిగా భావించవచ్చా! భావించవచ్చా? పరాయి వస్తువులు తప్పక మోసాన్ని, దుఃఖాన్ని ఇస్తాయి. కనుక ఇలా ఆలోచించి ఆ పరాయి వస్తువులను వదిలేయండి లేదా విసిరేయండి అంటే బుద్ధి నుండి తీసేయండి. పరాయి సంస్కారాలను మీ బుద్ధిలో పెట్టుకోకండి, పెట్టుకుంటే అలజడి చేస్తూ ఉంటాయి. బ్రాహ్మణ జీవితంలో బాబా ఏమేమి ఇచ్చారో సదా గుర్తు పెట్టుకోండి. బ్రాహ్మణ జీవితం అంటే నా నిజ స్వభావం, సంస్కారం, వృత్తి, దృష్టి, స్మృతి ఏమిటి? అని గుర్తు పెట్టుకోండి. ఇవి నిజమైనవి, అవి పరాయివి. పరాయి వస్తువులు

Created by Universal Document Converter

ఇష్టంగా అనిపిస్తున్నాయా లేక మీ సొంత వస్తువులు ఇష్టమనిపిస్తున్నాయా? అవి రావణుని వస్తువులు ఇవి బాబా యొక్క వస్తువులు, మీకు ఏవి ఇష్టంగా అనిపిస్తున్నాయి? నా స్వభావమే అంత, నా సంస్కారమే అంత అని ఎప్పుడూ కూడా పొరపాటున కూడా సంకల్పంలోకి తీసుకురాకండి. ఏం చేయము, సంస్కారాలను తొలగించుకోవటం చాలా కష్టం అని అనకండి. అవి మీవి కానే కాదు, మరలా వాటిని నావి అని ఎందుకు అంటున్నారు? మీవి కానే కాదు, రావణుని వస్తువులను నావి అంటున్నారు. నావి అని మీ సొంతం చేసుకుంటున్నారు అందుకే ఆ సంస్కారాలు కూడా నన్ను తమవారిగా చేసుకున్నారు కనుక నేను మంచిగా వారికి మర్యాద చేయాలి అని అనుకుంటున్నాయి. నిజ సంస్కారాలను, స్వభావాలను ప్రత్యక్షం చేస్తే అవి స్వతహాగానే గుప్తం అయిపోతాయి. ఏం చేయాలో అర్థమైందా! ఇటువంటి హోలీ జరుపుకునేటందుకు వచ్చారు కదా!

వారు అంటారు ఈరోజు హోలీ అని, మరునాడు హోలీ అయిపోయింది అంటారు. కానీ మీరేమంటారు? మేము సదా సాంగత్యం అనే హోలీ జరుపుకుంటున్నాం మరియు పవిత్రంగా అయిపోయాం అని అంటారు. హోలీ జరుపుకుంటూ, జరుపుకుంటూ హోలీ (పవిత్రం) అయిపోయారు. హోలీ జరుపుకున్నారా లేక జరుపుకోవాలా? బ్రాహ్మణులుగా అయిన దగ్గర నుండి హోలీ జరుపుకుంటున్నారు. ఎందుకంటే సంగమయుగం అంతా ఉత్సవం జరుపుకునే సమయం. ప్రపంచం వారు అయితే ఎక్కువ ఖర్చు పెట్టి మజా జరుపుకుంటారు. కానీ మీరు సదా ప్రతి సెకను మజా జరుపుకునేవారు. ప్రతి సెకను నాట్యమాడుతూ పాడుతూ ఉంటారు. సదా సంతోషంలో నాట్యం చేస్తున్నారా? లేక సాంస్కృతిక కార్యక్రమాల సమయంలోనే నాట్యం చేస్తున్నారా? సదా నాట్యం చేస్తూ ఉంటున్నారు కదా! సదా బాబా యొక్క మహిమ మరియు మీ ప్రాప్తుల యొక్క పాటను పాడుకుంటూ ఉండండి. అందరికీ పాడటం వస్తుంది కదా! అందరూ పాడగలరా, అందరూ నాట్యం చేయగలరా? సదా నాట్యం చేయటం, పాడటం కష్టమా? సహజం మరియు సదా సహజంగా అనుభవం చేసుకుని సంపన్నంగా అవ్వవలసిందే. సంపన్నంగా అవుతామో, లేదో తెలియదు అని ఎప్పుడూ ఆలోచించకండి. ఈ బలహీన సంకల్పాన్ని రానివ్వకండి. అనేకసార్లు నేనే అయ్యాను మరియు నేనే అవ్వాలి అని సదా అనుకోండి. మంచిది.

**నలువైపుల ఉన్నటువంటి పరమాత్మ సాంగత్యం అనే రంగుల హోలీ జరుపుకునే శ్రేష్టాత్మలకు, సృష్టిచక్రంలో ఉన్నత పాత్రను అభినయించే శ్రేష్టాత్మలకు, సర్వాత్మల కంటే శ్రేష్ట, పవిత్ర ఆత్మలకు, సదా కంబైండ్‌గా ఉండే పదమాపద భాగ్యశాలి ఆత్మలకు, సదా సర్వుల కష్టాన్ని సహజంగా చేసే బ్రాహ్మణాత్మలకు, సదా క్రొత్త జన్మ యొక్క క్రొత్త స్వభావ సంస్కారాలలో, క్రొత్త ఉత్సాహ ఉల్లాసాలలో ఉంటూ ఎగిరేకళను అనుభవం చేసుకునే ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# అవ్యక్త సంవత్సరంలో లక్ష్యం మరియు లక్షణాలను సమానంగా తయారుచేసుకోండి .... 26-3-93

ఈరోజు నిరాకారి మరియు ఆకారి బాప్‌దాదా తన సర్వశ్రేష్ఠ బ్రాహ్మణాత్మలను ఆకారి రూపంలో మరియు సాకారిరూపంలో చూస్తున్నారు. ఆత్మలైన మీరందరు సాకారిరూపంలో బాబాకి ఎదురుగా ఉన్నారు మరియు ఆకారిరూపధారి పిల్లలు కూడ ఎదురుగా ఉన్నారు ఇద్దరినీ చూసి బాప్‌దాదా హర్షిస్తున్నారు. మేమందరం బాబా సమానంగా సాకారి నుండి ఆకారిగా మరియు ఆకారి నుండి నిరాకారి బాబా సమానంగా అవ్వాలి అని అందరి మనస్సులలో ఒకే సంకల్పం మరియు ఉల్లాసం ఉన్నాయి. బాప్‌దాదా అందరి యొక్క లక్ష్యము మరియు లక్షణాలను చూస్తున్నారు. ఏమి కనిపించింది?

ఎక్కువమందికి లక్ష్యం చాలా ధృడంగా ఉంది కానీ లక్షణాలు అప్పుడప్పుడు ధృఢంగా అప్పుడప్పుడు సాధారణంగా ఉన్నాయి. లక్ష్యం మరియు లక్షణాలలో సమానత రావటమే సమానంగా అయినదానికి గుర్తు. 99% లక్ష్యాన్ని ధారణ చేయటంలో కూడా కొద్ది మందే ఉన్నారు, మిగిలిన వారు నెంబర్‌వారీగా ఉన్నారు. కానీ సదా సహజంగా స్వతహా సంస్కారంగా లక్షణాలను ధారణ చేయటంలో 90% ఉన్నవారు తక్కువమంది ఉన్నారు మిగిలినవారు నెంబర్‌వారీగా ఉన్నారు. లక్ష్యం మరియు లక్షణాలలో తేడా ఉంది మరియు లక్షణాలను కూడా స్వతహా సంస్కారంగా చేసుకోవటంలో కూడా తేడా ఉంది. ఎందుకు? సమయాన్ని అనుసరించి, పరిస్థితి అనుసరించి, సమస్య అనుసరించి కొంతమంది పిల్లలు పురుషార్థం ద్వారా తమ లక్ష్యము మరియు లక్షణాలను సమానంగా తయారుచేసుకుంటున్నారు కూడా కానీ ఆ లక్షణాలు కూడా స్వతహా సంస్కారం అయిపోవాలి. ఈ విషయంలో ఇప్పుడు మరింత ధ్యాస పెట్టుకోవాలి. ఈ సంవత్సరాన్ని అవ్యక్తఫరిస్తా స్థితిలో స్థితులయ్యే సంవత్సరంగా జరుపుకుంటున్నారు. పిల్లల యొక్క ప్రేమ మరియు పురుషార్థం రెండింటిని చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు, ఓహో పిల్లలూ! ఓహో!! అని పాడుకుంటున్నారు. కానీ దీనితో పాటు ఇక ముందు పిల్లలందరి యొక్క లక్ష్యం మరియు లక్షణాలలో సమానత చూడాలనుకుంటున్నారు. మీరందరు కూడా ఇదే కోరుకుంటున్నారు కదా! బాబా కూడా కోరుకుంటున్నారు, మీరు కూడా కోరుకుంటున్నారు ఇక మధ్యలో ఏమి మిగిలి ఉంది? అది కూడా మీకు బాగా తెలుసు. పరస్పరం వర్క్‌షాప్ పెట్టుకుంటారు కదా!

లక్ష్యం మరియు లక్షణాలలో తేడా రావటానికి విశేషంగా బాప్‌దాదా ఒకే విషయాన్ని చూసారు. ఆకారి ఫరిస్తాగా లేదా నిరాకారిస్థితి స్వతహా సంస్కారంగా అవ్వాలి అంటే దానికి ముఖ్య ఆధారం నిరహంకారిగా అవ్వటం. అహంకారం అనేకరకాలుగా ఉంటుంది. అన్నింటికంటే విశేషంగా దేహాభిమానం అనే మాట వాడతారు కానీ దేహాభిమానం యొక్క విస్తారం చాలా ఉంది. ఒకటి, స్థూలరూపంలో ఉండే దేహాభిమానం అది పిల్లలు ఎవరిలో లేదు. స్వయం యొక్క దేహంపై, లేదా ఇతరుల యొక్క దేహంపై ఆకర్షణ ఉంటే అది కూడా దేహాభిమానం. కొంతమంది పిల్లలు దేహాభిమానం యొక్క ఈ స్థూలరూపంలో పాస్ అయిపోయారు, దేహ ఆకారంపై తగుల్పాటు లేదా అభిమానము స్థూలరూపంలో లేదు దీనితో పాటు దేహం యొక్క సంబంధాలతో, నా సంస్కారాలు విశేషమైనవి, బుద్ధి విశేషమైనది, నాలో విశేష గుణాలు ఉన్నాయి, విశేష కళలు,
Created by Universal Document Converter

విశేష శక్తులు ఉన్నాయి అని వాటి యొక్క అభిమానం అంటే అహంకారం, నషా, గర్వం ఉండటం సూక్ష్మ దేహాభిమానం. ఈ సూక్ష్మ అభిమానాలలో ఏ అభిమానం ఉన్నా సహజంగా మరియు స్వతహాగా ఆకారి ఫరిస్తాగా కాలేరు మరియు నిరాకారిగా కాలేరు ఎందుకంటే ఆకారి ఫరిస్తాలో కూడా దేహాభిమానం ఉండదు. ఫరిస్తా అంటే డబల్‌లైట్. దేహఅహంకారం నిరాకారిగా కానివ్వదు. ఈ సంవత్సరం అందరు మంచిగా ధ్యాస పెట్టుకున్నారు, ఉత్సాహ, ఉల్లాసాలు కూడా ఉన్నాయి, బాగా కోరుకుంటున్నారు కూడా కానీ ఇక ముందు దయచేసి మరింత ధ్యాస పెట్టుకోండి. ఏ రకమైన అభిమానం లేదా అహంకారం సహజస్వరూపం నుండి పురుషార్ధస్వరూపంగా చేయటంలేదు కదా? అని పరిశీలించుకోండి. సమయప్రమాణంగా, సేవాప్రమాణంగా అక్కడక్కడ బయటికి వచ్చే ఎటువంటి సూక్ష్మఅభిమానం అంశరూపంలో కూడా మిగిలి ఉండలేదు కదా? ఎందుకంటే అంశమాత్రంగా ఉన్నా కూడా సమయానికి మోసగిస్తుంది. అందువలన ఈ సంవత్సరం ఏదైతే లక్ష్యం పెట్టుకున్నారో ఆ లక్ష్యం సంపన్నం అవ్వాల్సిందే అని బాప్‌దాదా కోరుకుంటున్నారు.

ఒక్కొక్కరోజు విశేషంగా స్థూలరూపంలో ఆరోజు లేదా ఆ సమయంలో ఏ పొరపాటు చేయకపోయినా కానీ అప్పుడప్పుడు అనిపిస్తూ ఉంటుంది - ఈరోజు లేదా ఇప్పుడు ఏమైందో తెలియదు కానీ సంతోషం లేదు, ఈరోజు ఎందుకో ఒంటరితనంగా, నిరాశగా అనిపిస్తుంది, వ్యర్ధసంకల్పాల యొక్క అకస్మాత్తు తుఫాను ఎందుకు వస్తుందో అని అనుకుంటారు. అమృతవేళ కూడా లేచాం, క్లాస్ కూడా చేసాం, సేవ చేసాం, ఉద్యోగానికి వెళ్ళాం కానీ ఈరోజు ఇలా ఉంది ఎందుకు? కారణం ఏమిటి? అనుకుంటారు. స్థూలరూపాన్ని అయితే పరిశీలించుకుంటున్నారు, ఏ పొరపాటు చేయలేదు కదా అనుకుంటున్నారు కానీ సూక్ష్మ అభిమానం యొక్క స్వరూపం సూక్ష్మంగా అంశంలో వస్తుంది అందువలన ఏ పని చేయాలనిపించదు, వైరాగ్యంగా, ఉదాశీనంగా అనిపిస్తుంది. ఏకాంతంగా ఏదో స్థానానికి వెళ్ళిపోవాలనుకుంటారు లేదా నిద్రపోయి విశ్రాంతి తీసుకోవాలనుకుంటారు లేదా పరివారం నుండి కొద్ది సమయం దూరంగా వెళ్ళిపోవాలనుకుంటున్నారు ఈ అన్ని స్థితులకు కారణం - అంశం యొక్క అద్భుతం. అద్భుతం అనకండి, గొడవే అనండి. కనుక సంపూర్ణ నిరహంకారిగా అవ్వటం అంటే సహజంగా ఆకారి, నిరాకారిగా అవ్వటం. ఎప్పుడూ ఒకే దినచర్యలో నడవాలా, మార్పు కావాలి కదా అని మనస్సులో అప్పుడప్పుడు అనిపిస్తూ ఉంటుంది. అనుకోనప్పటికీ ఈ స్థితి వచ్చేస్తుంది కానీ ఎప్పుడైతే నిరహంకారిగా అయిపోతారో అప్పుడిక ఆకారి మరియు నిరాకారి స్థితి నుండి క్రిందికి రావాలనిపించదు. ఆ స్థితిలోనే లవలీనంగా అనుభవం చేసుకుంటారు. ఎందుకంటే మీ వాస్తవిక అనాదిస్థితి నిరాకారి. నిరాకారి ఆత్మ ఈ శరీరంలోకి ప్రవేశించింది. శరీరం ఆత్మలోకి ప్రవేశించలేదు, ఆత్మ శరీరంలోకి ప్రవేశించింది అంటే అనాది వాస్తవిక స్వరూపం నిరాకారి కదా లేక శరీరధారులా? శరీరాన్ని ఆధారంగా తీసుకున్నారు కానీ తీసుకున్నది ఎవరు? నిరాకారి ఆత్మ అయిన మీరు సాకారశరీరాన్ని ఆధారంగా తీసుకున్నారు అంటే వాస్తవికంగా మీరెవరు? ఆత్మా లేక శరీరమా? ఆత్మ. పక్కాయేనా? అయితే వాస్తవిక స్థితిలో స్థితులవ్వటం సహజమా? ఆధారం తీసుకున్న స్థితిలో స్థితులవ్వటం సహజమా? అహంకారం రావటానికి ద్వారా ఒక మాట అది ఏమిటి? నేను. ఎప్పుడైనా నేను అనే మాట వస్తే మీ వాస్తవిక స్వరూపాన్ని ఎదురుగా తెచ్చుకోండి నేనెవరు? నేను ఆత్మ లేదా ఫలానా, ఫలానియా? ఇతరులకు జ్ఞానం చెప్తారు కదా - నేను అనే మాట [illegible] మరియు నేను

Created by Universal Document Converter

అనే మాటే క్రిందికి తీసుకువచ్చేది. నేను అనటం ద్వారా వాస్తవిక నిరాకారి స్వరూపం గుర్తు రావాలి. ఇది స్వతహాగా అయిపోవాలి. ఈ మొదటి పాఠం సహజం కదా! నేను అని అనుకోగానే నిరాకారి స్వరూపం స్మృతిలోకి వచ్చేయాలి ఈ అలవాటు చేసుకోండి. నేను అని ఎన్నిసార్లు అంటారు! నేను ఇది చెప్పాను, నేను ఇది చేస్తాను, నేను ఇలా ఆలోచిస్తున్నాను... ఇలా అనేకసార్లు నేను అనే మాటను ఉపయోగిస్తారు. నిరాకారిగా లేదా ఆకారిగా అయ్యేటందుకు సహజవిధి ఏమిటంటే ఎప్పుడైతే నేను అనే మాట వాడతారో అప్పుడు వెంటనే మీ నిరాకారి వాస్తవిక స్వరూపం ఎదురుగా రావాలి. ఇది కష్టమా లేక సహజమా? లక్ష్యం మరియు లక్షణాలు సమానంగా అవ్వాలి కదా! దానికి యుక్తి ఇదే. నిరహంకారిగా అయ్యే సహజసాధనాన్ని ఉపయోగించి చూడండి. దేహాభిమానపు నేను అనేది సమాప్తి అయిపోవాలి ఎందుకంటే నేను అనే మాటే దేహఅహంకారంలోకి తీసుకువస్తుంది. నేను నిరాకారి ఆత్మ స్వరూపాన్ని అని స్మృతిలోకి తెచ్చుకుంటే ఆ నేను అనే మాటే దేహాభిమానానికి అతీతంగా తీసుకువెళ్తుంది. సరేనా? రోజంతటిలో తప్పక 25 - 30 సార్లు నేను అంటూ ఉంటారు. అనకపోయినా ఆలోచిస్తూనైనా ఉంటారు. నేను ఇది చేస్తాను, నేను ఇది చేయాలి ఇలా ప్లాన్ తయారు చేసుకుంటారు అంటే ఆలోచిస్తారు కదా! ఇన్నిసార్లు ఆత్మ స్వరూపం యొక్క స్మృతి వచ్చే అభ్యాసం చేస్తే అది మిమ్మల్ని ఏవిధంగా తయారుచేస్తుంది? నిరాకారిగా తయారుచేస్తుంది. నిరాకారియై ఆకారి ఫరిస్తాయై కర్మ చేసారు మరలా తిరిగి నిరాకారి అయిపోయారు. కర్మ సంబంధ స్వరూపంతో సంబంధంలోకి రండి. సంబంధాన్ని బంధనలోకి తెచ్చుకోకండి. దేహాభిమానంలోకి రావటం అంటే కర్మబంధనలోకి రావటం, దేహసంబంధంలోకి రావటం అంటే కర్మసంబంధంలోకి రావటం. రెండింటిలో తేడా ఉంది. దేహాన్ని ఆధారంగా తీసుకోవటం మరియు దేహానికి వశం అవ్వటం రెండింటికి తేడా ఉంది. ఫరిస్తా లేదా నిరాకారి అయిన ఆత్మ దేహాన్ని ఆధారంగా తీసుకుని సంబంధం ఉంచుకుంటుంది కానీ బంధనలోకి రాదు. నిరహంకారి, ఆకారిఫరిస్తా మరియు నిరాకారి స్థితి ద్వారా లక్ష్యము మరియు లక్షణాలు ఎంత వరకు సమానంగా అయ్యాయి? అనే ఫలితాన్ని ఈ సంవత్సరం బాప్‌దాదా చూస్తారు.

మహానతకు గుర్తు - నిర్మాణత. ఎంత నిర్మాణంగా ఉంటారో అంతగా స్వతహాగానే అందరి హృదయాలలో మహాన్‌గా ఉంటారు. నిర్మాణత లేకుండా సర్వుల పట్ల మాస్టర్ సుఖదాతగా కాలేరు. నిర్మాణత సహజంగానే నిరహంకారిగా తయారుచేస్తుంది. నిర్మాణత అనే బీజం ద్వారా మహానత యొక్క ఫలం స్వతహాగానే ప్రాప్తిస్తుంది. అందరి మనస్సుల నుండి ఆశీర్వాదాలను పొందే సహజసాధనం - నిర్మాణత. నిర్మాణ ఆత్మకు అందరి మనస్సులో ప్రేమపూర్వక స్థానాన్ని ఇప్పిస్తుంది. నిర్మాణత స్వతహాగానే మహిమాయోగ్యంగా తయారు చేస్తుంది. నిరహంకారిగా అయిన దానికి విశేషగుర్తు - నిర్మాణత. వృత్తిలో కూడా నిర్మాణత, దృష్టిలో కూడా నిర్మాణత, వాణిలో కూడా నిర్మాణత, సంబంధ, సంపర్కాలలో కూడా నిర్మాణత. నా వృత్తిలో ఇది లేదు కానీ మాట అనేసాను అనరు. వృత్తిలో ఏదైతే ఉంటుందో అదే దృష్టి ఉంటుంది, దృష్టిలో ఏదైతే ఉంటుందో అదే వాణిలో ఉంటుంది, వాణిలో ఏదైతే ఉంటుందో అదే సంబంధ, సంపర్కాలలోకి వస్తుంది. నాల్గింటిలో కూడా నిర్మాణత కావాలి. మూడింటిలో ఉండి ఒక దానిలో లేకపోతే అహంకారం వచ్చే అవకాశం ఉంటుంది. ఈ నాల్గింటిలో నిర్మాణత ఉన్నవారినే ఫరిస్తా అని అంటారు. బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారో మరియు మీరేమి కోరుకుంటున్నారో అర్థమైందా?

Created by Universal Document Converter

ఇద్దరు కోరుకునేది ఒకటే కానీ ఇప్పుడు చేయటం కూడా ఒకటిగా చేయాలి. మంచిది. ఇక ముందు సేవ కోసం ఏమేమి క్రొత్త ప్లాన్స్ తయారుచేస్తారు? కొన్ని తయారుచేసారు మరియు కొన్నింటిని తయారుచేయాలి. ఉపన్యాసం చెప్తాము, సంబంధ, సంపర్కాలను పెంచుతాము, చిన్న, పెద్ద కార్యక్రమాలు అయితే చేస్తాం అని ఆలోచిస్తున్నారు కానీ వర్తమాన సమయం యొక్క వేగాన్ని అనుసరించి సేవ యొక్క వేగం కూడా ఇప్పుడు తీవ్రంగా ఉండాలి అది ఎలా జరుగుతుంది? వాణీ ద్వారా సంబంధ, సంపర్కాల ద్వారా సేవ అయితే చేస్తూనే ఉన్నారు మనసాసేవ కూడా చేస్తున్నారు కానీ ఇప్పుడు కొద్ది సమయంలో ఎక్కువ సేవాసఫలత కావాలి. సఫలత అంటే ఫలితం. దానికి విధి ఏమిటంటే - వాచాతో పాటు మీ స్థితి మరియు స్థానం యొక్క తరంగాలను శక్తివంతంగా తయారుచేసుకోండి. మీ జడచిత్రాలు ఏమి సేవ చేస్తున్నాయి? తరంగాల ద్వారా ఎంతోమంది భక్తులను ప్రసన్నం చేస్తున్నాయి. డబల్ విదేశీయులు మందిరాన్ని చూసారా? మీ మందిరమే కదా? లేక కేవలం భారతీయుల మందిరమేనా? మీ చిత్రం సేవ చేస్తుంది. అదేవిధంగా వాణీ ద్వారా కూడా చేయండి కానీ ఇప్పుడు వాణీతో పాటు తరంగాలు కూడా ఉండే ప్లాన్ చేసుకోండి. వాణీ మరియు వైబ్రేషన్ రెండూ పని చేసే విధిని తయారుచేయండి. వైబ్రేషన్ అనేది చాలా కాలం ఉంటుంది. వాణీ ద్వారా విన్నది అప్పుడప్పుడు కొంతమంది మర్చిపోతుంటారు కూడా కానీ వైబ్రేషన్ యొక్క ముద్ర చాలా సమయం ఉంటుంది. మీ జీవితంలో మీకు కూడా అనుభవం ఉంటుంది కదా - ఎవరిపైనైనా మీ మనస్సులో లేదా బుద్ధిలో వ్యతిరేక వైబ్రేషన్ ఉండిపోతే అది ఎంత సమయం వరకు ఉంటుంది? ఆ తరంగాలు లోపల ఉండిపోతాయి కదా! మాటనైతే ఆ సమయంలోనే మర్చిపోతారు కానీ మనస్సు మరియు బుద్ధిలో తరంగాల రూపంలో ముద్ర పడిపోతుంది. ఆ తరంగాలకు వశమై ఆ వ్యక్తితో ఎంత సమయం వ్యవహారంలోకి వస్తారు! మంచిదైనా, చెడ్డదైనా కానీ వైబ్రేషన్ అనేది కష్టంగా తొలగుతుంది.

కానీ ఈ ఆత్మిక వైబ్రేషన్స్ వ్యాపింపచేయాలంటే మీ మనస్సు మరియు బుద్ధిలో వ్యర్థ వైబ్రేషన్స్ సమాప్తి చేయాలి అప్పుడే ఆత్మిక వైబ్రేషన్స్ వ్యాపింపచేయగలరు. ఎవరి గురించి అయినా వ్యర్థవైబ్రేషన్స్ ధారణ చేస్తే ఆత్మిక వైబ్రేషన్స్ పంపించలేరు. వ్యర్థతరంగాలు ఆత్మిక తరంగాల ముందు గోడవలె అయిపోతాయి. సూర్యుడు ఎంత ప్రకాశమైనా కానీ ఎదురుగా గోడ అడ్డు వస్తే, మేఘాలు వస్తే సూర్యుని ప్రకాశాన్ని ప్రజల్వితం కానివ్వవు అదేవిధంగా పక్కా అయిన గట్టి వైబ్రేషన్స్ గోడ వంటివి, తేలికపాటి వైబ్రేషన్స్ మేఘాల వంటివి. ఇవి ఆత్మిక తరంగాలను ఆత్మల వరకు చేరనివ్వవు. సముద్రంలో జాలం వేసి అనేక వస్తువులను ఒక్కసారే పట్టుకున్నట్లు మీరు ఎక్కడైనా జాలం వేసి అనేకులను మీ వారిగా చేసుకుంటున్నారు. తరంగాలనేవి ఒకే సమయంలో అనేక ఆత్మలను ఆకర్షించగలవు. తరంగాలు వాయుమండలాన్ని తయారుచేస్తాయి కనుక ఇక ముందు సేవలో వృత్తి ద్వారా ఆత్మికవైబ్రేషన్స్‌తో పాటు సేవ చేయండి అప్పుడు సేవ వేగంగా జరుగుతుంది. వైబ్రేషన్ మరియు వాయుమండలంతో పాటు వాణీ ద్వారా సేవ చేస్తే ఒకే సమయంలో అనేకాత్మల కళ్యాణం చేయగలరు.

ఇక ముందు కార్యక్రమాల కోసం తయారైన వేదిక యొక్క ప్రయోగాన్ని ఎక్కువ చేయండి మరింత పెంచండి. సంపర్కంలోని వారి ద్వారా ఈ సహయోగం తీసుకుని సేవావృద్ధిని పొందగలరు. సహయోగుల ద్వారా సహయోగాన్ని ఏదోక విధితో పెంచండి అలా పాటు సేవలో సహయోగిగా

Created by Universal Document Converter

అవ్వటం ద్వారా స్వతహాగానే సహజయోగిగా అయిపోతారు. కొంతమంది డైరెక్ట్‌గా సహజయోగిగా అవ్వరు కానీ అటువంటి వారి నుండి సహయోగం తీసుకుంటూ ఉండండి వారిని సహయోగిగా చేస్తూ ఉండండి అలా సహయోగంలో ముందుకు వెళ్తూ, వెళ్తూ ఆ సహయోగమే వారిని యోగిగా చేస్తుంది కనుక సహయోగి ఆత్మలను వేదికపైకి తీసుకురండి, వారి యొక్క సహయోగాన్ని సఫలం చేయండి. ఏమి చేయాలో అర్ధమైందా? ఒక ఆత్మ అయినా కానీ సహయోగిగా అయితే ఆ సహయోగం ఇవ్వటం ద్వారా మరియు సహయోగం తీసుకోవటం ద్వారా వారికి వచ్చే ప్రత్యక్ష ఆశీర్వాదాల ద్వారా వారు సహజంగా ముందుకు వెళ్తారు మరియు అనేకుల సేవకు నిమిత్తం అవుతారు.

దానితో పాటు ఈ సంవత్సరంలో నెలవారీ కార్యక్రమాలు నిర్ణయించుకోండి. కొన్ని నెలలు విశేషంగా స్వపురుషార్ధం కోసం లేదా శ్రేష్ఠశక్తిని ధారణ చేసే అభ్యాసం కోసం పెట్టుకోండి దానినే మీరు తపస్సు లేదా బట్టీ అంటారు. ప్రతి ఒక్క దేశం వారు సీజన్‌ని బట్టి రెండు, రెండు నెలలు నిర్ణయించుకోండి. రెండు నెలలు తపస్సుకి, రెండు నెలలు చిన్నచిన్న సేవలకి, రెండు నెలలు పెద్ద సేవలకి అలా నిర్ణయించుకోండి అంతేకానీ 12 నెలలు సేవలోనే బిజీ అయిపోయి స్వ ఉన్నతికి తక్కువ సమయం ఉండేలా ఉండకూడదు. కొన్ని దేశాల యొక్క సీజన్‌ని బట్టి కొన్ని కొన్ని సమయాలలో బయటికి వెళ్ళి సేవ చేయలేరు అటువంటి సమయాన్ని విశేషంగా మీ ఉన్నతి కోసం ఉపయోగించుకోండి. సంవత్సరమంతా సేవ చేయండి అన్నా చేయలేరు, సంవత్సరమంతా కేవలం తపస్సే చేయండి అన్నా చేయలేరు అందువలన రెండింటినీ వెనువెంట లక్ష్యంతో ఉంచుకుంటూ మీ స్థానాన్ని బట్టి నిర్ణయించుకోండి కానీ దానిలో సేవ మరియు స్వఉన్నతి రెండు వెనువెంట ఉండాలి.

మంచిది, ఈ సంవత్సరం సీజన్ సమాప్తి అయ్యింది, సమాప్తికి ఏం చేస్తారు? సమాప్తిలో సమారోహం చేస్తారు. ఆధ్యాత్మిక విషయాలలో అయితే స్వాహా చేస్తారు. సమారోహం అయితే నిన్న చేసుకున్నారు ( నిన్న 10 సంవత్సరాల నుండి ఉన్న పాత డబల్ విదేశీ అన్నయ్యలు, అక్కయ్యల సమారోహం జరిగింది) చూసినవారు కూడా జరుపుకున్నారా? లేక కేవలం కూర్చున్న 10 సంవత్సరాల వారే జరుపుకున్నారా? 10 సంవత్సరాల నుంచి ఉన్నవారే జరుపుకున్నారా? అందరూ జరుపుకున్నారు కదా! అయితే ఇప్పుడు స్వాహా ఏమి చేస్తారు? విశేషంగా ఒక విషయాన్ని మనస్సు, బుద్ధితో స్వాహా చేయండి, వాచాతో కాదు, కేవలం చదివేయటం కాదు, మనస్సు, బుద్ధితో స్వాహా చేయండి అప్పుడు చూడండి, స్వ మరియు సేవలో ఎంత తీవ్రగతి ఉంటుందో! ఈనాటి పరిస్థితులను బట్టి ఏ ఆత్మ పట్ల అయినా కానీ వ్యర్ధవైబ్రేషన్‌ని స్వాహా చేయండి. స్వాహా చేయగలరా? లేక కొద్దికొద్దిగా ఉంటుందా? వారు ఉన్నదే అలాగా అయినప్పుడు అవే తరంగాలు ఉంటాయి కదా అనుకోకండి. వారు ఎలా ఉన్నా కానీ మీరు చెడు తరంగాలను మార్చుకుని మంచి తరంగాలను పెట్టుకుంటే ఆ ఆత్మ కూడా చెడు నుండి మంచిలోకి వచ్చేస్తుంది మరియు రావల్సిందే ఎందుకంటే ఎప్పటి వరకు ఈ వ్యర్ధవైబ్రేషన్స్ మనస్సు, బుద్ధిలో ఉంటాయో అప్పటి వరకు తీవ్రగతి యొక్క సేవ చేయలేరు.

వృత్తి ద్వారా ఆత్మికతరంగాలను వ్యాపింపచేయాలి, వృత్తి అనేది రాకెట్ లాంటిది ఇక్కడ కూర్చుని ఉండగానే ఎక్కడికి కావాలంటే అక్కడికి, ఎంత శక్తిశాలిగా కావాలంటే అంత శక్తిశాలిగా

Created by Universal Document Converter

పరివర్తన చేయగలదు, ఇది ఆత్మిక రాకెట్. ఎంత మందిని ఎక్కడి వరకు చేర్చాలంటే అక్కడి వరకు చేర్చవచ్చు. శక్తిశాలి వృత్తి ద్వారా తరంగాలను, తరంగాల ద్వారా వాయుమండలాన్ని తయారుచేయవచ్చు. వాస్తవానికి వారు తప్పు అయినా ఆ తప్పుని మీరు ధారణ చేయకండి. తప్పుని మీరెందుకు ధారణ చేస్తున్నారు? అది శ్రీమతమా?అర్థం చేసుకోవటం వేరే విషయం జ్ఞానసాగరులుగా అవ్వండి కానీ జ్ఞానసాగరులతో పాటు శక్తివంతంగా కూడా అయ్యి దానిని సమాప్తి చేయండి. అర్థం చేసుకోవటం వేరే విషయం, దానిని నింపుకోవటం వేరే విషయం మరియు దానిని సమాప్తి చేయటం మరో విషయం. వీరు తప్పు, వీరు ఒప్పు, వీరు ఇలా ఉన్నారు అని అర్థం చేసుకోండి కానీ లోపల ఉంచుకోకండి. లోపల నింపుకోవటం వస్తుంది కానీ సమాప్తి చేయటం రావటంలేదు. జ్ఞానము అంటే తెలివి. తెలివైనవారు అంటే అర్థం చేసుకోవటం రావాలి, తొలగించటం కూడా రావాలి, పరివర్తన చేయటం కూడా రావాలి.

ఈ సంవత్సరం మనస్సు మరియు బుద్ధిని వ్యర్థం నుండి పూర్తిగా ఫ్రీగా ఉంచండి, ఈ వ్యర్థమే తీవ్రవేగం నుండి సాధారణ వేగంలోకి తీసుకువస్తుంది అందువలన దీని యొక్క సమాప్తి సమారోహం చేయండి అంటే స్వాహా చేయండి, పూర్తి స్వచ్ఛంగా ఉండాలి.ఎటువంటి వారైనా కానీ క్షమించండి.శుభభావన గల వృత్తి ద్వారా శుభతరంగాలను ధారణ చేయండి.ఎందుకంటే ఈ వృత్తి మరియు తరంగాలే ఇక ముందు సేవను పెంచుతాయి అప్పుడే త్వరత్వరగా తక్కువలో తక్కువ 9 లక్షల మందిని తయారుచేయగలరు.ఏమి స్వాహా చేయాలో అర్థమైందా? వ్యర్థవృత్తిని, వ్యర్థతరంగాలను స్వాహా చేయండి, అప్పుడు చూడండి, సహజయోగిగా మరియు స్వతహాగానే ఫరిస్తాగా అయిపోతారు. ఈ అనుభవంపై పరస్పరం సంభాషించుకోండి.ఎలా అవుతుంది అనకండి, ఇలా అవుతుంది అనండి, మంచిది.

దేశవిదేశాలలోని అనేకమంది పిల్లల నుండి తమ విజయం గురించి, పురుషార్థం గురించి, స్నేహంతో, రకరకాల ఉత్సవాల గురించి ఉత్తరాలు, కార్డులు చాలా వచ్చాయి. స్నేహ బహుమతులు కూడా చాలా వచ్చాయి. ఏ పిల్లలైతే స్నేహంతో ప్రియస్మృతులు, బహుమతులు పంపారో ఆ పిల్లలందరికీ బాప్‌దాదా ప్రియస్మృతులు, కోటానుకోట్ల రెట్లు స్నేహాన్ని బహుమతిగా స్వీకరించండి. బాప్‌దాదా దగ్గరకి అందరి మనస్సుల యొక్క సంకల్పాలు మరియు హృదయపూర్వక ప్రేమ అన్నీ చేరుకున్నాయి.సందేశి అయ్యి తీసుకువచ్చారు కనుక తిరుగు జవాబుగా ఈ ప్రియస్మృతులను సందేశి అయ్యి అందరికీ చేర్చండి. పిల్లలందరూ దూరంగా కూర్చుని కూడా మనస్సుతో సమీపంగా ఉన్నారు మరియు తండ్రిని అధికారికంగా సహయోగం అడుగుతున్నారో లేదా సహయోగం గురించి చెప్తున్నారో అటువంటి అధికారి పిల్లలకు సహయోగం యొక్క అధికారం ప్రాప్తిస్తుంది మరియు అంతిమం వరకు ప్రాప్తించవలసిందే. ఎదురుగా ఉన్నా కానీ, దూరంగా ఉంటూ కూడా ఎదురుగా ఉన్నా కానీ పిల్లలందరికీ బాబా యొక్క స్నేహం, సహయోగం, సర్వశక్తుల అధికారం తప్పక ప్రాప్తిస్తుంది. అందువలన ఎవరూ ఎప్పుడూ బలహీనం అవ్వకండి, మనస్సుని బలహీనం చేసుకోకండి, పురుషార్థంలో సాధారణ పురుషార్థిగా కాకండి. బాబా మీతో కంబైండ్‌గా ఉన్నారు. అందువలన ఉత్సాహ ఉల్లాసాలతో ముందుకి వెళ్తూ ఉండండి. బలహీనతను, మనస్సుని బలహీనం చేసుకోవడాన్ని బాబాకి అర్పించేయండి, మీ దగ్గర ఉంచుకోకండి. మీ దగ్గర కేవలం ఉత్సాహ ఉల్లాసాలను మాత్రమే ఉంచుకోండి. పనికిరాని వస్తువులను దగ్గర ఎందుకు ఉంచుకున్నారు.

Created by Universal Document Converter

అందువలన సదా ఉత్సాహ ఉల్లాసాలతో నాట్యం చేస్తూ ఉండండి, పాడుతూ ఉండండి, బ్రహ్మభోజనం తింటూ ఉండండి. సదా ఫరిస్తా అంటే దేహాభిమానానికి అతీతంగా, నిరహంకారిగా, దేహ అహంకారం నుండి అతీతంగా మరియు బాబాకి ప్రియంగా ఉండండి.

నేను నిరాకారిని అని సదా స్వయం మాటిమాటికీ వాస్తవిక స్వరూపం యొక్క నషాలో మరియు నిశ్చయంలో ఎగిరేవారికి, సదా నిర్మానత ద్వారా మహానత యొక్క ప్రాప్తిని అనుభవం చేసుకునే ఆత్మలకు, ఈవిధమైన నిర్మాన మరియు మహాన్ ఆత్మలకు, సదా ఆకారి నిరాకారి స్థితిని సహజంగా మరియు స్వతహాగా తయారు చేసుకునే శ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క చాలా చాలా చాలా ప్రియస్మృతులు మరియు నమస్తే.

## నిశ్చయబుద్ధిభవ! అమరభవ! .... 23-4-93

**సిల్వర్‌జూబ్లీకి వచ్చిన పాత అన్నయ్యలు, అక్కయ్యల స్నేహ ఆహ్వానం మేరకు అవ్యక్త బాప్‌దాదా పిల్లల సభలోకి వచ్చారు మరియు మధుర దృష్టినిస్తూ అన్నారు-**

ఈరోజు బాప్‌దాదా అతి స్నేహి, ఆది నుండి యజ్ఞస్థాపనకు సహయోగి, వచ్చినటువంటి అనేక రకాల భిన్న భిన్న సమస్యల పరీక్షలో నిశ్చయబుద్ధి విజయీ అయ్యి దాటే ఆది స్నేహి, సహయోగి, స్థిరమైన, అచంచల ఆత్మలను కలుసుకునేటందుకు వచ్చారు. నిశ్చయం అనే సబ్జక్టులో పాస్ అయ్యి నడుస్తున్న పిల్లల దగ్గరికి వచ్చారు. ఆ నిశ్చయబుద్ధియే ఈ పాతజీవితంలో లేదా రాబోయే జీవితంలో కూడా విజయాన్ని అనుభవం చేయిస్తూ ఉంటుంది. నిశ్చయం అమరభవ! అనే వరదానం సదా వెంట ఉండాలి. ఈరోజు విశేషంగా చాలాకాలం యొక్క అనుభవీ వృద్ధ ఆత్మల యొక్క స్మృతి మరియు స్నేహం యొక్క బంధనకి బంధించబడి బాబా వచ్చారు. నిశ్చయానికి శుభాకాంక్షలు.

ఒకవైపు యజ్ఞం అంటే పాండవుల కోటకు పునాది అయిన ఆత్మలందరు కూడా ఎదురుగా ఉన్నారు మరియు రెండవవైపు అనుభవీ ఆదిఆత్మలైన మీరు ఈ పాండవుల కోటకు యొక్క గోడకు మొదటి ఇటుకలు. పునాది అయినవారు కూడా ఎదురుగా ఉన్నారు మరియు ఎవరి ఆధారంగా ఈ కోట గట్టిగా అయ్యి విశ్వానికి ఛత్రఛాయగా అయ్యిందో అటువంటి ఆది ఇటుకలు అయిన వారు కూడా ఎదురుగా ఉన్నారు. ఎలా అయితే బాబా పిల్లల స్నేహంలో అలాగే! చిత్తం! అంటూ మీ ఆజ్ఞను అంగీకరించారో అదేవిధంగా సదా బాప్‌దాదా మరియు నిమిత్తాత్మల శ్రీమతం లేదా సలహాను సదా అలాగే అంటూ ఉండాలి. ఎప్పుడు కూడా వ్యర్ధ మన్మతాన్ని లేదా పరమతాన్ని కలపకూడదు. హాజరుగా ఉన్న ప్రభువుని తెలుసుకుని శ్రీమతానుసారంగా ఎగురుతూ ఉండండి. అర్ధమైందా? మంచిది. (ఈవిధంగా అరగంట తర్వాత ప్రియమైన బాప్‌దాదా చేయి ఊపుతూ పిల్లలందరి నుండి వీడ్కోలు తీసుకున్నారు)

Created by Universal Document Converter

అందువలన సదా ఉత్సాహ ఉల్లాసాలతో నాట్యం చేస్తూ ఉండండి, పాడుతూ ఉండండి, బ్రహ్మభోజనం తింటూ ఉండండి. సదా ఫరిస్తా అంటే దేహాభిమానానికి అతీతంగా, నిరహంకారిగా, దేహ అహంకారం నుండి అతీతంగా మరియు బాబాకి ప్రియంగా ఉండండి.

నేను నిరాకారిని అని సదా స్వయం మాటిమాటికీ వాస్తవిక స్వరూపం యొక్క నషాలో మరియు నిశ్చయంలో ఎగిరేవారికి, సదా నిర్మానత ద్వారా మహానత యొక్క ప్రాప్తిని అనుభవం చేసుకునే ఆత్మలకు, ఈవిధమైన నిర్మాన మరియు మహాన్ ఆత్మలకు, సదా ఆకారి నిరాకారి స్థితిని సహజంగా మరియు స్వతహాగా తయారు చేసుకునే శ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క చాలా చాలా చాలా ప్రియస్మృతులు మరియు నమస్తే.

## నిశ్చయబుద్ధిభవ! అమరభవ! .... 23-4-93

**సిల్వర్‌జూబ్లీకి వచ్చిన పాత అన్నయ్యలు, అక్కయ్యల స్నేహ ఆహ్వానం మేరకు అవ్యక్త బాప్‌దాదా పిల్లల సభలోకి వచ్చారు మరియు మధుర దృష్టినిస్తూ అన్నారు-**

ఈరోజు బాప్‌దాదా అతి స్నేహి, ఆది నుండి యజ్ఞస్థాపనకు సహయోగి, వచ్చినటువంటి అనేక రకాల భిన్న భిన్న సమస్యల పరీక్షలో నిశ్చయబుద్ధి విజయీ అయ్యి దాటే ఆది స్నేహి, సహయోగి, స్థిరమైన, అచంచల ఆత్మలను కలుసుకునేటందుకు వచ్చారు. నిశ్చయం అనే సబ్జక్టులో పాస్ అయ్యి నడుస్తున్న పిల్లల దగ్గరికి వచ్చారు. ఆ నిశ్చయబుద్ధియే ఈ పాతజీవితంలో లేదా రాబోయే జీవితంలో కూడా విజయాన్ని అనుభవం చేయిస్తూ ఉంటుంది. నిశ్చయం అమరభవ! అనే వరదానం సదా వెంట ఉండాలి. ఈరోజు విశేషంగా చాలాకాలం యొక్క అనుభవీ వృద్ధ ఆత్మల యొక్క స్మృతి మరియు స్నేహం యొక్క బంధనకి బంధించబడి బాబా వచ్చారు. నిశ్చయానికి శుభాకాంక్షలు.

ఒకవైపు యజ్ఞం అంటే పాండవుల కోటకు పునాది అయిన ఆత్మలందరు కూడా ఎదురుగా ఉన్నారు మరియు రెండవవైపు అనుభవీ ఆదిఆత్మలైన మీరు ఈ పాండవుల కోటకు యొక్క గోడకు మొదటి ఇటుకలు. పునాది అయినవారు కూడా ఎదురుగా ఉన్నారు మరియు ఎవరి ఆధారంగా ఈ కోట గట్టిగా అయ్యి విశ్వానికి ఛత్రఛాయగా అయ్యిందో అటువంటి ఆది ఇటుకలు అయిన వారు కూడా ఎదురుగా ఉన్నారు. ఎలా అయితే బాబా పిల్లల స్నేహంలో అలాగే! చిత్తం! అంటూ మీ ఆజ్ఞను అంగీకరించారో అదేవిధంగా సదా బాప్‌దాదా మరియు నిమిత్తాత్మల శ్రీమతం లేదా సలహాను సదా అలాగే అంటూ ఉండాలి. ఎప్పుడు కూడా వ్యర్ధ మన్మతాన్ని లేదా పరమతాన్ని కలపకూడదు. హాజరుగా ఉన్న ప్రభువుని తెలుసుకుని శ్రీమతానుసారంగా ఎగురుతూ ఉండండి. అర్ధమైందా? మంచిది. (ఈవిధంగా అరగంట తర్వాత ప్రియమైన బాప్‌దాదా చేయి ఊపుతూ పిల్లలందరి నుండి వీడ్కోలు తీసుకున్నారు)

Created by Universal Document Converter

# సంగమయుగి రాజకుమారుల నుండి భవిష్య విశ్వరాజ్యాధికారులు .... 18-11-93

స్నేహసాగరుడైన అవ్యక్త బాప్‌దాదా తన స్నేహి రాజాబిడ్డలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు పిల్లలందరి మనోభిరాముడైన బాబా నలువైపుల ఉన్న తన రాజాబిడ్డలందరినీ చూస్తున్నారు. ప్రతి ఒక బిడ్డ మనోభిరాముని యొక్క లాలనకు పాత్రులు. ఈ దివ్య లాలన, పరమాత్మ లాలన కోట్లలో కొద్దిమంది భాగ్యవాన్ ఆత్మలకు మాత్రమే లభిస్తుంది. అనేక జన్మల నుండి ఆత్మల లాలన లేదా మహానాత్మల లాలన అనుభవం చేసుకున్నారు. ఇప్పుడు ఈ ఒక్క అలౌకిక జన్మలోనే పరమాత్మ ప్రేమ లేదా లాలన అనుభవం చేసుకుంటున్నారు. ఈ దివ్య లాలన ద్వారా రాజాబిడ్డలుగా అయ్యారు. అందువలన మనోభిరాముడైన బాబాకి కూడా అలౌకిక గర్వం ఉంది నా ప్రతి బిడ్డ రాజాబిడ్డ అని. రాజులే కదా? ప్రజలు కాదు కదా? అందరు మీ టైటిల్ ఏమి చెప్తారు? రాజయోగి. అందరు రాజయోగులేనా లేదా ఎవరైనా ప్రజాయోగులు కూడా ఉన్నారా? అందరు రాజయోగులైపోతే ప్రజలు ఎక్కడి నుండి వస్తారు? రాజ్యం ఎవరిపై చేస్తారు? ప్రజలు కావాలి కదా? మరయితే ఆ ప్రజాయోగులు ఎప్పుడు వస్తారు? రాజాబిడ్డలు అంటే ఇప్పుడు కూడా రాజులు మరియు భవిష్యత్తులో కూడా రాజులు. డబల్ రాజ్యం. కేవలం భవిష్య రాజ్యమే కాదు, భవిష్యత్తు కంటే ముందు ఇప్పుడు స్వరాజ్యాధికారులుగా అయ్యారు. మీ స్వరాజ్యం యొక్క కార్యవ్యవహారాలను పరిశీలించు కుంటున్నారా? ఒకే రాజ్యం, ఒకే ధర్మం, సుఖము, శాంతి, సంపత్తితో సంపన్నరాజ్యం అని భవిష్య రాజ్యం గురించి మహిమ చేస్తారు కదా! అదేవిధంగా ఓ స్వరాజ్యాధికారి రాజులూ! స్వరాజ్యం యొక్క రాజ్యంలో కూడా ఈ అన్ని విషయాలు సదా ఉంటున్నాయా?

ఒకే రాజ్యం అంటే సదా రాజ్యం అంతటిపై అంటే కర్మేంద్రియాలు అన్నింటిపై ఆత్మ అయిన మీ రాజ్యం ఉంటుందా లేక మధ్యమధ్యలో స్వరాజ్యానికి బదులు పరరాజ్యం అధికారం చేయటం లేదు కదా! పరరాజ్యం అంటే మాయారాజ్యం. పరరాజ్యానికి గుర్తు - పరాధీనం అయిపోతారు. స్వరాజ్యానికి గుర్తు - సదా శ్రేష్టఅధికారాన్ని అనుభవం చేసుకుంటారు. పరరాజ్యం పరాధీనంగా, పరవశం చేసేస్తుంది. ఎప్పుడైనా ఏ ఇతర రాజు అయినా ఏ రాజ్యంపైన అయినా అధికారాన్ని పొందితే మొదట ఆ రాజ్యం యొక్క రాజునే బందీగా చేస్తారు అంటే పరాదీనం చేస్తారు. కనుక ఒకే రాజ్యం ఉందా? అని పరిశీలన చేసుకోండి. లేదా మధ్యమధ్యలో మాయా రాజ్యాధికారి, స్వరాజ్యాధికారి రాజులైన మిమ్మల్ని లేదా మీ కర్మేంద్రియాల రూపి కార్య వ్యవహారకులను పరవశం చేసుకోవటంలేదు కదా? ఒకే రాజ్యం ఉందా లేదా రెండు రాజ్యాలు ఉన్నాయా? స్వరాజ్యాధికారులైన మీ నియమానుసారంగా, ఆజ్ఞ ప్రకారంగా రాజ్యం నడుస్తుందా లేదా మధ్యమధ్యలో మాయ యొక్క ఆజ్ఞ కూడా నడుస్తుందా?

దీనితో పాటు ఒకే ధర్మం. ధర్మం అంటే ధారణ. స్వరాజ్యం యొక్క ఒకే ధర్మం లేదా ధారణ ఏమిటి? "పవిత్రత". మనసా, వాచా, కర్మణా, సంబంధ, సంపర్కాలు అన్ని రకాలుగా పవిత్రత ఉండాలి దీనినే ఒకే ధర్మం అంటే ఒకే ధారణ అని అంటారు. స్వప్నమాత్రంగా లేదా సంకల్పమాత్రంగా కూడా అపవిత్రత అంటే రెండవధర్మం ఉండకూడదు. ఎందుకంటే ఎక్కడ

Created by Universal Document Converter

పవిత్రత ఉంటుందో అక్కడ అపవిత్రత అంటే వ్యర్థం లేదా వికల్పాలు నామమాత్రంగా కూడా ఉండవు. ఈవిధమైన సమర్థ చక్రవర్తిగా అయ్యారా? లేదా బలహీన రాజులా? లేదా అప్పుడప్పుడు బలహీనంగా, అప్పుడప్పుడు సమర్థ చక్రవర్తులుగా ఉంటున్నారా? ఎటువంటి రాజులు? ఇప్పటి ఈ ఒక్క చిన్న జన్మలోనే రాజ్యం నడిపించలేకపోతే 21 జన్మల రాజ్యాధికారాన్ని ఎలా పొందుతారు? సంస్కారం ఇప్పుడు నిండుతుంది. ఇప్పటి శ్రేష్టసంస్కారాల ద్వారానే భవిష్య ప్రపంచం తయారవుతుంది. ఇప్పటి ఒకే రాజ్యం, ఒకే ధర్మం యొక్క సంస్కారం భవిష్య ప్రపంచానికి పునాది.

పరిశీలన చేసుకోండి - సుఖము, శాంతి, సంపత్తి అంటే సదా హద్దులోని ప్రాప్తుల ఆధారంగా సుఖం ఉందా లేదా ఆత్మిక అతీంద్రియసుఖ సంపన్న, పరమాత్మ సుఖమయ రాజ్యం ఉందా? అని. సాధనాలు లేదా సౌకర్యాలు లేదా గౌరవం ఆధారంగా సుఖం యొక్క అనుభూతి ఉందా లేదా పరమాత్మ అధారంగా లభించిన అతీంద్రియ సుఖమయ రాజ్యం ఉందా? అదేవిధంగా అఖండశాంతి అంటే ఏ రకమైన అశాంతి పరిస్థితి అఖండ శాంతిని ఖండితం చేయటంలేదు కదా? అశాంతి యొక్క తుఫాను చిన్నది అయినా, పెద్దది అయినా కానీ స్వరాజ్యాదికారికి తుఫాను కూడా అనుభవీగా చేసేటందుకు, ఎగిరేకళ యొక్క కానుకగా అయిపోతాయి, తుఫాను కూడా సహాయం (లిఫ్ట్) చేసే బహుమతి (గిఫ్ట్) అయిపోతుంది. దీనినే అఖండశాంతి అంటారు. మరయితే అఖండ శాంతిమయ రాజ్యం ఉందా? అని పరిశీలించుకోండి.

అలాగే సంపత్తి అంటే స్వరాజ్యం యొక్క సంపత్తి ఏమిటంటే జ్ఞానము, గుణాలు మరియు శక్తులు. ఈ సర్వ సంపత్తులతో సంపన్నం అయిన స్వరాజ్యాధికారులేనా? సంపన్నతకు గుర్తు - సంపన్నత అంటే సదా సంతుష్టత, అప్రాప్తి యొక్క గుర్తులు ఉండవు. హద్దులోని కోరికలతో అవిద్యగా ఉంటారు వీరినే సంపత్తివంతులు అని అంటారు. రాజు అంటేనే దాత అని అర్థం. ఒకవేళ హద్దులోని ప్రాప్తి కావాలనే కోరిక వస్తే అప్పుడు వారు రాజుకి బదులు బికారి అనగా అడిగేవారుగా అయిపోతారు. అందువలన మీ స్వరాజ్యాధికారాన్ని బాగా పరిశీలించుకోండి - నా స్వరాజ్యం ఒకే రాజ్యం, ఒకే ధర్మంతో, సుఖము,శాంతి సంపన్నంగా తయారైందా? అని. లేక ఇప్పటికీ తయారవుతూ ఉందా? రాజుగా తయారవుతూ ఉన్నప్పుడు, రాజ్యాధికారి స్థితి లేకపోతే ఆ సమయంలో మీరు ఎవరు? ప్రజలుగా అవుతారా లేక ప్రజలు కాదు, రాజూ కాదా? మధ్యరకంగా ఉండిపోతారా? ఇప్పుడు మధ్యరకంగా ఉండకండి. అంతిమంలో తయారైపోతాము అని కూడా అనుకోకండి. చాలా సమయం యొక్క రాజ్యభాగ్యం పొందాలంటే చాలా సమయం స్వరాజ్యాధికారిగా అవ్వాలి. చాలా సమయం యొక్క స్వరాజ్యం యొక్క ఫలమే చాలా సమయం యొక్క రాజ్యాన్ని ఇస్తుంది. పూర్తి సమయం యొక్క రాజ్యాదికారి అవ్వడానికి ఆధారం - వర్తమాన సదాకాలిక స్వరాజ్యం అర్థమైందా? ఎప్పుడు సోమరిగా ఉండిపోకూడదు. అయిపోతుంది, అయిపోతుంది అని అంటూ ఉండకూడదు. చేస్తూ ఉండాలి. బాప్‌దాదాని చాలా మధుర విషయాలతో సంతోషపెట్టేస్తున్నారు. రాజుకి బదులు చాలా పెద్ద న్యాయవాదులుగా అయిపోతున్నారు. ఎలాంటి లా పాయింట్స్ చెప్తున్నారంటే అవి విని బాబా కూడా నవ్వుకుంటున్నారు. న్యాయవాదిగా అవ్వటం మంచిదా లేదా రాజుగా అవ్వటం మంచిదా? చాలా తెలివితో వాదిస్తున్నారు. ఇప్పుడు వాదించడం వదిలేయండి, రాజాబిడ్డలుగా అవ్వండి. బాబాకి పిల్లలంటే స్నేహం కనుకనే అన్ని

Created by Universal Document Converter

వింటూ - చూస్తూ కూడా నవ్వుకుంటూ ఉంటారు. ఇప్పుడింకా ధర్మరాజుకి పని చెప్పటం లేదు. స్నేహం అందరినీ నడిపిస్తూ ఉంది. స్నేహం ఉన్న కారణంగానే వచ్చారు కదా! కనుక ఆ స్నేహానికి బదులుగా బాప్‌దాదా కూడా కోటానుకోట్ల రెట్లు స్నేహాన్నిస్తున్నారు. దేశవిదేశాలలో ఉన్న పిల్లలందరు స్నేహమనే విమానం ద్వారా మధువనానికి చేరుకున్నారు. బాప్‌దాదా మిమ్మల్ని అందరినీ సాకారరూపంలో మరియు స్నేహ స్వరూపంలో పిల్లలందరినీ చూస్తున్నారు. మంచిది.

స్నేహంలో లీనమై ఉన్న సమీప పిల్లలందరికీ, స్వరాజ్యాధికారి నుండి విశ్వరాజ్యాధికారి అయ్యే శ్రేష్ఠాత్మలకు, సర్వప్రాప్తులతో సంపన్న శ్రేష్ఠ సంపత్తివంతులైన విశేషాత్మలకు, సదా ఒకే ధర్మం, ఒకే రాజ్యాన్ని కలిగి ఉండే స్వరాజ్యాధికారి, బాబా సమాన భాగ్యవాన్ ఆత్మలకు భాగ్యవిధాత బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సహజసిద్ధిని పొందేటందుకు జ్ఞానస్వరూప ప్రయోగిఆత్మగా అవ్వండి .... 25-11-93

యోగ ప్రయోగం యొక్క విధిని నేర్పించే జ్ఞానదాత బాబా తన జ్ఞాని ఆత్మలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు జ్ఞానదాత, వరదాత తన జ్ఞాని ఆత్మలను, యోగి ఆత్మలను చూస్తున్నారు. ప్రతి ఒక్క బిడ్డ జ్ఞానస్వరూపంగా మరియు యోగయుక్తంగా ఎంత వరకు అయ్యారు? అని. జ్ఞానం వినటం మరియు వినిపించడానికి నిమిత్తంగా అయ్యారా లేదా జ్ఞానస్వరూపంగా అయ్యారా? సమయానుసారం యోగం జోడించేవారిగా అయ్యారా లేదా సదా యోగి జీవితం అంటే ప్రతి కర్మలో యోగయుక్తంగా, యుక్తీయుక్తంగా ఉండే స్వతహాగా మరియు సదా యోగిగా అయ్యారా? ఏ బ్రాహ్మణాత్మనైనా మీరు జ్ఞానియేనా? యోగియేనా? అని అడిగితే ఏమంటారు? అందరూ జ్ఞాని మరియు యోగిలే కదా? జ్ఞానస్వరూపంగా అవ్వటం అంటే ప్రతి సంకల్పం, మాట మరియు కర్మ సమర్థంగా ఉంటాయి, వ్యర్థం సమాప్తి అయిపోతుంది. ఎందుకంటే ఎక్కడ సమర్థం ఉంటుందో అక్కడ వ్యర్థం అనేది ఉండలేదు. వెలుగు మరియు చీకటి రెండూ కలిసి ఉండవు కదా అలాగే జ్ఞానం అంటే ప్రకాశం, వెలుగు మరియు వ్యర్థం అంటే చీకటి. వర్తమాన సమయంలో వ్యర్థాన్ని సమాప్తి చేసుకునే ధ్యాస పెట్టుకోవాలి. అన్నింటికంటే ముఖ్య విషయం - సంకల్పరూపి బీజాన్ని సమర్థంగా చేసుకోవాలి. సంకల్పం అనే బీజం సమర్థంగా ఉంటే వాణీ మరియు కర్మ, సంబంధం సహజంగానే సమర్థంగా అయిపోతాయి. కనుక జ్ఞానస్వరూపం అంటే ప్రతి సమయం, ప్రతి సంకల్పం మరియు ప్రతి సెకను సమర్థంగా ఉండాలి. యోగి ఆత్మగా అందరు అయ్యారు కానీ ప్రతి సంకల్పం స్వతహాగా యోగయుక్తంగా మరియు యుక్తీయుక్తంగా ఉండాలి దీనిలో

Created by Universal Document Converter

వింటూ - చూస్తూ కూడా నవ్వుకుంటూ ఉంటారు. ఇప్పుడింకా ధర్మరాజుకి పని చెప్పటం లేదు. స్నేహం అందరినీ నడిపిస్తూ ఉంది. స్నేహం ఉన్న కారణంగానే వచ్చారు కదా! కనుక ఆ స్నేహానికి బదులుగా బాప్‌దాదా కూడా కోటానుకోట్ల రెట్లు స్నేహాన్నిస్తున్నారు. దేశవిదేశాలలో ఉన్న పిల్లలందరు స్నేహమనే విమానం ద్వారా మధువనానికి చేరుకున్నారు. బాప్‌దాదా మిమ్మల్ని అందరినీ సాకారరూపంలో మరియు స్నేహ స్వరూపంలో పిల్లలందరినీ చూస్తున్నారు. మంచిది.

స్నేహంలో లీనమై ఉన్న సమీప పిల్లలందరికీ, స్వరాజ్యాధికారి నుండి విశ్వరాజ్యాధికారి అయ్యే శ్రేష్టాత్మలకు, సర్వప్రాప్తులతో సంపన్న శ్రేష్ట సంపత్తివంతులైన విశేషాత్మలకు, సదా ఒకే ధర్మం, ఒకే రాజ్యాన్ని కలిగి ఉండే స్వరాజ్యాధికారి, బాబా సమాన భాగ్యవాన్ ఆత్మలకు భాగ్యవిధాత బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సహజసిద్ధిని పొందేటందుకు జ్ఞానస్వరూప ప్రయోగిఆత్మగా అవ్వండి .... 25-11-93

యోగ ప్రయోగం యొక్క విధిని నేర్పించే జ్ఞానదాత బాబా తన
జ్ఞాని ఆత్మలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు జ్ఞానదాత, వరదాత తన జ్ఞాని ఆత్మలను, యోగి ఆత్మలను చూస్తున్నారు. ప్రతి ఒక్క బిడ్డ జ్ఞానస్వరూపంగా మరియు యోగయుక్తంగా ఎంత వరకు అయ్యారు? అని. జ్ఞానం వినటం మరియు వినిపించడానికి నిమిత్తంగా అయ్యారా లేదా జ్ఞానస్వరూపంగా అయ్యారా? సమయానుసారం యోగం జోడించేవారిగా అయ్యారా లేదా సదా యోగి జీవితం అంటే ప్రతి కర్మలో యోగయుక్తంగా, యుక్తీయుక్తంగా ఉండే స్వతహాగా మరియు సదా యోగిగా అయ్యారా? ఏ బ్రాహ్మణాత్మనైనా మీరు జ్ఞానియేనా? యోగియేనా? అని అడిగితే ఏమంటారు? అందరూ జ్ఞాని మరియు యోగిలే కదా? జ్ఞానస్వరూపంగా అవ్వటం అంటే ప్రతి సంకల్పం, మాట మరియు కర్మ సమర్ధంగా ఉంటాయి, వ్యర్ధం సమాప్తి అయిపోతుంది. ఎందుకంటే ఎక్కడ సమర్ధం ఉంటుందో అక్కడ వ్యర్ధం అనేది ఉండలేదు. వెలుగు మరియు చీకటి రెండూ కలిసి ఉండవు కదా అలాగే జ్ఞానం అంటే ప్రకాశం, వెలుగు మరియు వ్యర్ధం అంటే చీకటి. వర్తమాన సమయంలో వ్యర్ధాన్ని సమాప్తి చేసుకునే ధ్యాస పెట్టుకోవాలి. అన్నింటికంటే ముఖ్య విషయం - సంకల్పరూపి బీజాన్ని సమర్ధంగా చేసుకోవాలి. సంకల్పం అనే బీజం సమర్ధంగా ఉంటే వాణీ మరియు కర్మ, సంబంధం సహజంగానే సమర్ధంగా అయిపోతాయి. కనుక జ్ఞానస్వరూపం అంటే ప్రతి సమయం, ప్రతి సంకల్పం మరియు ప్రతి సెకను సమర్ధంగా ఉండాలి. యోగి ఆత్మగా అందరు అయ్యారు కానీ ప్రతి సంకల్పం స్వతహాగా యోగయుక్తంగా మరియు యుక్తీయుక్తంగా ఉండాలి దీనిలో

Created by Universal Document Converter

నెంబర్‌వారిగా ఉన్నారు. నెంబర్ ఎందుకు తయారయ్యింది? విధాత కూడా ఒకరే, విధి కూడా ఒకటే అయినా నెంబర్ ఎందుకు తయారయ్యింది? బాప్‌దాదా చూసారు - యోగీగా అయితే అయ్యారు కానీ ప్రయోగిగా తక్కువ అవుతున్నారు. యోగం చేయటం మరియు చేయించటం రెండింటిలో అందరూ తెలివైనవారే. యోగం చేయించటం రాదు అని అనేవారు ఎవరైనా ఉన్నారా? ఎలా అయితే యోగం చేసుకోవటం మరియు చేయించటంలో యోగ్యులు అయ్యారో అలాగే ప్రయోగం చేయటంలో కూడా యోగ్యంగా అవ్వాలి మరియు తయారుచేయాలి, దీనినే యోగీజీవితం లేదా యోగయుక్తజీవితం అంటారు. ఇప్పుడు ప్రయోగి జీవితం అవసరం. యోగం యొక్క పరిభాష ఏదైతే తెలుసుకున్నారో లేదా వర్ణన చేస్తున్నారో ఆ విశేషతలన్నీ ప్రయోగంలోకి వస్తున్నాయా? అన్నింటికంటే మొదట మీలో మీరు ఇది పరిశీలన చేసుకోండి - మీ సంస్కారాల పరివర్తనలో ఎంత వరకు ప్రయోగిగా అయ్యారు? అని. ఎందుకంటే మీ అందరి శ్రేష్ఠ సంస్కారాలే శ్రేష్ఠ ప్రపంచ రచనకి పునాది. పునాది గట్టిగా ఉంటే మిగతా అన్ని విషయాలు స్వతహాగా గట్టిగా అయిపోతాయి. సమయానికి సంస్కారాలు మోసం చేయటంలేదు కదా? అని చూసుకోండి. శ్రేష్ఠసంస్కారాలను పరివర్తన చేసే ఏ వ్యక్తి, వస్తువు లేదా పరిస్థితి అయినా కానీ యోగప్రయోగం చేసే ఆత్మను శ్రేష్ఠత నుండి సాధారణతలోకి తీసుకురాలేవు. విషయమే అలా ఉంది, వ్యక్తియే అలా ఉన్నారు లేదా వాయుమండలమే అలా ఉంది అందువలనే శ్రేష్ఠ సంస్కారాలను సాధారణంగా లేదా వ్యర్ధంగా చేసేసాయి అంటే వారిని ప్రయోగి ఆత్మ అంటారా? ఒకవేళ సమయానికి యోగం యొక్క శక్తులు ప్రయోగంలోకి రాకపోతే వారిని ఏమంటారు? కనుక మొదట ఈ పునాదిని చూసుకోండి - ఎంత వరకు సమయానికి ప్రయోగిగా అయ్యాను? అని. ఒకవేళ స్వయం యొక్క సంస్కారాలనే పరివర్తన చేసుకునేవారిగానే అవ్వకపోతే ఇక ప్రపంచాన్ని క్రొత్తగా ఎలా పరివర్తన చేయగలరు?

ప్రయోగి ఆత్మ యొక్క మొదటి గుర్తు - సంస్కారాలపై ప్రయోగంలో సదా విజయిగా ఉంటారు. రెండవగుర్తు - ప్రకృతి ద్వారా వచ్చే పరిస్థితులపై యోగప్రయోగం ద్వారా విజయిగా ఉంటారు. సమయానుసారం ప్రకృతి యొక్క అలజడి కూడా యోగి ఆత్మను తనవైపు ఆకర్షించుకుంటుంది. అటువంటి సమయంలో యోగం యొక్క విధి ప్రయోగంలోకి వస్తుందా? యోగ పురుషులను లేదా పురుషోత్తమ ఆత్మలను ప్రకృతి ఎప్పుడైనా కానీ ప్రభావితం చేయటంలేదు కదా? ఎందుకంటే బ్రాహ్మణాత్మలు పురుషోత్తమ ఆత్మలు. పురుషోత్తమ ఆత్మలకు ప్రకృతి దాసి. యజమాని దాసి ప్రభావంలోకి వచ్చేస్తే ఏమంటారు? ఈరోజుల్లో పురుషోత్తమ ఆత్మలను సాధనాలు మరియు సౌకర్యాల రూపంలో ప్రకృతి ప్రభావితం చేస్తుంది. సాధనాలు లేదా సౌకర్యాల ఆధారంగా యోగి జీవితం ఉంటుంది. సాధనాలు లేదా సౌకర్యాలు తక్కువగా ఉంటే యోగయుక్తస్థితి కూడా తక్కువగా ఉంటుంది. దీనినే ప్రభావితం అవ్వటం అని అంటారు. యోగి- ప్రయోగి ఆత్మ యొక్క సాధన ద్వారా సాధనాలు స్వతహాగానే వస్తాయి. సాధన అనేది సాధనాల ఆధారంగా ఉండకూడదు కానీ సాధన సాధనాలను స్వతహాగానే తీసుకువస్తుంది అటువంటి వారినే ప్రయోగి ఆత్మ అంటారు. కనుక సంస్కారాల పరివర్తనలో విజయిగా మరియు ప్రకృతి ప్రభావంతో విజయిగా ఎంత వరకు అయ్యాను? అని పరిశీలించుకోండి. మూడవ గుర్తు - వికారాలపై విజయి. పంచవికారాలు ఇతరులకు అయితే విషపూరిత సర్పాలు కానీ యోగి - ప్రయోగి ఆత్మలకు ఈ సర్పాలు కంఠహారంగా

Created by Universal Document Converter

అయిపోతాయి. బ్రాహ్మణులైన మీ యొక్క మరియు బ్రహ్మాబాబా యొక్క అశరీరి తపస్వి రూపానికి గుర్తుగా శంకరుని స్వరూపాన్ని భక్తులు ఇప్పటికీ పూజిస్తున్నారు మరియు కీర్తిస్తూ ఉంటారు. దీనికే మరో స్మృతిచిహ్నం - ఈ సర్పాలు మీకు ఎలా అధీనం అయిపోతాయంటే సంతోషంలో నాట్యం చేసే వేదికగా అయిపోతాయి. విజయీగా అయినప్పుడు ఏమి అనుభవం చేసుకుంటారు? ఏ స్థితి ఉంటుంది? సంతోషంలో నాట్యం చేస్తూ ఉంటారు కదా! ఆ స్థితినే వారు వేదికగా చూపించారు. స్థితిని కూడా వేదిక అంటారు. ఇలా వికారాలపై విజయీ అయినవారినే ప్రయోగి అని అంటారు. కనుక ఎంత వరకు ప్రయోగిగా అయ్యాను? అని పరిశీలించుకోండి. ఒకవేళ సమయానికి యోగాన్ని ప్రయోగం చేయకపోతే లేదా యోగం అనే విధి ద్వారా సమయానికి సిద్ధి పొందకపోతే దానిని యదార్థవిధి అని అంటారా? సమయం తన యొక్క తీవ్రవేగాన్ని సమయానుసారం చూపిస్తుంది. అనేకత, అధర్మం, తమోప్రధానం ప్రతి క్షేత్రంలో తీవ్రంగా పెరిగిపోతున్నాయి. ఇటువంటి సమయంలో మీ యోగవిధి యొక్క వృద్ధి లేదా విధి యొక్క సిద్ధి పొందటంలో తీవ్రవేగం ఉండాలి. నెంబరు ముందుకి వెళ్ళడానికి ఆధారం - ప్రయోగి అయ్యే సహజవిధి. బాప్‌దాదా ఏమి చూసారంటే - సమయానికి ప్రయోగం చేయటంలో తీవ్రవేగానికి బదులు సాధారణ వేగంలో ఉన్నారు. ఇప్పుడు దీనిని పెంచుకోండి. అప్పుడు ఏమౌతుంది, సిద్ధిస్వరూపాన్ని అనుభవం చేసుకుంటూ ఉంటారు. మీ జడచిత్రాల ద్వారా సిద్ధిని పొందే అనుభవం చేసుకుంటున్నారు. చైతన్యంలో మీరు సిద్ధిస్వరూపంగా అయ్యారు కనుకనే ఈ స్మృతిచిహ్నం నడుస్తూ ఉంది. మీరు మంత్రతంత్రాల ద్వారా సిద్ధిని పొందేవారు కాదు, విధి ద్వారా సిద్ధిని పొందేవారు. కనుక ఏమి చేయాలో అర్థమైందా? అన్నీ ఉన్నాయి కానీ సమయానికి ప్రయోగం చేయాలి మరియు ప్రయోగం సఫలం అవ్వాలి అటువంటి వారినే జ్ఞానస్వరూప ఆత్మ అని అంటారు. ఈవిధమైన జ్ఞానస్వరూప ఆత్మలు అతి సమీపం మరియు అతి ప్రియం.

**సదా యోగం యొక్క విధి ద్వారా శ్రేష్ఠసిద్ధిని పొందేవారికి, సదా సాధారణ సంస్కారాలను శ్రేష్ఠసంస్కారాలలోకి పరివర్తన చేసుకునేవారికి, సంస్కార పరివర్తన చేసుకునే పరివర్తక ఆత్మలకు, సదా ప్రకృతిజీత్, వికారాలపై విజయం పొందే విజయీ ఆత్మలకు, సదా ప్రయోగం యొక్క తీవ్రవేగాన్ని అనుభవం చేసుకునే జ్ఞానస్వరూప, యోగయుక్త యోగి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# నెంబర్‌వన్‌గా అయ్యేటందుకు - గుణమూర్తియై గుణాలను దానం చేసే మహాదాని అవ్వండి .... 2-12-93

## అచంచల మరియు అఖండభవ! అనే వరదానాన్ని ఇచ్చే బాప్‌దాదా తన దాని, మహాదాని పిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు బేహద్ తల్లి, తండ్రి నలువైపుల ఉన్న తన విశేషపిల్లలను చూస్తున్నారు. ఏ విశేషత చూసారు? ఏ పిల్లలు తరగని జ్ఞాని, అచంచల స్వరాజ్యాధికారి, అఖండ నిర్విఘ్నం, అఖండమహాదానిగా అయ్యారు అని చూస్తున్నారు. ఇటువంటి విశేషాత్మలుగా కోట్లలో కొద్దిమందే అయ్యారు. జ్ఞాని, యోగి, మహాదానిగా అయితే అందరు అయ్యారు కానీ అఖండంగా కొద్దిమందే అయ్యారు. తరగని విధంగా, స్థిరంగా మరియు అఖండంగా ఉండాలి వారే విజయీమాలలో విజయీమణులు. బాప్‌దాదా సంగమయుగంలో పిల్లలందరికీ అచంచల, అఖండభవ! అనే వరదానాన్ని ఇచ్చారు కానీ ఆ వరదానాన్ని జీవితంలో సదా ధారణ చేయటంలో నెంబర్‌వారీ అయిపోయారు. నెంబర్‌వన్‌గా అయ్యేటందుకు సహజవిధి - అఖండ మహాదానిగా అవ్వండి. అఖండ మహాదాని అంటే నిరంతర సహజ సేవాధారి; ఎందుకంటే సహజమైనదే నిరంతరం ఉండగలదు. అఖండసేవాధారి అంటే అఖండ మహాదాని. దాత యొక్క పిల్లలు మరియు సర్వఖజానాలతో సంపన్న శ్రేష్టాత్మలు. సంపన్నతకు గుర్తు - అఖండ మహాదాని. ఒక సెకను కూడా దానం ఇవ్వకుండా ఉండలేరు. ద్వాపరయుగం నుండి అనేక మంది భక్తులు కూడా దానీ ఆత్మలుగా అయ్యారు కానీ ఎంత గొప్ప దానిలు అయినా తరగని ఖజానాను దానం చేసేవారిగా అవ్వలేదు. వినాశి ఖజానా లేదా వినాశి వస్తువులను దానం చేస్తారు. శ్రేష్టాత్మలైన మీరు ఈ సంగమయుగంలో తరగని మరియు అఖండ మహాదానిగా అవుతున్నారు. కనుక మిమ్మల్ని మీరు అడగండి - అఖండ మహాదానినేనా? లేదా సమయానుసారం దానం చేసేవారిగా ఉన్నారా? లేదా అవకాశం లభిస్తే దానం చేసేవారిగా ఉన్నారా?

అఖండ మహాదాని సదా మూడు రకాలుగా దానం చేయటంలో బిజీగా ఉంటారు. 1. మనస్సు ద్వారా శక్తుల దానం. 2. మాట ద్వారా జ్ఞానదానం 3. కర్మ ద్వారా గుణాల దానం. ఈ మూడు రకాల దానాలను ఇచ్చేవారు సహజంగా మహాదానిగా కాగలరు. ఫలితంలో చూస్తే వాణీ ద్వారా జ్ఞానదానం చాలామంది చేస్తున్నారు, మనస్సు ద్వారా శక్తుల దానాన్ని శక్తిననుసరించి చేస్తున్నారు మరియు కర్మ ద్వారా గుణదానం చేసేవారు చాలా తక్కువ మంది. వర్తమాన సమయంలో అజ్ఞానీఆత్మలైనా, బ్రాహ్మణాత్మలైనా ఇద్దరికీ గుణదానం యొక్క అవసరం ఉంది. వర్తమాన సమయంలో విశేషంగా స్వయంలో లేదా బ్రాహ్మణపరివారంలో ఈ విధిని తీవ్రం చేయండి.
ఈ దివ్యగుణాలు అన్నింటికంటే శ్రేష్టమైన ప్రభుప్రసాదం. ఈ ప్రసాదాన్ని బాగా పంచిపెట్టండి. ఎలా అయితే ఎవరినైనా కలుసుకున్నప్పుడు ఒకరిపై ఒకరికి ఉన్న స్నేహానికి గుర్తుగా స్థూల ప్రసాదం పెడతారు కదా అదేవిధంగా ఒకరికొకరు ఈ గుణాల ప్రసాదాన్ని తినిపించండి. ఈ విధి ద్వారా సంగమయుగం యొక్క లక్ష్యం ఏదైతే ఉందో - ఫరిస్తా నుండి దేవత, ఈ లక్ష్యం సహజంగా అందరిలో ప్రత్యక్షంగా కనిపిస్తుంది. ఈ అభ్యాసం సదా స్మృతిలో ఉంచుకోండి - నేను దాత

Created by Universal Document Converter

యొక్క బిడ్డను, అఖండమహాదాని ఆత్మను అని. ఏ ఆత్మ అయినా, అజ్ఞాని అయినా, బ్రాహ్మణాత్మ అయినా కానీ ఇవ్వాలి. బ్రాహ్మణాత్మలకైతే జ్ఞానం ఉంది కనుక మిగిలిన రెండు రకాల దాతగా అవ్వవచ్చు.

1. ఏ ఆత్మకి ఏ శక్తి అవసరమో ఆ ఆత్మకు మనస్సు ద్వారా అంటే శుద్ధ వృత్తి మరియు తరంగాల ద్వారా శక్తుల దానం అంటే సహయోగాన్ని ఇవ్వండి. 2. కర్మ ద్వారా సదా స్వయం జీవితంలో గుణమూర్తి అయ్యి, ప్రత్యక్ష ఉదాహరణ అయ్యి ఇతరులను సహజంగా గుణాలు ధారణ చేసే సమయోగం ఇవ్వండి; దీనినే గుణదానం అంటారు. దానం అంటే సహయోగం ఇవ్వటం అని అర్ధం. ఈరోజుల్లో బ్రాహ్మణాత్మలు కూడా వినడానికి బదులు ప్రత్యక్షరుజువు చూడాలనుకుంటున్నారు. ఎవరికైనా శక్తిని ధారణ చేసే లేదా గుణాలను ధారణ చేసే శిక్షణ ఇవ్వాలనుకున్నప్పుడు కొందరు మనస్సులో అనుకుంటున్నారు మరియు కొందరు పైకి అంటున్నారు కూడా ఏమనంటే అటువంటి ధారణామూర్తిగా ఎవరయ్యారు? అని. అంటే చూడాలనుకుంటున్నారు కానీ వినాలనుకోవటం లేదు. ఇలా ఒకరికొకరు చెప్పుకుంటారు కదా– ఎవరు తయారయ్యారు, అందరినీ చూసేసాము... ఏదైనా విషయం వచ్చినా కూడా ఎవరూ తయారవ్వలేదు, అందరు అలాగే నడుస్తున్నారు అంటారు. కానీ ఇవి సోమరితన మాటలు, యదార్ధమైనవి కాదు. యదార్ధం ఏమిటి? బ్రహ్మాబాబాను అనుసరించడం యదార్ధం. ఎలా అయితే బ్రహ్మాబాబా స్వయం, సదా తనని తాను నిమిత్త ఉదాహరణగా చేసుకున్నారు, సదా ఈ లక్ష్యాన్ని లక్షణాలలోకి తీసుకువచ్చారు. ఎవరు చేస్తే వారు అర్జునులు అని. అంటే ఎవరైతే స్వయాన్ని నిమిత్త ప్రత్యక్ష రుజువుగా తయారు చేసుకుంటారో వారే అర్జునులు అంటే మొదటి నెంబరు అవుతారు. కనుక తండ్రిని అనుసరించాలే కానీ ఇతరులను చూసి తయారైతే నెంబరువన్‌గా కాలేరు, నెంబరువారీగా అయిపోతారు.

నెంబర్‌వన్ ఆత్మ యొక్క గుర్తు – ప్రతి శ్రేష్టకర్మలో నేనే నిమిత్తంగా అయ్యి ఇతరులకు ఆ కార్యం సాధారణంగా చేసేటందుకు నేను ఉదాహరణగా అవ్వాలి అనుకుంటారు. ఇతరులను చూడటం అంటే చిన్నవారినైనా, పెద్దవారినైనా, సమానంగా ఉన్నవారినైనా కానీ ఇతరులను చూసి మొదట వీరు తయారైతే నేను తయారవుతాను అని అనుకుంటే ఎవరైతే తయారయ్యారో వారే మొదటినెంబర్ అవుతారు కదా! అప్పుడు మీరు స్వతహాగానే నెంబర్‌వార్ అయిపోతారు. కనుక అఖండ మహాదాని ఆత్మ సదా తనని తాను ప్రతి సెకను మూడు మహాదానాలలో ఏదొక దానం చేయటంలో బిజీగా ఉంచుకుంటుంది. ఏవిదమైన సమయమో ఆవిధమైన సేవలో సదా నిమగ్నమై ఉంటుంది. వారికి వ్యర్ధం చూసేటువంటి, వినేటువంటి, చేసేటువంటి ఖాళీయే ఉండదు. కనుక మహాదానిగా అయ్యారా? అఖండంగా అయ్యారా? ఇప్పుడు దీనిని అండర్‌లైన్ చేసుకోండి. ఒకవేళ మధ్యమధ్యలో దాతస్థితి ఖండితం అయిపోతే ఖండితం అయిన దానిని సంపూర్ణం అని అనరు. వర్తమాన సమయంలో పరస్పరం విశేష కర్మ ద్వారా గుణదాతగా అవ్వటం అవసరం. ప్రతి ఒక్కరు సంకల్పం చేయండి – నేను సదా గుణమూర్తి అయ్యి అందరినీ గుణమూర్తిగా చేసే విశేష కర్తవ్య చేయాల్సిందే అని. స్వయం యొక్క మరియు సర్వుల బలహీనతలను సమాప్తి చేసే ఈ విధిలో ప్రతి ఒక్కరు తమని తాము నిమిత్తంగా, మొదటి నెంబర్‌గా భావించి ముందుకు వెళ్తూ ఉండండి. జ్ఞానం చాలా ఉంది ఇప్పుడు గుణాలను ప్రత్యక్షం చేయండి. సర్వ గుణ సంపన్నంగా తయారయ్యే మరియు తయారుచేసే ఉదాహరణగా అవ్వండి. మంచిది.

Created by Universal Document Converter

సర్వ అఖండ యోగి ఆత్మలకు, సదా గుణమూర్తి ఆత్మలందరికీ, సదా ప్రతి సంకల్పం, ప్రతి సెకను మహాదాని మరియు మహా సహయోగి అయ్యే విశేషాత్మలకు, సదా స్వయాన్ని శ్రేష్టతలో ఉదాహరణగా చేసుకుని సర్వాత్మలకు సాధారణంగా అయ్యే సహజ ప్రేరణ ఇచ్చేవారికి, సదా స్వయాన్ని నిమిత్తంగా నెంబర్‌వన్‌గా భావించి ప్రత్యక్షరుజువు ఇచ్చే బాబా సమాన ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ఏకాగ్రతాశక్తి ద్వారా, దృఢత ద్వారా సహజ సఫలత యొక్క ప్రాప్తి .... 9-12-93

సహజ సఫలత యొక్క విధి చెప్పేటువంటి విశ్వపరివర్తకుడైన బాప్‌దాదా తన యొక్క బాధ్యతాధారి పిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు బ్రాహ్మణ ప్రపంచం యొక్క రచయిత నలువైపుల ఉన్న తన బ్రాహ్మణ పరివారాన్ని చూసి హర్షిస్తున్నారు. ఇది చిన్న అతీత, అతిప్రియ అలౌకిక బ్రాహ్మణప్రపంచం. డ్రామా అంతటిలో అతి శ్రేష్ట ప్రపంచం. ఎందుకంటే బ్రాహ్మణ ప్రపంచం యొక్క ప్రతి గతి, విధి కూడా అతీతం మరియు విశేషం. ఈ బ్రాహ్మణ ప్రపంచంలోని బ్రాహ్మణాత్మలు కూడా విశ్వంలో విశేషాత్మలు. అందువలన ఇది విశేషాత్మల ప్రపంచం. ప్రతి బ్రాహ్మణాత్మ యొక్క శ్రేష్ట వృత్తి, శ్రేష్ట దృష్టి మరియు శ్రేష్ట కృతి విశ్వంలో సర్వాత్మలను శ్రేష్టంగా చేసేటందుకు నిమిత్తం అవుతుంది. ప్రతి ఆత్మపై ఈ విశేష బాధ్యత ఉంది. కనుక ప్రతి ఒక్కరు తమ యొక్క ఈ బాధ్యతను అనుభవం చేసుకుంటున్నారా? ఎంత పెద్ద బాధ్యత! మొత్తం విశ్వాన్ని పరివర్తన చేయాలి, కేవలం ఆత్మలనే పరివర్తన చేయటంలేదు కానీ ప్రకృతిని కూడా పరివర్తన చేస్తున్నారు. ఈ స్మృతి సదా ఉండటంలో నెంబర్‌వారీగా ఉన్నారు. బ్రాహ్మణాత్మలందరిలో సదా ఇదే సంకల్పం ఉంటుంది - విశేషాత్మలైన మేము నెంబర్‌వన్ అవ్వాలి అని కానీ సంకల్పం మరియు కర్మలో తేడా వచ్చేస్తుంది. దీనికి కారణం ఏమిటి? కర్మ చేసే సమయంలో సదా మీ స్మృతిని అనుభవీస్థితిలోకి తీసుకురావటంలేదు. వినటం మరియు తెలుసుకోవటం ఈ రెండు స్మృతి ఉంటున్నాయి కానీ స్వయాన్ని అంగీకరించి ఆ స్థితిలో నడవటంలో ఎక్కువమంది అప్పుడప్పుడు అనుభవీగా మరియు అప్పుడప్పుడు కేవలం అంగీకరించేవారిగా, తెలుసుకునేవారిగా అయిపోతున్నారు. ఈ అనుభవాన్ని పెంచుకునేటందుకు విశేషంగా రెండు విషయాల యొక్క గొప్పతనాన్ని తెలుసుకోండి - 1. స్వయం యొక్క గొప్పతనం 2. సమయం యొక్క గొప్పతనాన్ని తెలుసుకోండి. స్వయం గురించి చాలా తెలుసు, ఒకవేళ ఎవరినైనా మీరెవరు? అని అడిగితే లేదా మిమ్మల్ని మీరు నేనెవరు? అని అడిగినా ఎన్ని విషయాలు స్మృతిలోకి వస్తాయి? ఒక నిమిషంలో ఎన్ని స్వమానాలు స్మృతి వచ్చేస్తాయి? ఒక్క నిమిషంలో ఎన్ని వస్తాయి? చాలా

Created by Universal Document Converter

సర్వ అఖండ యోగి ఆత్మలకు, సదా గుణమూర్తి ఆత్మలందరికీ, సదా ప్రతి సంకల్పం, ప్రతి సెకను మహాదాని మరియు మహా సహయోగి అయ్యే విశేషాత్మలకు, సదా స్వయాన్ని శ్రేష్టతలో ఉదాహరణగా చేసుకుని సర్వాత్మలకు సాధారణంగా అయ్యే సహజ ప్రేరణ ఇచ్చేవారికి, సదా స్వయాన్ని నిమిత్తంగా నెంబర్‌వన్‌గా భావించి ప్రత్యక్షరుజువు ఇచ్చే బాబా సమాన ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ఏకాగ్రతాశక్తి ద్వారా, దృఢత ద్వారా సహజ సఫలత యొక్క ప్రాప్తి .... 9-12-93

సహజ సఫలత యొక్క విధి చెప్పేటువంటి విశ్వపరివర్తకుడైన బాప్‌దాదా తన యొక్క బాధ్యతాధారి పిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు బ్రాహ్మణ ప్రపంచం యొక్క రచయిత నలువైపుల ఉన్న తన బ్రాహ్మణ పరివారాన్ని చూసి హర్షిస్తున్నారు. ఇది చిన్న అతీత, అతిప్రియ అలౌకిక బ్రాహ్మణప్రపంచం. డ్రామా అంతటిలో అతి శ్రేష్ట ప్రపంచం. ఎందుకంటే బ్రాహ్మణ ప్రపంచం యొక్క ప్రతి గతి, విధి కూడా అతీతం మరియు విశేషం. ఈ బ్రాహ్మణ ప్రపంచంలోని బ్రాహ్మణాత్మలు కూడా విశ్వంలో విశేషాత్మలు. అందువలన ఇది విశేషాత్మల ప్రపంచం. ప్రతి బ్రాహ్మణాత్మ యొక్క శ్రేష్ట వృత్తి, శ్రేష్ట దృష్టి మరియు శ్రేష్ట కృతి విశ్వంలో సర్వాత్మలను శ్రేష్టంగా చేసేటందుకు నిమిత్తం అవుతుంది. ప్రతి ఆత్మపై ఈ విశేష బాధ్యత ఉంది. కనుక ప్రతి ఒక్కరు తమ యొక్క ఈ బాధ్యతను అనుభవం చేసుకుంటున్నారా? ఎంత పెద్ద బాధ్యత! మొత్తం విశ్వాన్ని పరివర్తన చేయాలి, కేవలం ఆత్మలనే పరివర్తన చేయటంలేదు కానీ ప్రకృతిని కూడా పరివర్తన చేస్తున్నారు. ఈ స్మృతి సదా ఉండటంలో నెంబర్‌వారిగా ఉన్నారు. బ్రాహ్మణాత్మలందరిలో సదా ఇదే సంకల్పం ఉంటుంది - విశేషాత్మలైన మేము నెంబర్‌వన్ అవ్వాలి అని కానీ సంకల్పం మరియు కర్మలో తేడా వచ్చేస్తుంది. దీనికి కారణం ఏమిటి? కర్మ చేసే సమయంలో సదా మీ స్మృతిని అనుభవీస్థితిలోకి తీసుకురావటంలేదు. వినటం మరియు తెలుసుకోవటం ఈ రెండు స్మృతి ఉంటున్నాయి కానీ స్వయాన్ని అంగీకరించి ఆ స్థితిలో నడవటంలో ఎక్కువమంది అప్పుడప్పుడు అనుభవీగా మరియు అప్పుడప్పుడు కేవలం అంగీకరించేవారిగా, తెలుసుకునేవారిగా అయిపోతున్నారు. ఈ అనుభవాన్ని పెంచుకునేటందుకు విశేషంగా రెండు విషయాల యొక్క గొప్పతనాన్ని తెలుసుకోండి - 1. స్వయం యొక్క గొప్పతనం 2. సమయం యొక్క గొప్పతనాన్ని తెలుసుకోండి. స్వయం గురించి చాలా తెలుసు, ఒకవేళ ఎవరినైనా మీరెవరు? అని అడిగితే లేదా మిమ్మల్ని మీరు నేనెవరు? అని అడిగినా ఎన్ని విషయాలు స్మృతిలోకి వస్తాయి? ఒక నిమిషంలో ఎన్ని స్వమానాలు స్మృతి వచ్చేస్తాయి? ఒక్క నిమిషంలో ఎన్ని వస్తాయి? చాలా

Created by Universal Document Converter

వస్తాయి కదా? స్వయం యొక్క గొప్పతనం గురించి ఎంత పెద్ద లిస్ట్ ఉంది! తెలుసుకోవటంలో అయితే చాలా తెలివైనవారు. అందరూ తెలివైనవారే కదా? మరలా అనుభవం చేసుకోవటంలో తేడా ఎందుకు వస్తుంది? ఎందుకంటే సమయానికి ఆ స్థితి యొక్క సీట్‌పై సెట్ అవ్వటంలేదు. సీట్‌పై సెట్ అయితే ఏదీ కూడా అంటే ఏ బలహీనసంస్కారం, ఏ ఆత్మలు, ప్రకృతి, మాయ యొక్క ఏ సూక్ష్మ రూపం అప్‌సెట్ చేయలేదు. ఎలా అయితే శారీరకంగా కూడా చాలామంది ఆత్మలకు ఒకే సీట్‌పై లేదా ఒకే స్థానంలో ఏకాగ్రంగా కూర్చునే అభ్యాసం లేదా అలవాటు లేకపోతే, వారు ఏం చేస్తారు? కదులుతూనే ఉంటారు కదా! అలాగే మనస్సు మరియు బుద్ధికి ఏదో ఒక అనుభవం అనే సీట్‌పై సెట్ అవ్వటం రావటంలేదు అందువలనే ఇప్పుడిప్పుడే సెట్ అవుతున్నారు, ఇప్పుడిప్పుడే అప్‌సెట్ అవుతున్నారు. శరీరాన్ని కూర్చోపెట్టడానికి స్థూలస్థానం ఉంటుంది మరియు మనస్సు, బుద్ధిని కూర్చోపెట్టడానికి శ్రేష్టస్థితులు అనే స్థానం ఉండాలి. బాప్‌దాదా పిల్లల యొక్క ఈ ఆటను చూస్తూ ఉంటారు - ఇప్పుడిప్పుడే మంచి స్థితి యొక్క అనుభవంలో స్థితులవుతారు మరియు ఇప్పుడిప్పుడే తమ స్థితి నుండి అలజడిలోకి వచ్చేస్తారు. చిన్న పిల్లలు చంచలంగా ఉంటారు కనుక ఒక స్థానంలో ఎక్కువ సమయం స్థిరంగా ఉండలేరు. అదేవిధంగా కొంతమంది పిల్లలు ఇలాంటి చిన్నతనం యొక్క ఆటలు చాలా ఆడుతున్నారు. ఇప్పుడిప్పుడే చాలా ఏకాగ్రంగా కనిపిస్తారు మరలా ఇప్పుడిప్పుడే ఏకాగ్రతకు బదులు రకరకాల స్థితులలో భ్రమిస్తూ ఉంటారు. కనుక ఈ సమయంలో మనస్సు మరియు బుద్ధి సదా ఏకాగ్రంగా ఉండాలి దీనిపై విశేషమైన ధ్యాస ఉండాలి.

ఏకాగ్రతాశక్తి సహజంగా నిర్విఘ్నంగా తయారుచేస్తుంది. శ్రమ చేయవలసిన అవసరమే ఉండదు. ఏకాగ్రతాశక్తి స్వతహాగా 'ఒక బాబా తప్ప మరెవ్వరు లేరు' అనే అనుభూతిని సదా చేయిస్తుంది. ఏకాగ్రతాశక్తి సహజంగా ఏకీరసస్థితిని తయారుచేస్తుంది. ఏకాగ్రతాశక్తి సదా సర్వుల పట్ల కళ్యాణవృత్తిని సహజంగా తయారుచేస్తుంది. ఏకాగ్రతాశక్తి సర్వులపట్ల సోదరులు అనే దృష్టిని స్వతహాగా తయారుచేస్తుంది. ఏకాగ్రతాశక్తి ప్రతి ఆత్మ యొక్క సంబంధంలో స్నేహము, గౌరవము, స్వమానం యొక్క కర్మను సహజంగా అనుభవం చేయిస్తుంది. కనుక ఇప్పుడేమి చేయాలి? ఏమి ధ్యాస పెట్టుకోవాలి? ఏకాగ్రత ఉండాలి. స్థితులవుతున్నారు, అనుభవం కూడా చేసుకుంటున్నారు కానీ ఏకాగ్ర అనుభవం అవ్వటంలేదు. అప్పుడప్పుడు శ్రేష్ట అనుభవంలో, అప్పుడప్పుడు మధ్యమంలో, అప్పుడప్పుడు సాధారణం ఇలా మూడింటిలో తిరుగుతూ ఉన్నారు. ఎంత సమర్ధంగా అవ్వాలంటే మీ మనస్సు, బుద్ధి మీ ఆజ్ఞానుసారం నడవాలి. స్వప్నంలో కూడా సెకను కూడా అలజడి కాకూడదు. మనస్సు యజమానిని పరవశం చేయకూడదు.

పరవశం అయిన ఆత్మకు గుర్తు - ఆ ఆత్మకు పరవశం అయినంత సమయం సుఖము, శాంతి, ఆనందం యొక్క అనుభూతి చేసుకుందాము అనుకున్నా అనుభవం అవ్వదు. బ్రాహ్మణాత్మ ఎప్పుడూ ఎవరికీ పరవశం అవ్వదు, తమ బలహీన స్వభావ సంస్కారాలకు కూడా వశం అవ్వదు. వాస్తవానికి స్వభావం అంటే స్వయం యొక్క భావం అని అర్ధం. స్వయం యొక్క భావం అయితే మంచిగానే ఉంటుంది, చెడుగా ఉండదు. స్వ అనగానే ఏమి జ్ఞాపకం వస్తుంది? ఆత్మిక స్వరూపం జ్ఞాపకం వస్తుంది కదా! స్వ-భావం అంటే స్వయం పట్ల మరియు సర్వుల పట్ల ఆత్మికభావం ఉండాలి. బలహీనతకు వశం అయ్యి నా స్వభావమే ఇంత, నా సంస్కారాలే ఇంత, ఏం చేయను...

Created by Universal Document Converter

ఉన్నదే అలా అని అంటున్నారు. ఇలా ఏ ఆత్మ మాట్లాడుతుంది? ఈ శబ్దాలు లేదా మాటలు పరవశ ఆత్మలవి. ఎప్పుడైనా నా స్వభావమే ఇంత అనే సంకల్పం వస్తే శ్రేష్ఠ అర్ధంలో స్థిరం అవ్వండి. నా సంస్కారము....అని సంస్కారం ఎదురుగా వచ్చినప్పుడు ఆలోచించుకోండి, ఏ సంస్కారానైతే నాది అంటున్నానో అది విశేషాత్మనైన నా సంస్కారమేనా? నాది అంటున్నారు, బలహీన సంస్కారాన్ని కూడా నాది అని భావిస్తున్న కారణంగానే అవి వదలటం లేదు. ఎందుకంటే నియమమేమిటంటే - ఎక్కడ నాది అనే ఉంటుందో అక్కడ సొంతం అనే భావం ఉంటుంది, ఎక్కడ సొంతం అనుకుంటారో అక్కడ అధికారం ఉంటుంది. అదేవిధంగా బలహీన సంస్కారాలను మీవిగా చేసుకున్నారు కనుక అవి తమ అధికారాన్ని వదలటంలేదు, మరలా వాటికి పరవశం అయ్యి విడిపించండి, విడిపించండి! అని బాబాకి అర్జీ పెడుతున్నారు. సంస్కారం అనే మాట అంటున్నప్పుడు అనాది, ఆది సంస్కారాలే నావి అనేది స్మృతి ఉంచుకోండి. ఇవి మాయా సంస్కారాలు, నావి కావు అనుకోండి. ఏకాగ్రతాశక్తి ద్వారా పరవశ స్థితిని పరివర్తన చేసుకుని యజమానిస్థితి యొక్క సీట్‌పై సెట్ అయిపోండి.

యోగంలో కూడా కూర్చుంటున్నారు, కూర్చోవటం అయితే అందరు చాలా ఆసక్తిగా కూర్చుంటున్నారు కానీ ఎంత సమయం ఏ స్థితిలో స్థితులవ్వాలో, అంత సమయం స్థితి ఏకాగ్రంగా ఉండాలి; ఇప్పుడిది అవసరం. అయితే ఏమి చేయాలి? ఏ విషయాన్ని అండర్‌లైన్ చేసుకుంటారు? (ఏకాగ్రత) ఏకాగ్రతలోనే ధృఢత ఉంటుంది మరియు ఎక్కడ ధృఢత ఉంటుందో అక్కడ సఫలత కంఠహారం అవుతుంది. మంచిది!

**నలువైపుల ఉన్న అలౌకిక బ్రాహ్మణప్రపంచం యొక్క విశేషాత్మలకు, సదా శ్రేష్ఠస్థితి అనే అనుభవం యొక్క సీట్‌పై సెట్ అయ్యి ఉండే ఆత్మలకి, సదా స్వయం యొక్క గొప్పతనాన్ని అనుభవం చేసుకునేవారికి, సదా ఏకాగ్రతాశక్తి ద్వారా మనస్సు, బుద్ధిని ఏకాగ్రం చేసుకునేవారికి, సదా ఏకాగ్రతాశక్తి ద్వారానే ధృఢత ద్వారా సహజ సఫలతను పొందే సర్వశ్రేష్ఠ, సర్వ విశేష, సర్వ స్నేహి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# సత్యమైన స్నేహిగా అయ్యి ఒకే బాబా ద్వారా సర్వసంబంధాలను సాకారంలో అనుభవం చేసుకోండి .......16-12-93

సాకార స్వరూపంతో సర్వసంబంధాలను అనుభవం చేయించే బాప్‌దాదా తన స్నేహిపిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు విశ్వస్నేహి బాప్‌దాదా తన అతిస్నేహి మరియు సదా బాబాకి తోడు మరియు సహయోగి అయిన ఆత్మలను చూస్తున్నారు. నలువైపుల ఉన్న బ్రాహ్మణ ఆత్మలందరు తప్పక స్నేహిలే మరియు ఆ స్నేహమే బ్రాహ్మణ జీవితంలోకి పరివర్తన చేసింది. అయినా కానీ మూడు రకాలైన స్నేహిలు ఉన్నారు - 1. స్నేహం చేసేవారు 2. స్నేహాన్ని నిలుపుకునేవారు 3. స్నేహంలో లీనమైనవారు. లీనం అవ్వటం అంటే సమానంగా అవ్వటం.

**1. స్నేహం చేసేవారు** - అప్పుడప్పుడు స్నేహం చేస్తున్నారు కానీ చేస్తూ, చేస్తూ అప్పుడప్పుడు స్నేహం తెగిపోతుంది, అప్పుడప్పుడు జోడించబడుతుంది. అందువలన సమయానుసారం స్నేహం జోడించడంలో ప్రయత్నం చేయవలసి ఉంటుంది. ఎందుకంటే బాబాతో పాటు ఎక్కడైనా స్నేహం ఉంటే అంటే వ్యక్తులతో అయినా, ప్రకృతి సాధనాలతో అయినా, ఎక్కడైనా కానీ సంకల్పమాత్రంగా అయినా స్నేహం జోడించబడి ఉంటే బాబాతో స్నేహం చేసే వారి లిస్ట్‌లోకి వస్తారు. స్నేహానికి గుర్తు - శ్రమపడకుండానే స్నేహి వైపు స్నేహం స్వతహాగానే ఏర్పడుతుంది. స్నేహం చేసే ఆత్మ ప్రతి సమయం, ప్రతి స్థితిలో, ప్రతి పరిస్థితిలో ఆధారాన్ని అనుభవం చేసుకుంటుంది. ఒకవేళ సాధనాలతో స్నేహం ఉంటే ఆ సమయంలో బాబా కంటే ఎక్కువగా సాధనాలే ఆధారంగా అంటే తోడుగా అనుభవం అవుతాయి. ఆ సమయంలో ఆ ఆత్మ యొక్క సంకల్పంలో బాబా యొక్క స్నేహం కూడా జ్ఞాపకం వస్తుంది, బాబా యొక్క స్నేహం శ్రేష్టమైనది అని కూడా ఆలోచిస్తారు కానీ ఆ సాధనాలు లేదా వ్యక్తి యొక్క ఆధారం కూడా అవసరం అనుకుంటుంది. అందువలన రెండువైపుల స్నేహం సగం, సగం ఉంటుంది కనుక మాటిమాటికి స్నేహం జోడించవలసి ఉంటుంది. ఒకే బలం, ఒకే నమ్మకానికి బదులు ఇతరుల ఆధారం కూడా అవసరంగా అనిపిస్తుంది. అందువలన బాబా యొక్క స్నేహం ద్వారా సర్వప్రాప్తులు ఏవైతే అనుభవం చేసుకోవాలో వాటికి బదులు ఇతరుల తోడు ద్వారా లభించే అల్పకాలిక ప్రాప్తులు తమ వైపు ఆకర్షించుకుంటాయి. ఎంతగా ఆకర్షితం చేస్తాయంటే - అవే అవసరం అని అనుకుంటుంటారు. తగుల్పాటు అనుకోరు కానీ ఆధారంగా భావిస్తారు. వీరినే స్నేహం చేసేవారు అని అంటారు.

**2. స్నేహం నిలుపుకునేవారు** - వీరికి స్నేహం చేయటంతో పాటు వెనువెంట నిలుపుకునేశక్తి కూడా ఉంటుంది. నిలుపుకోవటం అంటే స్నేహానికి బదులు ఇవ్వటం, జవాబు ఇవ్వటం. స్నేహానికి బదులు - స్నేహి బాబా పిల్లలపై ఏవైతే శ్రేష్టఆశలు పెట్టుకుంటున్నారో ఆ సర్వ ఆశలను ప్రత్యక్షంలో పూర్తి చేయాలి. నిలుపుకునేవారు చాలా విషయాలను ప్రత్యక్షంలో చేసి చూపిస్తారు కానీ సదా బాబా సమానంగా అంటే లీనం అయిపోయే అనుభూతి అప్పుడప్పుడు అవుతుంది, అప్పుడప్పుడు అవ్వదు. అయినప్పటికీ నిలుపుకునేవారు సమీపమే కానీ సమానం కాదు. నిలుపుకునేవారికి నిలుపుకున్నదానికి బదులుగా కోటానుకోట్ల ధైర్యం మరియు ఉత్సాహ, ఉల్లాసాల యొక్క సహాయం విశేషంగా బాబా ద్వారా లభిస్తూ ఉంటుంది.

Created by Universal Document Converter

**3. స్నేహంతో లీనం అయిన వారు** - ఇటువంటి ఆత్మల నయనాలలో, ముఖంలో, సంకల్పంలో, ప్రతి కర్మలో సహజంగా మరియు స్వతహాగా స్నేహి బాబా యొక్క తోడు సదా అనుభవం అవుతుంది. బాబా నుండి వారు వేరవ్వరు మరియు వారి నుండి బాబా వేరవ్వరు. ప్రతి సమయం బాబాపై స్నేహానికి బదులుగా లభించిన సర్వప్రాప్తులలో సంపన్నంగా మరియు సంతుష్టంగా ఉంటారు. అందువలన వారికి ఇక ఏ విధమైన ఆధారం ఆకర్షితం చేయలేదు. ఎందుకంటే ఏదోక అల్పకాలిక ప్రాప్తి యొక్క అవసరం కారణంగానే వేరొకరిని తోడుగా చేసుకుంటారు అంటే సంపూర్ణస్నేహంలో తేడా వస్తుంది. స్నేహంలో లీనమైన ఆత్మలు సదా సర్వప్రాప్తులతో సంపన్నంగా ఉన్న కారణంగా సహజంగానే ఒక బాబా తప్ప మరెవ్వరు లేరు అనే అనుభూతిలో ఉంటారు. అందరు స్నేహీలే కానీ మూడు రకాలుగా ఉన్నారు. ఇప్పుడు మిమ్మల్ని మీరు అడగండి - నేనెవరు? అని. మిమ్మల్ని మీరైతే తెలుసుకోగలరు కదా! స్నేహీలే, స్నేహం ఉన్న కారణంగానే బ్రాహ్మణజీవితంలో నడుస్తున్నారు. కానీ స్నేహంతో పాటు నిలుపుకునేశక్తిలో నెంబర్‌వారీగా అయిపోతున్నారు. స్నేహంతో పాటు శక్తి కూడా అవసరం. ఎవరిలో స్నేహం మరియు శక్తి సమానంగా ఉంటాయో వారే బాబా సమానంగా అవుతారు. ఇలా లీనమైపోయిన ఆత్మల అనుభవం ఏమిటంటే వారికి బాబా యొక్క స్నేహం నుండి దూరం అవ్వటం కష్టం, లీనమవ్వటం సహజంగా అనిపిస్తుంది. దూరం అవ్వటం కష్టం. ఎందుకంటే లీనమైన ఆత్మకు ఒక బాబాయే ప్రపంచం.

ప్రపంచంలో ఆకర్షితం చేసేవి రెండు విషయాలు. 1. వ్యక్తి యొక్క సంబంధాలు 2. భిన్న భిన్న వైభవాలు లేదా సాధనాల ద్వారా లభించే ప్రాప్తి. లీనమైపోయిన ఆత్మకు సర్వసంబంధాల రసన యొక్క అనుభవం సదా ఒకే బాబా ద్వారా అనుభవం అవుతుంది. సర్వప్రాప్తులకు ఆధారం - ఒకే బాబా. వైభవాలు లేదా సాధనాలు ఆధారం కావు. వైభవం లేదా సాధనం అనేది రచన, బాబా అయితే రచయిత. ఎవరికి అయితే రచయిత ఆధారమో వారికి రచన ద్వారా లభించే అల్పకాలిక ప్రాప్తి గురించి సంకల్పం లేదా స్వప్నం కూడా రాదు. అప్పుడప్పుడు పిల్లల స్థితి చూసి బాప్‌దాదాకి నవ్వు వస్తుంది - నడుస్తూ, నడుస్తూ బీజాన్ని వదిలేసి కొమ్మలురెమ్మలకు ఆకర్షితం అయిపోతున్నారు. కొందరు ఏదోక ఆత్మను ఆధారంగా తయారు చేసుకుంటున్నారు, కొందరు సాధనాలను ఆధారంగా చేసుకుంటున్నారు. ఎందుకంటే బీజానికి అందమైన రంగు, రూపం ఉండవు. కొమ్మలు రెమ్మల రంగు అయితే చాలా అందంగా ఉంటుంది. అంటే దేహాభిమానంలో ఉంటే దేహధారుల సంబంధం సహజ ఆధారంగా అనిపిస్తుంది. కానీ బాబాతో అనుభవం అయితే దేహాభిమానానికి అతీతం అయితే అవుతుంది. దేహాభిమానంలోకి వచ్చే అలవాటు అయిపోయింది, వద్దనుకున్నా కానీ అయిపోతుంది. అందువలన దేహదారి సంబంధాల యొక్క ఆధారం లేదా తోడు అనుభవం అవుతున్నాయి. ఇది సరైనది కాదు అని అర్ధం చేసుకుంటున్నా కానీ మరలా తోడుగా చేసుకుంటున్నారు. ఇది చూసి బాప్‌దాదా నవ్వుకుంటున్నారు. ఆ సమయంలో స్థితి నవ్వించేదిగా ఉంటుంది. మీరు క్లాసులలో లేదా ఉపన్యాసాలలో చిలుక కథను చెప్తారు కదా! కుళాయిపై కూర్చోవద్దు అని చిలుకకి చెప్తే అది కుళాయిపై కూర్చుని ఆ మాటే తిరిగి అంటుంది. అదేవిధంగా పిల్లలు కూడా ఆ సమయంలో మనస్సులో ఒక్క బాబా తప్ప మరెవ్వరూ లేరు అని ఒకవైపు అనుకుంటూ, మాటిమాటికి దానిని మననం చేసుకుంటూ కూడా మరోవైపు బుద్ధిలో

Created by Universal Document Converter

తోడు కావాలి కదా అనుకుంటున్నారు. అప్పుడు నవ్వు వస్తుంది కదా! ఆ సమయంలోనే మాయ అవకాశం తీసుకుంటుంది. అసత్య తోడుయే సత్యమైన తోడుగా అనుభవం అయ్యే విధంగా బుద్ధిని మార్చేస్తుంది. ఈరోజుల్లో అసత్యమైనది సత్యమైన దానికంటే కూడా బావుంటుంది. అదేవిధంగా ఆ సమయంలో తప్పు ఒప్పులా అనుభవం అవుతుంది. అసత్య తోడు అనే తప్పుడు విషయాన్ని పక్కా చేసేటందుకు లేదా అసత్యాన్ని సత్యంగా రుజువు చేసేటందుకు స్తంభాలు వేసి బలహీన స్థానాన్ని గట్టిగా చేసినట్లు మాయ కూడా బలహీన సంకల్పాన్ని గట్టిగా చేసేటందుకు చాలా సూక్ష్మ స్తంభాలను వేస్తుంది. ఏ స్తంభాలు వేస్తుంది? ఇలా అయితే అవుతూనే ఉంటుంది, పెద్ద పెద్ద వారు కూడా ఇలాగే చేస్తున్నారు, ఇలాగే నడుస్తున్నారు, ఇప్పుడు అయితే పురుషార్థిలం కదా, సంపూర్ణంగా కాలేదు కనుక ఏదొక లోపం ఉంటుంది, ఇక ముందు సంపూర్ణం అయిపోతాం... ఇటువంటి వ్యర్థ సంకల్పాలు అనే స్తంభాలను వేసి బలహీనతను గట్టిగా చేస్తుంది. ఇటువంటి స్తంభాలను ఆధారంగా చేసుకోకూడదు. సమయం వచ్చినప్పుడు ఈ కృత్రిమ స్తంభాలు మోసగిస్తాయి. సదా సర్వసంబంధాల తోడు ఒకే బాబాతో ఉండాలి, ఈ అనుభవాన్ని తక్కువగా చేసుకుంటున్నారు. ఈ సర్వ సంబందాల యొక్క అనుభవాన్ని పెంచుకోండి. సర్వ సంబంధాల అనుభూతి తక్కువగా ఉన్న కారణంగా ఎక్కడోక్కడ అల్పకాలిక సంబంధం జోడించబడుతుంది. స్థూల జీవితంలో కూడా స్థూల రూపం యొక్క తోడు లేదా ప్రతి పరిస్థితి స్థూల రూపంలో కూడా సహాయం ఇచ్చేవారు బాబా. ఈ అనుభవాన్ని మరింత పెంచుకోండి. బాబా అయితే సూక్ష్మంలో సహాయం చేస్తారు అనుకోకండి, నిరాకారుడు, ఆకారుడు కానీ సాకారుడు కాదు కదా అనుకోకండి, ప్రతి సంబంధాన్ని సాకారంగా కూడా అనుభవం చేసుకోగలరు, తోడుని సాకార స్వరూపంలో అనుభవం చేసుకోగలరు.

ఈ అనుభూతిని గుహ్యంగా అర్థం చేసుకోండి మరియు స్వయాన్ని ఈ విషయంలో గట్టిగా చేసుకోండి. అప్పుడు వ్యక్తి, వైభవాలు, సాధనాలు తమ వైపుకి ఆకర్షించలేవు. సాధనాలను నిమిత్త మాత్రంగా కార్యంలో ఉపయోగించాలి లేదా సాక్షియై సేవ కోసం ఉపయోగించాలి, ఈ అనుభూతిని పెంచుకోండి. ఆధారంగా చేసుకోకండి, నిమిత్తమాత్రంగా ఉపయోగించుకోండి – అటువంటి వారినే స్నేహంలో లీనమైన సమాన ఆత్మ అని అంటారు. నేనెవరు? అని మీకు మీరు ఆలోచించుకోండి. అర్థమైందా!

**సదా స్నేహంలో లీనమైన సమాన ఆత్మలకు, సదా ఒకే బాబాతో సర్వ సంబంధాలను అనుభవం చేసుకునే ఆత్మలకు, సదా ఒకే బాబాని ఆధారమూర్తులుగా, సత్యమైన తోడుగా అనుభవం చేసుకునే ఆత్మలకు, సదా సర్వ ప్రాప్తులను రచయిత బాబా ద్వారా అనుభవం చేసుకునేవారికి, సదా సహజంగా, స్వతహాగా ఒకే బలం, ఒకే నమ్మకాన్ని అనుభవం చేసుకునే సత్యమైన స్నేహి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# పవిత్రత యొక్క ధృడ వ్రతం ద్వారా వృత్తి యొక్క పరివర్తన ... 23-12-93

### పవిత్రత యొక్క పునాదిని గట్టిగా చేసుకునే ప్రేరణను ఇచ్చే పరమపవిత్ర బాప్‌దాదా అన్నారు -

ఈరోజు ఉన్నతోన్నత బాబా తన మహాన్ పిల్లలందరినీ చూస్తున్నారు. మహాన్ ఆత్మలుగా అయితే పిల్లలందరూ అయ్యారు. ఎందుకంటే మహాన్‌గా అవ్వడానికి అన్నింటికంటే ముఖ్య ఆధారం అయిన పవిత్రతను ధారణ చేశారు. పవిత్రత యొక్క వ్రతాన్ని అందరూ ప్రతిజ్ఞ రూపంలో ధారణ చేశారు. ఏరకమైన దృడ సంకల్పం అనే వ్రతాన్ని తీసుకోవటం అంటే వృత్తిని మార్చుకోవటం. దృడ వ్రతం వృత్తిని మార్చేస్తుంది. అందువలన భక్తిలో కూడా వ్రతం తీసుకుంటారు లేదా పెట్టుకుంటారు. వ్రతం తీసుకోవటం అంటే మనస్సులో సంకల్పం చేయటం. వ్రతం పెట్టుకోవటం అంటే స్థూలంగా పత్యంగా ఉండటం, ఆహార పానీయాల విషయంలోనైనా, విహారవ్యవహారాలలో అయినా కానీ రెండింటి లక్ష్యం వ్రతం ద్వారా వృత్తిని మార్చుకునేటందుకు పెట్టుకుంటారు. మీరందరు కూడా పవిత్రత యొక్క వ్రతాన్ని తీసుకున్నారు మరియు వృత్తిని శ్రేష్టంగా చేసుకున్నారు. సర్వాత్మల పట్ల ఏమి వృత్తి పెట్టుకున్నారు. ఆత్మలు, సోదరులు అని సోదరత్వ వృత్తి పెట్టుకున్నారు. ఈ వృత్తి ద్వారానే బ్రాహ్మణ మహానాత్మగా అయ్యారు. ఈ వ్రతం అయితే అందరికీ పక్కాయే కదా!

బ్రాహ్మణ జీవితం అంటేనే పవిత్ర ఆత్మగా ఉండటం. పవిత్రత అనేది బ్రాహ్మణ జీవితానికి పునాది. పునాది గట్టిగా ఉందా లేదా కదులుతుందా? ఈ పునాది సదా అచంచలంగా, స్థిరంగా ఉంచుకోవటమే బ్రాహ్మణ జీవితం యొక్క సుఖాన్ని పొందటం. ఒకొక్కసారి పిల్లలు బాబాతో ఆత్మిక సంభాషణ చేస్తూ తమ సత్యమైన చార్టు ఇస్తూ ఏమంటున్నారు? అతీంద్రియ సుఖం లేదా శక్తులు ఎంతగా అనుభవం అవ్వాలో అంతగా అవ్వటం లేదు అంటున్నారు. లేదా మరోమాటలో ఏమంటున్నారంటే అనుభవం ఉంది కానీ సదా ఉండటం లేదు అంటున్నారు. దానికి కారణం ఏమిటి? మాస్టర్ సర్వశక్తివంతులు అని అయితే అంటున్నారు, మాస్టర్ సర్వశక్తివంతులేనా అని అడిగితే ఏమంటారు? కాదు అని అయితే చెప్పరు కదా! అవును అనే అంటారు. మాస్టర్ సర్వశక్తివంతులు అయితే సర్వశక్తులూ ఎక్కడికి వెళ్ళిపోతున్నాయి? బ్రాహ్మణ జీవితం గల వారు, పేరుకి బ్రాహ్మణులు కాదు, బ్రాహ్మణ జీవితం గలవారు. మరయితే బ్రాహ్మణ జీవితంలో సంపూర్ణ సుఖశాంతుల అనుభూతి లేకుండా ఉంటే, సర్వప్రాప్తులతో సంపన్నంగా బ్రాహ్మణులు లేకపోతే బ్రాహ్మణులు తప్ప మరెవ్వరు ఉండగలరు? మరెవ్వరైనా ఉండగలరా? బ్రాహ్మణులే ఉండగలరు కదా! మీరందరూ ఏమని సంతకం పెడతారు? బి.కె. ఫలానా, బి.కె.ఫలాని అని చేస్తారు కదా! పక్కాయే కదా! బి.కె. అంటే ఏమిటి? బ్రాహ్మణులు. ఇది బ్రాహ్మణుల పరిభాష. ఎంత ఉండాలో అంత లేదు అనే మాట ఎందుకు వస్తుంది? సుఖశాంతికి జనని పవిత్రత అని చెప్తున్నారు కదా! ఎప్పుడైనా అతీంద్రియ సుఖం లేదా మధుర శాంతి యొక్క అనుభూతి తక్కువ అవుతుంది అంటే దానికి కారణం పవిత్రత యొక్క పునాది బలహీనంగా ఉంది. ఇంతకు ముందు కూడా చెప్పాను - పవిత్రత అంటే కేవలం బ్రహ్మచర్యవ్రతమే కాదు, ఈ వ్రతం కూడా గొప్పది ఎందుకంటే ఈ

Created by Universal Document Converter

బ్రహ్మచర్యవ్రతాన్ని కూడా ఈరోజుల్లో మహానాత్మలుగా పిలవబడేవారు కూడా కష్టంగానే కాదు అసంభవంగా భావిస్తున్నారు. అయితే మీరు అసంభవాన్ని దృడసంకల్పం ద్వారా సంభవం చేశారు లేదా సహజంగా పాటించారు కనుక ఈ వ్రతాన్ని ధారణ చేయటం కూడా చిన్న విషయం కాదు. ఈ వ్రతాన్ని పాలన చేసే ఆత్మలకు బాప్‌దాదా మనస్పూర్వక ఆశీర్వాదాల సహితంగా శుభాకాంక్షలు ఇస్తున్నారు. కానీ బాప్‌దాదా ప్రతి ఒక్క బ్రాహ్మణ బిడ్డను సంపూర్ణంగా మరియు సంపన్నంగా చూడాలనుకుంటున్నారు. ఎలా అయితే ఈ ముఖ్యవిషయాన్ని జీవితంలో ధారణ చేశారో, అసంభవాన్ని సహజంగా సంభవం చేసినప్పుడు ఇక సర్వ రకాల పవిత్రతను ధారణం చేయటం గొప్ప విషయమా! పవిత్రత యొక్క పరిభాష అందరికీ బాగా తెలుసు. పవిత్రత అంటే ఏమిటి? అనే విషయంపై ఉపన్యాసం చెప్పమంటే అందరూ బాగా చెప్తారు కదా! అంటే మీకు తెలుసు మరియు అంగీకరించారు కూడా మరలా ఎంత ఉండాలో అంత లేదు అనే మాట ఎందుకు వస్తుంది? సుఖం, శాంతి, శక్తి యొక్క అనుభూతి తక్కువ అవుతుంది అంటే ఏ రకమైన పవిత్రత బలహీనంగా ఉంది? పవిత్రత యొక్క ఏదొక స్థితి అచంచలంగా లేదు, ఏ రకమైన పవిత్రత లోపంగా ఉందో పరిశీలించుకోండి. బాప్‌దాదా పవిత్రత యొక్క రూపాలన్నింటినీ స్పష్టంగా చెప్పటం లేదు ఎందుకంటే అవన్నీ మీకు తెలుసు, చాలాసార్లు విన్నారు, మరియు చెప్తారు కూడా. పవిత్రత అంటే ఇది, అది అని మీలో మీరు కూడా అనుకుంటూ ఉంటారు. ఎక్కువమంది యొక్క ఫలితాన్ని చూస్తే ఏమి కనిపిస్తుంది? జ్ఞానం అయితే చాలా ఉంది, యోగం యొక్క విధి విధాతలుగా అయిపోయారు, ధారణ అనే విషయాన్ని వర్ణించడంలో కూడా చాలా తెలివైనవారు, సేవలో అయితే ఒకరికంటే ఒకరు ముందు ఇక మిగిలింది ఏమిటి? నెంబర్‌వన్ జ్ఞాతగా అయితే అయిపోయారు కేవలం ఒక విషయంలో సోమరిగా అయిపోతున్నారు ఆ విషయం ఏమిటంటే వ్యర్థం ఆలోచించటం, చూడటం, మాట్లాడటం మరియు చేయటంలో ఒక్క సెకనులో బిందువు పెట్టి స్వయాన్ని పరివర్తన చేసుకోవాలి. ఈ విషయంలో బలహీనతయే సుఖం యొక్క అనుభూతిలో తేడా తీసుకువస్తుంది, శక్తిస్వరూపంగా అవ్వటంలో లేదా బాబా సమానంగా అవ్వటంలో విఘ్నంగా అవుతుంది అని అర్థం చేసుకుంటున్నారు కానీ మరలా ఏమవుతుంది? స్వయాన్ని పరివర్తన చేసుకోలేకపోతున్నారు, బిందువు పెట్టలేకపోతున్నారు. అవును, తెలుసు అని కామా (,) పెడుతున్నారు లేదా ఇతరులను చూసి ఇలా కూడా జరుగుతుందా! అని ఆశ్చర్యార్థకం (!) కూడా పెడుతున్నారు లేదా ఇలా అవ్వవచ్చా? అని ప్రశ్నార్థకాలు (?) పెడుతున్నారు. ఎందుకు అనే వరుస పెడుతున్నారు. బిందు స్వరూపమైన బాబా మరియు బిందు స్వరూప ఆత్మ రెండూ స్మృతిలో ఉన్నప్పుడే బిందువు (.) పెట్టగలరు. ఈ స్మృతి బిందువు పెట్టడంలో సమర్థులుగా తయారు చేస్తుంది. ఆత్మిక స్థితిలో స్థితులు అవ్వాలి అని ఆ సమయంలో అనుకుంటున్నారు కానీ మాయ తన తెర ద్వారా ఆత్మకి బదులు వ్యక్తి లేదా విషయాలను మాటిమాటికి ఎదురుగా తీసుకువస్తుంది. దీని వలన ఆత్మ దాగిపోతుంది మరియు మాటిమాటికీ వ్యక్తి మరియు విషయాలు స్పష్టంగా ఎదురుగా వస్తున్నాయి. కనుక ముఖ్య కారణం - స్వయాన్ని అదుపులో పెట్టుకునే నియంత్రణాశక్తి తక్కువగా ఉంది. ఇతరులను అదుపు చేయటం బాగా వస్తుంది. కానీ స్వయంపై అదుపు అంటే పరివర్తనాశక్తిని ఉపయోగించటం తక్కువ వస్తుంది. బాప్‌దాదా కొంతమంది పిల్లల మాటలకు నవ్వుకుంటున్నారు. స్వయం పరివర్తన కావలసిన లేదా సహించవలసిన లేదా ఇముడ్చుకునే సమయం వచ్చినప్పుడు

Created by Universal Document Converter

ఏమంటున్నారు? నేనే చనిపోవాలా? నేనే మారాలా? నేనే సహించాలా అంటున్నారు. కానీ ఎవరైనా చనిపోతే స్వర్గస్థులు అయ్యారు అని ప్రజలు అంటారు కదా! నిజానికి అలా చనిపోతే స్వర్గానికి వెళ్ళరు కానీ ఇలా చనిపోతే స్వర్గంలో శ్రేష్ట పదవి లభిస్తుంది. ఇది చనిపోవటం కాదు, స్వర్గంలో స్వరాజ్యం పొందటం. అంటే చనిపోవటం మంచిదే కదా! లేక కష్టమా? నా పొరపాటు ఏమీ లేదు, వారిదే పొరపాటు అని ఆ సమయంలో కష్టంగా అనిపిస్తుంది కానీ తప్పుని ఒప్పుగా ఏవిధంగా చేయాలి నేను అనేది రావటం లేదు. పొరపాటుగా ఉన్న వారిని మార్చాలా లేక సరిగ్గా ఉన్న వారిని మార్చాలా? ఎవరిని మార్చాలి? ఇద్దరూ మారాలి. మారటం అంటే ఆధ్యాత్మిక భాష ప్రకారం ముందుకి వెళ్ళటంగా భావించండి కానీ మారటంగా భావించకండి. మారటం అంటే సరైన రూపంలో మారాలి కానీ తప్పుడు రూపంలో కాదు. స్వయాన్ని మార్చుకునే శక్తి ఉందా? లేక ఏదో సమయంలో ఎలాగైనా పరివర్తన అయిపోతాం అని అనుకుంటున్నారా?

పవిత్రత అంటే సదా సంకల్పం, మాట, కర్మ, సంబంధ సంపర్కాలలో మూడు బిందువుల యొక్క గొప్పతనాన్ని ఈ సమయంలో ధారణ చేయాలి. ఏదైనా అటువంటి పరిస్థితి వచ్చినప్పుడు సెకనులో బిందువు పెట్టడంలో మొదట నేను పెట్టాలి అని స్వయాన్ని ముందు పెట్టుకోండి. ఇలా ముందు ఉండేవారికి మూడు రకాలైన ఆశీర్వాదాలు లభిస్తాయి. 1. స్వయానికి స్వయం ద్వారా లభించే ఆశీర్వాదాలు మరియు సంతోషం 2. బాబా ద్వారా 3. బ్రాహ్మణ పరివారంలోని శ్రేష్టాత్మల ద్వారా కూడా ఆశీర్వాదాలు లభిస్తాయి. అంటే ఇది చనిపోవటం అయ్యిందా లేక పొందటం అయ్యిందా? ఏమంటారు? పొందారు కదా! కనుక బిందువు పెట్టే పురుషార్థాన్ని లేదా నియంత్రణాశక్తి ద్వారా పరివర్తనాశక్తిని తీవ్రవేగంతో పెంచుకోండి. ఇలా అవుతూనే ఉంటుంది, ఇలా జరుగుతూనే ఉంటుంది అని సోమరితనంగా ఉండకండి. ఇవి సోమరితన సంకల్పాలు. సోమరితనాన్ని పరివర్తన చేసుకుని సంసిద్ధులు అవ్వండి. మంచిది.

**నలువైపుల ఉన్న మహానాత్మలకు, సర్వ శ్రేష్ట పవిత్రతా వ్రతాన్ని ధారణ చేసే ఆత్మలకు, సదా స్వయం సెకనులో బిందువు పెట్టే శ్రేష్ట పరివర్తక ఆత్మలకు, సదా స్వయాన్ని శ్రేష్ట కార్యానికి నిమిత్తం చేసుకునే అవకాశాన్నిచ్చే ఆత్మలకు, సదా మూడు బిందువుల యొక్క గొప్పతనాన్ని ప్రత్యక్షంలో ధారణ చేసి చూపించే బాబా సమాన ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

**క్రొత్త సంవత్సరంలో సదా ఉత్సాహ,ఉల్లాసాలతో ఉండాలి మరియు సర్వుల పట్ల మహాదాని,వరదాని అయ్యి వ్యర్థాన్ని సమాప్తి చేయాలి ... 31-12-93**

క్రొత్త జీవితాన్నిచ్చి ఎగిరేకళలో ఎగిరింపచేసే నవయుగ రచయిత శివబాబా తన ఆధారమూర్తి పిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు నవయుగ మరియు నవసృష్టికి రచయిత అయిన బాప్‌దాదా నవయుగానికి ఆధారమూర్తులైన తన పిల్లలను చూస్తున్నారు.బాప్‌దాదాతో పాటు పిల్లలైన మీరందరు సదా సహయోగి అందువలన మీరే ఆధారమూర్తులు. ప్రాపంచిక లెక్కతో ఈరోజు సంవత్సరాల సంగమం, పాత సంవత్సరం వెళ్ళిపోతూ ఉంది, క్రొత్త సంవత్సరం వస్తూ ఉంది కనుక ఈరోజు సంవత్సరాల సంగమరోజు మరియు మీరు బేహద్ సంగమయుగంలో ఉన్నారు. మీరందరు క్రొత్త సంవత్సరంతో పాటు క్రొత్త సంవత్సరం యొక్క శుభాకాంక్షలను అందరికీ ఇస్తున్నారు కదా! ఒక రోజు యొక్క శుభాకాంక్షలు కాదు, క్రొత్తయుగంలో అనేక జన్మలకు శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఈ సమయంలో బ్రాహ్మణాత్మలైన మీ జీవితం క్రొత్తజీవితం అని సంగమయుగంలో మంచిగా అనుభవం చేసుకుంటున్నారు కదా! క్రొత్తజీవితంలోకి వచ్చేసారు కదా! బ్రాహ్మణుల ప్రపంచమే క్రొత్తది. అమృతవేళ నుండి క్రొత్తరీతి, క్రొత్తప్రీతి. పాత ప్రపంచం యొక్క దినచర్య క్రొత్త బ్రాహ్మణజీవితం యొక్క దినచర్యలో ఎంత తేడా ఉంది! అన్నీ క్రొత్తవి అయిపోయినవి. క్రొత్త స్మృతి, క్రొత్తవృత్తి, క్రొత్త దృష్టి అన్నీ మారిపోయాయి కదా! మరియు ఈ క్రొత్తజీవితం ఎంత ప్రియమనిపిస్తుంది! మామూలుగా కూడా క్రొత్తజీవితం అందరికీ ప్రియమనిపిస్తుంది. పాత వస్తువులను వదలాలనుకుంటారు, క్రొత్త వస్తువులను తీసుకోవాలనుకుంటారు. ఈ సమయంలో ఈ చిన్న ప్రపంచం క్రొత్తప్రపంచం. ప్రపంచం కూడా క్రొత్తది మరియు సంస్కారాలు కూడా క్రొత్తవి. అందువలనే ప్రపంచం వారు కూడా క్రొత్తసంవత్సరాన్ని ఆర్భాటంగా జరుపుకుంటారు.

జరుపుకోవటం అంటే ఉత్సాహ, ఉల్లాసాలలో ఉండటం అని అర్థం. ఉత్సాహంగా ఉంటారు కనుక జరుపుకునే రోజుని ఉత్సవం అని అంటారు. ఉత్సాహంతోనే ఒకరికొకరు శుభాకాంక్షలు, గ్రీటింగ్స్ ఇచ్చుకుంటారు. బ్రాహ్మణాత్మలైన మీ అందరికీ ప్రతి రోజూ ఉత్సవమే. సదా ఉత్సవము అంటే ఉత్సాహ, ఉల్లాసాలలో ఉంటున్నారు. ఈ ఉత్సాహ, ఉల్లాసాలే బ్రాహ్మణ జీవితం. ప్రపంచ పద్ధతిని బట్టి విశేషరోజులను జరుపుకుంటారు. ఈరోజు జరుపుకోవడానికే ఇక్కడ కలుసుకున్నారు కదా! కానీ మీ క్రొత్తయుగము లేదా క్రొత్తజీవితం యొక్క ఉత్సాహ, ఉల్లాసాలు సదా ఉంటాయి. రెండవ తారీఖు వస్తే, లేదా ఒక నెల అయిపోతే ఉత్సాహం తక్కువ అయిపోవటం ఉండదు కదా! ప్రతిరోజు ఉత్సాహ, ఉల్లాసాలు పెరుగుతాయి, తగ్గవు కదా! మీ,మీ స్థానాలకు వెళ్ళిపోతే ఉత్సాహం తక్కువ అయిపోతుందా! ప్రతి ఘడియ ఉత్సాహ, ఉల్లాసాలతో కూడినదే. ఎందుకంటే బ్రాహ్మణులైన మీకు ఈ ఉత్సాహ, ఉల్లాసాలే ఎగిరేకళ యొక్క రెక్కలు. ఉత్సాహ, ఉల్లాసాలనే రెక్కల ద్వారా సదా ఎగురుతూ ఉన్నారు. కార్యార్థం కర్మలోకి వచ్చినా కానీ ఎగిరేకళ యొక్క స్థితి ద్వారా కర్మయోగి అయ్యి కర్మలోకి వస్తున్నారు. మరైతే ఎగిరేకళలోని వారే కదా! రెక్కలు లేకుండా ఎగరలేరు. ఎగిరేకళకు రెక్కలైన ఈ ఉత్సాహ, ఉల్లాసాలను సదా వెంట ఉన్నాయి. బ్రాహ్మణులైన మీకు

Created by Universal Document Converter

ఉత్సాహ, ఉల్లాసాలు చాలా గొప్ప శక్తి. మీది నిరాశజీవితం కాదు. ఏం చేయము, జీవితంలో ఏ రసము లేదు, నిస్సారంగా ఉంది. ఉత్సాహ, ఉల్లాసాల రసమే లేదు అని ప్రపంచంవారు అంటారు. కానీ ఎప్పుడూ మీ మనస్సు బలహీనం అవ్వదు. మనస్సు సదా సంతోషంగా ఉండాలి. ఎటువంటి కష్టమైన విషయాన్ని అయినా కానీ ఉత్సాహ, ఉల్లాసాలు కష్టాన్ని సహజం చేసేస్తాయి. ఉత్సాహం అనేది తుఫానుని కూడా కానుకగా చేసేస్తుంది. పర్వతాన్ని రాయిగా కూడా దూదిగా చేసేస్తాయి. ఉత్సాహం అనేది ఏ పరిస్థితి లేదా సమస్యనైనా మనోరంజనంగా అనుభవం చేయిస్తుంది. ఇలా ఉత్సాహ, ఉల్లాసాలలో ఉండే నవయుగ ఆధారమూర్తులైన నవజీవన బ్రాహ్మణాత్మలు మీరు. మీ గురించి మీకు తెలుసా? అంగీకరిస్తున్నారు కూడా కేవలం తెలుసుకున్నారా? ఏమంటారు? తెలుసు, అంగీకరించారు మరియు నడుస్తున్నారు కూడా. కల్పపూర్వం కూడా మేమే అయ్యాము, ఇప్పుడు అవుతాం మరియు అనేకసార్లు అవుతాం అనే నిశ్చయం ఉందా? అంటే అవినాశి ఉత్సాహం అయ్యింది కదా! ఉండేవాళ్ళం, ఉన్నాం మరియు సదా ఉంటాం, మూడు కాలాలూ అయిపోయాయి కదా! భూత, భవిష్య, వర్తమానాలు మూడూ అయిపోయాయి. బాప్‌దాదా చూస్తున్నారు – అవినాశి ఉత్సాహ ఉల్లాసాలలో ఉండే ఆత్మలు నెంబరువారీగా ఉన్నారా లేక నెంబర్‌వన్‌గా ఉన్నారా? నిశ్చయబుద్ధి విజయీ అని అన్నారంటే తప్పక నెంబర్‌వన్‌గానే ఉంటారని కదా! నెంబరువారీగా ఉంటారా?

సదా నవజీవితం యొక్క ఈ ఉత్సాహంలో ఎగురుతూ వెళ్ళండి, ఎందుకంటే మీరు ఆధారమూర్తులు. కేవలం మీ జీవితానికే మీరు ఆధారమూర్తులు కాదు, విశ్వంలోని సర్వాత్మలకు ఆధారమూర్తులు. మీ యొక్క శ్రేష్ఠ వృత్తి ద్వారా విశ్వంలోని వాతావరణం పరివర్తన అవుతూ ఉంది. మీ పవిత్ర దృష్టితో విశ్వంలోని ఆత్మలు మరియు ప్రకృతి రెండూ పవిత్రం అవుతూ ఉన్నాయి. మీ దృష్టి ద్వారా సృష్టి మారుతూ ఉంది. మీ యొక్క శ్రేష్ఠ కర్మల ద్వారా శ్రేష్ఠాచారి ప్రపంచం తయారవుతూ ఉంది. కనుక మీరు ఎంత భాద్యతాదారులు! విశ్వం యొక్క బాద్యతాకిరీటాన్ని ధరించి ఉన్నారు కదా! అప్పుడప్పుడు భారంగా అనిపిస్తే తీసేస్తున్నారా? ఏం చేస్తున్నారు? ఎవరైతే డబల్ లైట్‌గా ఉంటారో వారికి ఈ భాద్యతాకిరీటం కూడా సదా తేలికగా అనుభవం అవుతుంది, బరువుగా అనిపించదు. ఈ సమయంలోని కిరీటధారులే భవిష్యత్తులో కిరీటధారులుగా అవుతారు. అయితే క్రొత్త సంవత్సరంలో ఏమి చేస్తారు? అవ్యక్త సంవత్సరాన్ని కూడా జరుపుకున్నారు. అవ్యక్త సంవత్సరం జరుపుకోవటం అంటే ఫరిస్తాగా అయిపోయారా లేక ఇప్పుడు అవ్వాలా? ఫరిస్తా ఏమి చేస్తుంది? అవ్యక్తం అనగా ఫరిస్తా అని అర్థం, సంవత్సరం పూర్తి అయ్యింది అంటే ఫరిస్తాగా అయినట్లే కదా! లేక అవ్వలేదా? అవ్యక్త సంవత్సరాన్ని ఇప్పుడు ఇంకా పెంచాలా? రెండు సంవత్సరాలను కలిపి ఒక సంవత్సరంగా చేయాలా? ఇప్పుడు మరింత ముందుకి వెళ్ళాలి కదా! అవ్యక్త సంవత్సరం జరుపుకున్నారు, ఇప్పుడు ఫరిస్తాగా అయ్యి ఏమి చేస్తారు? సదా ప్రతి రోజూ ప్రతి సమయం మహాదాని మరియు వరదానిగా అవ్వాలి. ఈ సంవత్సరాన్ని మహాదాని, వరదాని సంవత్సరంగా జరుపుకోండి. ఎవరు సంబంధ సంపర్కాలలోకి వచ్చినా కానీ మహాదానియై ఆ ఆత్మకి ఏదొక శక్తిని లేదా జ్ఞానాన్ని, గుణాన్ని దానమివ్వాలి. మూడు ఖజానాలు ఎంత నిండుగా ఉన్నాయి? జ్ఞానఖజానా నిండుగా ఉందా లేక కొంచెం తక్కువగా ఉందా? మాస్టర్ జ్ఞానసాగరులు కదా! కనుక జ్ఞాన ఖజానా, గుణాల ఖజానా, శక్తుల ఖజానా మూడింటిలో సంపన్నంగా ఉన్నారా, ఒక

Created by Universal Document Converter

దానిలో సంపన్నంగా మిగిలినవాటిలో సంపన్నంగా లేకుండా లేరు కదా! వర్తమాన సమయంలో ఆత్మలకు ఈ మూడూ చాలా అవసరం. రోజంతటిలో ఏదొక దానాన్ని తప్పక ఇవ్వాలి - జ్ఞానం యొక్క, శక్తుల యొక్క, గుణాల యొక్క ఏదైనా కానీ ఇవ్వాల్సిందే. మహాదాని ఆత్మలకు దానం చేయని రోజు ఏదీ ఉండదు. సంవత్సరం పూర్తి అయిపోయింది, మాకు అవకాశమే లభించలేదు అనకండి. అవకాశం తీసుకోవటం కూడా మీపైనే ఉంది లేక అవకాశాన్ని ఇచ్చేవారు ఇస్తేనే అవకాశాన్ని తీసుకోగలరా లేక స్వయమే అవకాశాన్ని తీసుకోగలరా? తీసుకోవటం వస్తుందా? ఎవరైనా ఇస్తే తీసుకోవటం వస్తుందా? ఎవరూ అవకాశం ఇవ్వకపోతే ఏం చేస్తారు? చూస్తూ, ఆలోచిస్తూ ఉండిపోతారా? రోజంతటిలో బ్రాహ్మణాత్మల యొక్క లేదా అజ్ఞానుల యొక్క సంబంధ సంపర్కాలలోకి అయితే వస్తూనే ఉంటారు కదా! ఎవరి సంబంధ సంపర్కాలలోకి వచ్చినా కానీ వారికి ఏదొక దానం అనగా సహయోగాన్ని ఇవ్వండి. దానం అనే మాటకి ఆత్మిక అర్థం సహయోగం ఇవ్వటం. కనుక రోజూ మహాదాని లేదా వరదానియై వరదానం ఎలా ఇస్తారు? వరదానం ఇచ్చే విధి ఏమిటి? మీ జడచిత్రాలు అయితే ఇప్పటి వరకూ కూడా వరదానాన్ని ఇస్తున్నాయి. అయితే వరదానాన్ని ఇచ్చే విధి ఎవరు సంబంధ సంపర్కాలలోకి వచ్చినా కానీ వారికి మీ స్థితి అనే వాయుమండలం ద్వారా మరియు మీ వృత్తి యొక్క తరంగాల ద్వారా సహయోగం ఇవ్వాలి అంటే వరదానాన్ని ఇవ్వాలి. ఎటువంటి ఆత్మ అయినా కానీ, తిట్టే ఆత్మ అయినా, నిందించే ఆత్మ అయినా కానీ మీ శుభ భావన, శుభ కామన ద్వారా, వృత్తి ద్వారా, స్థితి ద్వారా అటువంటి ఆత్మకు కూడా గుణదానం లేదా సహనశీలత అనే శక్తిని వరదానంగా ఇవ్వండి. ఒకవేళ ఎవరైనా క్రోధ అగ్నిలో కాలబడుతూ మీ ఎదురుగా వస్తే ఆ అగ్నిలో నూనె వేస్తారా లేక నీరు వేస్తారా? నీరు వేస్తారు కదా లేక కొద్దిగా నూనె చుక్కలు కూడా వేస్తారా? ఒకవేళ క్రోధి ఎదురుగా మీరు పైకి క్రోధం చూపించలేదు, నోటి మాటలు లేకుండా శాంతి ఉన్నారు, కానీ నయనాల ద్వారా, ముఖం ద్వారా క్రోధ భావన పెట్టుకున్నారంటే నూనె చుక్కలు వేసినట్లే. క్రోధి ఆత్మ అనగా పరవశ ఆత్మ అటువంటి వారికి దయ అనే శీతల జలం ద్వారా వరదానాన్ని ఇవ్వండి. ఇటువంటి వరదానిగా అయ్యారా? లేక అవసరం అయినప్పుడు సహనశక్తి అనే బాణం పనిచేయటం లేదా? సమయానికి ఏ అమూల్య వస్తువు అయినా ఉపయోగపడకపోతే దానిని అమూల్యం అని అంటారా? అమూల్యం అంటే సమయానికి ముఖ్య పనిలో ఉపయోగపడాలి. ఈ సంవత్సరం ఏమి చేస్తారు? మహాదాని - వరదాని అవ్వండి. చైతన్యంగా సంస్కారాన్ని నింపుకున్నారు అందువలనే జడచిత్రాల ద్వారా వరదానిమూర్తి అవుతున్నారు. సంస్కారాన్ని అయితే ఇప్పుడే నింపుకోవాలి కదా! లేక విగ్రహం తయారు చేసేటప్పుడు నింపుకోవాలా?

మహాదాని - వరదానిమూర్తిగా అవ్వటం ద్వారా వ్యర్థం స్వతహాగానే సమాప్తి అయిపోతుంది, ఎందుకంటే ఎవరైతే మహాదాని, వరదాని, ఇతరులకు ఇచ్చే దాతగా ఉంటారో, దాత అనగా సమర్థులు అని అర్థం, సమర్థులైతేనే ఇవ్వగలరు. కనుక ఎక్కడ సమర్థం ఉంటుందో అక్కడ వ్యర్థం స్వతహాగానే సమాప్తి అయిపోతుంది. సమర్థ స్థితి అంటే స్విచ్ ఆన్ చేయటం. స్థూల లైట్ యొక్క స్విచ్ వేయటం అంటే అంధకారాన్ని సమాప్తి చేయటం, అదేవిధంగా సమర్థస్థితి అనే స్విచ్ వేయాలి. స్విచ్ సరిగ్గా ఉందా? అప్పుడప్పుడు మాత్రమే సరిగ్గా ఉంటుందా? అప్పుడప్పుడు వదులు అయిపోతుందా? లేక ఫ్యూజ్ పోతుందా? స్విచ్ వేయటం వస్తుంది కదా! అలాంటప్పుడే

Created by Universal Document Converter

అయితే చిన్న చిన్న పిల్లలకు కూడా స్విచ్ వేయటం వచ్చు. టి.వి స్విచ్‌ను వేసేస్తూ ఉంటారు కదా! అదేవిధంగా సమర్ధం అనే స్విచ్ వేయటం ద్వారా ఒకొక్క వ్యర్ధ సంకల్పాన్ని సమాప్తి చేసే శ్రమ నుండి ముక్తులవుతారు. అవ్యక్త ఫరిస్తాల యొక్క శ్రేష్ఠ కార్యం ఇదే. ఏమి నవీనత చేస్తారు? అవ్యక్త సంవత్సరంలో మీ చార్టు పెట్టుకున్నారా? అప్పుడప్పుడు పెట్టుకుని, అప్పుడప్పుడు పెట్టుకోలేదా? అప్పుడప్పుడు పెట్టుకునేవారిగా అయ్యారా లేదా సదా పెట్టుకునేవారిగా అయ్యారా? అప్పుడప్పుడు పెట్టుకున్నవారు ఎక్కువమంది.

ఈ సంవత్సరం క్రొత్త చార్టు పెట్టుకోవాలి. ఏ క్రొత్త చార్టు పెట్టుకుంటారు? నాలుగు సబ్జెక్టులు అయితే బాగా తెలుసు కదా! ఈ సంవత్సరం ఏ చార్టు పెట్టుకోవాలంటే నాలుగు సబ్జెక్టులలో జ్ఞానంలో, యోగంలో, ధారణలో, సేవలో ప్రతి సబ్జెక్టులో ప్రతి రోజూ ఏదొక నవీనతను తీసుకురావాలి. జ్ఞానం అనగా తెలివైనవారిగా అవ్వటం. తెలివి ఇవ్వాలి మరియు తెలివిగా నడవాలి. నవీనత అంటే మీలో ఉన్న లోపాన్ని తొలగించుకోవటం కూడా నవీనతయే కదా! లేదు అనేది ఉన్నది అంటే నవీనతే కదా! ఇదేవిధంగా యోగ ప్రయోగంలో ప్రతి రోజూ ఏదొక క్రొత్త అనుభవాన్ని చేయండి. యోగంలో చాలా మంచిగా కూర్చున్నాను, చాలా బాగా యోగం కుదిరింది సరే కానీ నవీనత ఏమిటి? శాతం పెరగటం కూడా నవీనతయే. ఈరోజు మీ యోగం 50 శాతం ఉంటే రేపు దాని కంటే ఎక్కువ ఉంది అంటే నవీనతయే కదా! ఒకే నెలలో నెలంతా 50 శాతమే ఉండకూడదు. ఇలా నాలుగు సబ్జెక్టులలో స్వ ఉన్నతిలో నవీనత, విధిలో నవీనత, ప్రయోగంలో నవీనత, ఇతరులను సహజయోగి చేయటంలో మరియు శాతాన్ని పెంచటం అంటే నవీనత. ఎవరికీ దుఃఖం ఇవ్వలేదు, ఎవరినీ కోప్పడలేదు అని పరిశీలించుకోవటం సామాన్య చార్టు, ఇలాంటి చార్టుని మీ యొక్క రాయల్ ప్రజలు కూడా పెట్టుకుంటారు, మీరు రాయల్ ప్రజలా లేక రాజులా? నవీనత ద్వారా స్వతహాగానే తీవ్ర పురుషార్ధానికి సమీపంగా వెళ్తున్నట్లు అనుభూతి అవుతుంది. ఏమి చార్టు పెట్టుకోవాలో అర్ధమైందా! ప్రతి రోజూ చార్టు పంపకండి, పని ఎక్కువై పోతుంది. కనుక ప్రతి మూడు నెలలకు ఒకసారి పంపండి. ఈ సంవత్సరం మీరు పొదుపు కూడా చేయాలి కదా! ఈ సంవత్సరం విశేషంగా పొదుపు చేసే సంవత్సరం. ఒకే బాబాకి చెందినవారిగా (ఏక్‌నామి) మరియు పొదుపు (ఎకానమి).

జ్ఞానసరోవరం తయారుచేస్తున్నారు కదా! అన్ని ఖజానాలను పొదుపు చేయాలి. సమయం, సంకల్పం, సంపత్తి, సర్వ ఖజానాలను అన్నింటినీ పొదుపు చేయాలి. కనుక స్వయానికి స్వయం సాక్షియై చార్టుని పరిశీలించుకుని ప్రతి మూడు నెలలకు ఒకసారి మీ సమాచారాన్ని పంపాలి. ప్రతి మూడునెలలకు చూసుకోవాలి. ఉన్నతి ఏదైనా ఉందా లేక ఎలా ఉన్నవాళ్ళం అలాగే ఉన్నామా? పడిపోయేకళలోకి అయితే వెళ్ళకూడదు మరియు ఎలా ఉన్నవాళ్ళు అలాగే కూడా ఉండిపోకూడదు. పురుషార్ధంలో క్రిందకి పడిపోయేవారిగా కాకూడదు, క్రిందకి పడిపోవటం బావుంటుందా? అనుకుంటున్నాం కానీ ఏమి చేయము?.... ఇలా ఏమిటి, ఏమిటి అనకూడదు. ఏమి చేయను? ఎలా చేయను? ఇలా చేయనా?... ఇది బ్రాహ్మణుల భాష కాదు కదా! ఇలా చేయండి అని ఇతరులకు సహయోగాన్ని ఇవ్వాలి. అర్ధమైందా ఏ చార్టు పెట్టుకోవాలో! ఎవరెవరు ఏమేమి చేస్తారో ఇప్పుడు చూస్తాను. బాప్‌దాదాకి పిల్లలపై స్నేహం అందువలన పేర్లు చెప్పటం లేదు, ఎవరెవరు ఏమేమి చేశారో తెలుసు కదా! ఈరోజుల్లో టి.వి అనేది ఫ్యాషన్ అదేవిధంగా బాప్‌దాదా

Created by Universal Document Converter

దగ్గర కూడా టి.వి. ఉంది. గత సంవత్సరం ఏదైతే పని ఇచ్చానో దానిని ఎంతమంది ఎంత వరకు చేశారో బాప్‌దాదాకి తెలుసు. సగం కులం వారిగా ఎంతమంది ఉన్నారు, పూర్తి కులం వారిగా ఎంతమంది ఉన్నారో పేర్లు చెప్పనా!

ఈ సంవత్సరం స్వయం పట్ల మరియు సర్వుల పట్ల మహాదాని - వరదానిమూర్తిగా అవ్వండి. ప్రతీ రోజూ ఏదొక నవీనత అనగా ఉన్నతిని తప్పక చేసుకోండి. ఇది స్వ పురుషార్థం కొరకు. సేవ కొరకు ఏమి చేస్తారు? సేవలో కూడా నవీనతను తీసుకురావాలి కదా! మేళాలు కూడా చాలా చేశారు, ప్రదర్శనిలు అయితే లెక్కలేనన్ని పెట్టారు, చాలా సెమినార్‌లు, కాన్ఫరెన్స్‌లు చేశారు కానీ ఇప్పుడు ధ్వనిని వ్యాపింపచేసే మైక్‌ను తయారు చేయాల్సిందే. కానీ దానికి విధి ఏమిటి? విధి అయితే ఇంతకు ముందు కూడా చెప్పాను కానీ చేసింది తక్కువ. పెద్ద నిమిత్త ఆత్మలను సమీపంగా తీసుకువచ్చే ముందు వారు నాయకులు అయినా, పెద్ద పారిశ్రామికవేత్తలు అయినా, పెద్ద ఆఫీసర్ అయినా కానీ వారిని సమీపంగా తీసుకువచ్చే సాధనం ఏమిటంటే వారి సెక్రటరీలను మంచిగా సమీపంలోకి తీసుకురండి. మీరు పెద్దవాళ్ళ కోసమే సమయం ఇస్తారు. వారు మంచిది, బావుంది అంటూ మరలా నిద్రపోతున్నారు. వారిని మరలా మేల్కొల్పడానికి మీకు అంత సమయం దొరకటం లేదు. వారు కూడా సమయాన్ని కేటాయించలేకపోతున్నారు మరియు మీరు కూడా వెళ్ళలేకపోతున్నారు. పెద్దవారు అయితే మారుతూ ఉండవచ్చు కానీ సెక్రటరీలు అయితే మారరు. ఈరోజు మినిస్టర్‌లకు సేవ చేస్తున్నారు కానీ వారే రేపు ప్రజలు అయిపోతారు. కానీ సెక్రటరీలు బాగా సహయోగి అవ్వగలరు. కనుక ఈ సంవత్సరం ఏ వర్గం యొక్క సేవలో అయినా విశేషంగా సెక్రటరీలకు, మేనేజర్‌లు, లేదా ప్రైవేట్ అసిస్టెంట్‌లు ఎవరైతే శక్తిశాలి అయిన వారు ఉంటారో, పెద్దవారికి సమీపంగా ఉంటారో అటువంటి ఆత్మలకు విశేషంగా సేవ చేయండి.

మరో విషయం - ఇంతకు ముందు కూడా చెప్పాను, వర్తమాన సమయంలో తక్కువ ఖర్చు ఎక్కువ పేరు రావాలి. దీనికి విధి ఏమిటంటే ఏవైతే పెద్ద పెద్ద సంస్థలు, అసోసియేషన్‌లు ఉంటాయో వారితో సంబంధ సంపర్కాలు పెట్టుకోండి. తయారైన వేదికపై పేరుని ప్రఖ్యాతి చేయండి, అప్పుడు తక్కువ ఖర్చు ఎక్కువ పేరు వస్తుంది. ఇలా చేస్తున్నారు కానీ మరింత వేగంతో చేయాలి. ప్రతి దేశంలో, ప్రతి గ్రామంలో లేదా జిల్లాలో భిన్న భిన్న రకాల అసోసియేషన్‌లు ఉంటాయి, చాలా వర్గాల వారితో పని చేసేవారు ఉంటారు కాన్ఫరెన్స్‌లు, సమ్మేళనాలు చేస్తుంటారు అలా తయారుగా ఉన్న వేదికపై సందేశాన్ని ఇవ్వండి. అప్పుడు సమయం మరియు శ్రమ రెండూ పొదుపు అవుతాయి. ఇప్పుడు దీనిని పెంచండి. పరిశీలించుకోండి - ఏ దేశానికి లేదా ఏ స్థానానికి నిమిత్తమయ్యారో ఆ స్థానంలో ఏ సంస్థ వంచితంగా ఉండిపోకూడదు. ఎందుకంటే వర్తమాన సమయంలో వాయుమండలం పరివర్తన అయిపోయింది. ఇప్పుడు మీరంటే భయం తక్కువ, స్నేహం ఎక్కువ ఉంది, మిమ్మల్ని మంచిగా భావిస్తున్నారు. వారు మంచిగా అవ్వటం లేదు కానీ మిమ్మల్ని మంచిగా భావిస్తున్నారు. అందువలన ఈ రెండు రకాల సేవపై ధ్యాస పెట్టండి అప్పుడు సహజంగా మైక్ తయారైపోతుంది. క్రొత్త సంవత్సరాన్ని ఆరంభించారు అంటే విధి, విధానం కూడా క్రొత్తగా ఉండాలి కదా!

Created by Universal Document Converter

ఈ సంవత్సరం అమృతవేళ సదా ఒక స్లోగన్ గుర్తు ఉంచుకోవాలి - సదా ఉత్సాహ ఉల్లాసాలలో ఎగరాలి మరియు ఇతరులను ఎగిరింపచేయాలి. మధ్యమధ్యలో పరిశీలించుకోవాలి. అమృతవేళ మాత్రమే పరిశీలించుకుని రోజంతా గుప్తం అయిపోకూడదు. ఆ తర్వాత రాత్రి ఈరోజు ఇలా లేదు అని అనుకోవటం కాదు, మధ్యమధ్యలో పరిశీలించుకోండి. ఉత్సాహ ఉల్లాసాలకు బదులు మరే మార్గంలోకి వెళ్ళిపోలేదు కదా! ఎగిరేకళకు బదులు ఏ కళ తనవైపుకి ఆకర్షించలేదు కదా! అని పరిశీలించుకోండి. మంచిది.

నవజీవితాన్ని అనుభవం చేసుకునే బ్రాహ్మణ పిల్లలందరికీ, సదా నవయుగానికి ఆధారమూర్తులైన శ్రేష్ఠాత్మలకు, సదా సంకల్పం, మాట మరియు కర్మ ద్వారా మహాదాని-వరదాని అయ్యే ఆత్మలకు, సదా స్వయం యొక్క స్థితి ద్వారా ఇతరుల పరిస్థితిని కూడా సహజంగా చేసే సమర్థ ఆత్మలకు, సదా ప్రతీ రోజూ స్వయంలో ప్రగతి అంటే నవీనతను అనుభవం చేసుకునే సమీపాత్మలకు, సదా ఒకేపేరు మరియు పొదుపు చేసేవారికి, బాబా సమాన సమీపాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter